

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు మంగళవారం 24-5-88 సంపుటం : 75 సంచిక : 53 పుటలు : 8 వెల : రు. 1.00

భారతి
సాహిత్య మాసపత్రిక
చదవండి !

మహానాడులో పురివేషాలు.

కారవాహనపురంలో సోమవారం జరిగిన ఎడ్లబండ్ల లాగుడు పోటీలలో ఒక దృశ్యం.

మహానాడులో జరిగిన దాలికం కబడ్డీ పోటీ

అది 84కు సంబంధించింది, 88కి కాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
శాతవాహనపురం
(విజయవాడ), మే 23 :

ఉగ్రవాదులకు వ్యతిరేకంగా అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలను నిరసిస్తూ, తీవ్రంగా విమర్శించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సోమవారం ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశం ముగించిన అరగంటలోనే తిరిగి వారిని పిలిపించి తన వ్యాఖ్యలను సరిదిద్దుకున్నారు.

తొలి సమావేశం

"నేనే ప్రధానమంత్రిని అయితే సిక్కులనుగాయపరచకుండా వారి అప్యాయత విశ్వాసాలతో వంజాబ్ సమస్యను పరిష్కరించేవాడిని. కానీ నేను ప్రధానమంత్రిని కావాలని కోరుకోవటంలేదు" అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అన్నారు.

మహానాడు సమావేశ స్థలంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అమృత్‌సర్‌లో స్వర్ణమందిరం నుంచి తీవ్రవాదులను వెళ్ళగొట్టడానికి సంజాబ్ ప్రభుత్వం తీసుకున్న చర్య "దురదృష్టకరమైనది" అని ఆయన అన్నారు. ఈ చర్య సిక్కుల మనస్సులను గాయపరచేదిగా వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

స్వర్ణమందిరాన్ని తీవ్రవాదులకు ఆశ్రయ కేంద్రంగా ఉపయోగించటం వల్లనే ఆయన అంబూ తొలుత నుండే వారిని బయటకు పంపటానికి అనుసరించిన విధానం సిక్కుల మనోభావాలను గాయపరచేదిగానే వుందని శ్రీరామారావు విమర్శించారు.

"ప్రభుత్వం అనుసరించిన యీ తొందరపాటు నిర్ణయం పరిస్థితిని చక్కదిద్దటంలో వైఫల్యాన్ని సూచిస్తోంది" అని ఆయన విమర్శించారు.

"మీరే ప్రధానమంత్రి అయితే ఏంచేశేవాడు?" అని విలేఖరులు ప్రశ్నించారు. దానికి సమాధానంగా "నేను ప్రధానమంత్రిని కావాలనుకోవటంలేదు. నేను సమస్యలను పరిష్కరించుకోవటానికి నక్సలైట్లు చర్చలకు రావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆహ్వానించారు.

ఆ సంగతినాకు తెలుసు

రాష్ట్రంలో నక్సలైట్ల చర్యలను వ్యాఖ్యా 1984లో జరిగిన బ్లూస్టార్ ఆపరేషన్‌కు సంబంధించినదనీ, ఇటీవలి సైనిక చర్యను గురించినదానీ ఆయన వివరణ ఇచ్చారు.

పవిత్ర మందిరాల్లో ఉగ్రవాదులు స్థావరాలు ఏర్పాటు చేసుకోవటంవల్లనైన పద్ధతి కాదని ఆయన విపులీకరించారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సాగే ఉద్యమంలో తనకు ఎటువంటి నాయకత్వం అవసరంలేదని. అయితే కేంద్రంలో కాంగ్రెస్ నిరంకుశ పాలన అంత కాంగ్రెస్ పార్టీ మటుకు ఆయా ప్రతిపక్షాలలో చీలికలు తేవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నదనీ. అయితే శ్రీ ఫారూక్ అబ్దుల్లా తెలివైనవారనీ, కాంగ్రెస్ వైఖరిని బట్టబయలు చేసారనీ అందుకు అభినందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియచేశారు.

శ్రీ అబ్దుల్లా తమ వైపు ఎక్కువగా వలువా రాగలరని ఆయన అన్నారు.

77లో మాదిరిగా కాంగ్రెస్‌ను వ్యతిరేకించగల పార్టీ మళ్ళీ ఇప్పుడు ఏర్పడగలదని ఆయన ధీమాగా చెప్పారు.

భారతదేశం పార్టీ ఎప్పుడు ఆవిర్భవిస్తుందన్న ప్రశ్నకు "నేనెందుకు ముందు బయటపడాలి? ప్రతిపక్షాల మనోభావాలు ఏమిటో తెలుసుకోవాలి కదా" అని ఆయన సమాధానమిచ్చారు.

తప్పుదిద్దుకున్న ఎన్.టి.ఆర్

తాను అందరికీ మిత్రుడ్నేననీ, అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం నుండి పోవాలన్నదే లక్ష్యమనీ. అందువల్లనే కొన్నిసార్లకు తనకు తానుగా వెళ్ళి ప్రచారం చేసానని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష సమావేశంలో రాజకీయ పరిస్థితిపై చర్చ జరుగుతుందనీ, రాజకీయ తీర్మానం ఉండకపోవచ్చునని శ్రీ రామారావు అన్నారు.

80 కోట్లజనానికి టోపీ

కేంద్రంలో అధికారాన్ని అనుభవిస్తున్న వారి అవినీతిని ప్రస్తావిస్తూ 80కోట్ల మందిని మోసగించారని ఆయన వ్యాఖ్యానించారు.

పార్లమెంటులో ప్రతిపక్షాలు తమ శక్తి కొద్దీ అవినీతిని బట్టబయలు చేస్తున్నాయిగదా అని ప్రశ్నించగా. పార్లమెంట్‌లో అత్యధిక మెజారిటీ ఉండటంతో సర్లేదుపై నడకగా వారిచర్యలు సాగిపోతున్నాయని ఆయన వివరించారు.

మేముతప్పులు చేయటమా ?

ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి కూడా అంతేకదా అని ఒక విలేకరి అడగ్గా "మేము తప్పులు చేయలేదు" అయన మండిపడుతూ సమాధానమిచ్చారు.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని కేంద్రం ఏమీ చేయడంలేదని వారి అటలు సాగవని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

"నన్ను కాదని వెళ్ళిన శ్రీనివా

(మిగతా 2 వ పేజీలో)

స్వర్ణదేవాలయంలో చర్యపై వ్యాఖ్యలు

సిద్ధాంతాలేవీ లేవని, వారికి స్వంత సమస్యలేవైనా వుంటే తమను కలుసుకోవచ్చని శ్రీ రామారావు అన్నారు. వారి సమస్యలను పరిష్కరించటానికి చర్చలకు సైతం తాము సిద్ధమేనని ఆయన చెప్పారు.

మహానాడు నిర్వహణ వల్ల తమ పార్టీ ప్రజలకు మరింత సన్నిహితమైందని ముఖ్యమంత్రి అన్నారు.

దేశ సంక్షేమం, ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రతిపక్ష నాయకులు మహానాడుకు హాజరు కావాలని శ్రీ రామారావు మరోసారి విజ్ఞప్తిచేశారు.

గూర్చి ప్రస్తావించగా తనకు వాటిని ఎలా సరిచ్చరించలో తెలుసునని ఆయన అన్నారు.

రెండో సమావేశం

సంజాబ్‌పై వ్యాఖ్యలతో కూడిన మొదటి పత్రికా విలేఖరుల సమావేశం ముగిసిన అర్ధ గంటలోనే శ్రీ రామారావు హఠాత్తుగా పత్రికా విలేకరులను వెనుకకు పిలిపించి రెండో సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

స్వర్ణదేవాలయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య తొందరపాటు తగదని తాను అంతకుముందు చేసిన మొదిందడం తన లక్ష్యమని ఆయన అన్నారు.

ప్రతిపక్ష సమావేశానికి జాతీయ వర్గాన్ని (తమిళనాడు) ఆహ్వానించలేదని, తమ పార్టీ పైగారికో ఏకీభవిస్తున్న డి.ఎం.కె.ను ఆహ్వానించామని ఆయన చెప్పారు.

కాంగ్రెస్‌లో జరినిమెరినివుంటున్న కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్లాను ఏక్లా పిలిచారని ప్రశ్నించగా. ఆయన పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ మొదటి నుంచీ ఒక ప్రత్యేక ప్రత్తిని కాపాడుకుంటున్నదని, శ్రీ రామారావు అన్నారు. కేంద్రంలోని

బహుగుణ రావటంలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 23 :

లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ హేమవతీనందన్ బహుగుణ లేనెల 28న మహానాడు సందర్భంగా జరుగుతున్న ప్రతిపక్షనాయకుల ఇష్టాగోష్ఠి సమావేశానికి హాజరు కావటంలేదు.

కొన్నిఅనివార్య కారణాలవల్లనా శ్రీబహుగుణ 28 నాటి సమావేశానికి హాజరవటంలేదని కేంద్రకార్యాలయం నుంచి తమకు సమాచారమందిందని లోక్‌దళ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీమాణిక్‌రావు తెలిపారు.



(కె. ఎస్. ప్రకాశరావు)
శాతవాహనపురం, (విజయవాడ) మే, 23 :

తెలుగుదేశం పార్టీ మహానాడు సమావేశాలలో భాగంగా ఈ నెల 28వ తేదీన విజయవాడలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన జాతీయ పార్టీ ప్రతిపక్ష నాయకుల సమావేశానికి ఎవరెవరు హాజరవుతారనేది సందేహంగానే వుంది

కొంతమంది జాతీయ ప్రతిపక్ష నాయకులు ప్రాంతీయ పార్టీల నాయకులు ఈ సమావేశానికి హాజరుకాక పోవచ్చునని తెలుగుదేశం పార్టీ వర్గాలవారు అంటున్నారు.

అనుమానంలో పడిన అతిథి దేవుళ్ళ ఆగమనం

జనమోర్చా నాయకుడు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరయ్యే అవకాశాలు మృగ్యమయినాయి.

ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరు కావలసిందిగా తెలుగుదేశం పార్టీ శ్రీ వి. పి. సింగ్‌కు ఆహ్వానం పంపింది. అయితే శ్రీ వి. పి. సింగ్ అలహాబాదు లోక్‌సభ ఉప ఎన్నికలలో తలమునకలైనందున ఈ సమావేశానికి హాజరు అయ్యే అవకాశాలు లేవని తెలుగుదేశం పార్టీలు అంటున్నాయి.

జనమోర్చా తరపున శ్రీ రాందన్, ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ప్రభృతులు హాజరవుతున్నారు.

కాగా జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ అజిత్‌సింగ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశాలు కనిపించటం లేదు. ఈ నెల 29వ తేదీన హరియాణా శ్రీ అజిత్ సింగ్ తండ్రి శ్రీ చరణ్‌సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రతిపక్ష నాయకుల సమావేశానికి శ్రీ అజిత్‌సింగ్ హాజరు కాక పోవచ్చునని అంటున్నారు.

విజయవాడలో ఏర్పాటు చేస్తున్న ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరు కావలసిందిగా నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లాకు కూడా తెలుగుదేశం పార్టీ ఆహ్వానం పంపింది.

శ్రీ ఫరూక్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు తెలుగుదేశం పార్టీకి ఏ విధమైన సమాచారం ఇప్పటివరకు పంపలేదు.

ప్రతిపక్ష నాయకుల సమావేశానికి హాజరయితే కాంగ్రెస్ (ఐ) పార్టీతో సంబంధాలకు విఘాతం కలుగుతుందనే భయంతో శ్రీ ఫరూక్ ఈ సమావేశానికి హాజరవటం లేదని అంటున్నారు.

సి. పి. ఎం. హాజరు

ప్రతిపక్ష నాయకుల సమావేశానికి సి. పి. ఎం పార్టీకి చెందిన ఇద్దరు సి. పి. ఎం పోలిట్‌బ్యూరో సభ్యులు హాజరవుతున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేసారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

సి.పి.ఎం ప్రధాన కార్యదర్శి శ్రీ సుర్జీత్‌సింగ్ ప్రస్తుతం దేశంలో లేకపోవడం మిత్ర పక్షం దృష్టిలో పెట్టుకుని ఇద్దరు సి. పి. ఎం పోలిట్ బ్యూరో సభ్యులు ఈ సమావేశానికి హాజరవుతున్నట్లుగా తెలుగుదేశం పార్టీకి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ బసవ పున్నయ్య హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఈ ఇద్దరు సభ్యులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు అయిన కారణాన్ని రేపు ఇతర రాష్ట్రాలు నుంచి అయినా రావచ్చునని శ్రీ బసవ పున్నయ్య తెలుగుదేశం పార్టీ ఎం. సిపి తెలియజేసినట్లు తెలిసింది.

కండలు, బండల పోటీకి కోట్లు కుమ్మరించడమా?

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, మే 23:

మహానాడు పేరుతో కోట్ల రూపాయల వ్యయంతో కుస్తీ పోటీలు, వంటపోటీలు, ముగ్గులపోటీలు తింటి పోటీలు నిర్వహించడం వల్ల సామాన్యులకు ఒరిగేది ఏమీలేదనీ సి.పి.సి. సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు విమర్శించారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువై నక్సలైట్లు బైట్లేవేషన్లను, బస్సులను దగ్ధం చేస్తూంటే ముఖ్యమంత్రి జన్మదినోత్సవ సందర్భంగా మహానాడు సంబరాలు ఎందుకని ఆయన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు మహానాడు ప్రారంభ సమావేశంలో గత 35 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో అవినీతే తప్ప అభివృద్ధి లేదనటాన్ని ఆయన ఖండించారు కాంగ్రెస్‌పాలన 35 ఏళ్ళలో పెరగనంత అవినీతి తెదేపాలన అయిదేళ్లలోనే పెరిగిపోయిందని శ్రీ హనుమంతరావు అన్నారు.

మహానాడుకు హైదరాబాదు 'జూ'లోని జంతువులను తరలించటం, జిల్లాలలో, జంటనగరాలలో పరధరా చేయని పామాలిన్ సూనెను తరలించటం ప్రజలు గమనించారని ఆయన అన్నారు.

విజయా స్వర్ణదేవాలయం దరిదాపులకు వెళ్ళని శ్రీ రామారావు పంజాబ్ సమస్యను పరిష్కరించేస్తానని అనటం కన్నా రాష్ట్రంలో నక్సలైట్ సమస్యను ఎందుకు పరిష్కరించ లేకపోయారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని రక్షణ వ్యయం గురించి విమర్శించి తమ ప్రధాన నాయకుడినని ప్రకటించుకునే ముఖ్యమంత్రికి ఉంతకుంటే కడెం చోలోనం రక్షణ అత్యవసరమా అని కూడా ఆయన అడిగారు.

తెదేప్రభుత్వానికి వ్యతిరేకంగానినిసి అధ్యక్షుడు శ్రీ జంగం నెంగళరావు ఆధ్వర్యంలో ధర్నా అయితే ఎలాటి సమస్యలేదని, అసమ్మతి వాదులు కూడా యీకృషిలో పాలుపంచుకోగలరని ఆశిస్తున్నామని శ్రీ హనుమంతరావు అన్నారు. ఈనెల 24,25 తేదీలలో కాంగ్రెస్ నాయకులతమతమ జిల్లాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు.

ఎయిడెడ్ సంస్థలకు పి. ఆర్. సి. వేతనాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 23:

ఎయిడెడ్ విద్యాసంస్థలన్నింటిలోనూ పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికికూడా 1986 పి.ఆర్.సి. వేతనాలను వర్తింపజేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

ఎయిడెడ్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు పాఠశాలల్లో 1978లో పనిచేసిన వేతనాలు తీసుకుంటున్న వారందరికి ఈ వేతనాలను వర్తింపజేస్తారు. అయితే శిక్షణ పొందని ఉపాధ్యాయులు ఈ వేతనాలు పొందడానికిఅర్హులుకారు.

ఎయిడెడ్ సంస్థల సిబ్బందికి ఈ వేతనాలు సిబ్బందికి ఈ వేతనాలు ఇవ్వడానికి సంబంధించి గత నెల 27వ తేదీతో రెండు మూడు రోజుల కింద ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

1986 జూలై ఒకటవ తేదీ నుంచి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి. అయితే ఈ తేదీ నుంచి 1987 ఆగస్టు 31వ తేదీవరకు వేతనాల వర్తింపు అరెయర్సు చెల్లింపు చేయవలసి వస్తున్నందువల్ల ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ కింద నిర్బంధ పొదుపు పథకం కింద జమ చేస్తారు

నగదు ప్రయోజనాన్ని మాత్రం 1987 సెప్టెంబర్ ఒకటవతేదీ నుంచి అనుమతిస్తారు. బకాయిల మొత్తాన్ని 1989 మార్చి 31 తర్వాత గాని ఆ లోపునే ఎవరైన మరణించిన, రిటైరైనా గాని చెల్లిస్తారు. ఈ మొత్తాలపైన ఈసంవత్సరం మే ఒకటవ తేదీ నుంచి పరిగణలోకి తీసుకొని 12శాతం సాధారణ వడ్డీని చెల్లిస్తారు.

ఫాస్టో అధ్యక్షుడు శ్రీ వి. మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉత్తర్వుపట్ల హర్షం ప్రకటిస్తూ చెల్లించవలసిన బకాయిల మొత్తాన్ని విస్తైన్ డిపాజిట్లలో సెట్టబుండా ఇతర ఉపాధ్యాయులకు ఇచ్చినట్లుగా నగదుగా ఇవ్వాలని కోరారు. 92 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలనుకూడా ప్రభుత్వంఅమలాని ఇందువల్ల టి.ఏ లకింద ఎనిమిది కోట్లరూపాయలు చెల్లించవలసి వస్తుందనిఅడుగనన్నారు.



జానపద హస్తకళలలో సాంస్కృతిక అభివృద్ధి మృగ్యం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, మే 23:

జానపద హస్తకళలు వ్యాపారాత్మకంగా అభివృద్ధి చెందుతున్నవే కానీ సాంస్కృతిక పరంగా ఎంత మాత్రం అభివృద్ధి చెందటంలేదని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డా. ఆర్. వి. వైద్యనాథ అయ్యర్ పేర్కొన్నారు.

సోమవారంనాడు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన "అంతర్జాతీయ జానపద విజ్ఞానం" సదస్సును ప్రారంభిస్తూ శ్రీ వైద్యనాథ అయ్యర్ పై విధంగా పేర్కొన్నారు. తెలుగు జానపద విజ్ఞానాన్ని ప్రచారం చేయాల్సిన అవశ్యకత ఎంతయినా వున్నదని, అందుకోసం గ్రామీణ రూపాల్లో ప్రచార సాధనాలను వినియోగించుకొని ప్రజలకు దగ్గరగా పోవాలని ఆయన కోరారు.

జానపద కళారూపాలైన బుర్రకథల రూపంలో, హరికథల రూపంలో జానపద విజ్ఞాన ప్రచారం చేయటానికి పరిశోధకులు, కళాకారులు కృషి చేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ శ్రీవింగా జగన్నోహనరెడ్డి మాట్లాడుతూ పురాతన జానపద సంస్కృతిని పరిరక్షించి రాష్ట్రీయ స్థాయిగా దాన్ని ప్రచారం చేయాలని కోరారు.

ప్రజల్లో మూఢ నమ్మకాలు గాలి రూపాలను జానపద విజ్ఞానం లోంచి తొలగించాల్సిన అవసరముందని శ్రీ రెడ్డి అంటూ "ప్రస్తుత అధికంలో వున్న దూరదర్శన్ మొదలైన సమాచార సాధనాల్లో కొన్ని ప్రదర్శనలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. హోనీ-అన్‌హోనీ లాటి నాటకాన్నిఎలాప్రదర్శిస్తున్నారో అర్థం కాదు. ప్రజల మౌఢ్యం, దాంధస భావాలు పెంచడానికి దోహదపడ్తాయి. ఇలాంటి వాటిని నిషేధించాలి" అని చెప్పారు.

సమాజంలో ఇలాంటి హాస్యం కొరవడిందనీ, ఆ కారణంగా టీన్నీ పెంపొందించడానికి 'హాస్యం'ను పాఠ్యాంశంగా ప్రవేశపెడితే బాగుంటుందని ఆయన తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌ను సూచించారు.

జానపద విజ్ఞాన విభాగం

త్వరలోనే విశ్వవిద్యాలయంలో జానపద విజ్ఞానానికి సంబంధించిన ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పనున్నట్లు సమావేశానికి అధ్యక్షత వహించిన వైస్‌ఛాన్సలర్ శ్రీ తూమాటి దొణప్ప తెలిపారు.

జానపద విజ్ఞాన సంస్కృతిని పరిరక్షించటానికి ఈ విశ్వవిద్యాలయం కంకణం కట్టుకుంటుందనీ, అనంతర పాఠశాలలో గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాన్ని పాంచుపడ్తామని ఆయన చెప్పారు.

రాయల శ్రీ చేకూరి రామారావు మాట్లాడుతూ జానపద విజ్ఞాన విభాగానికి ప్రముఖ శాస్త్రవేత్త శ్రీ టి. ప్రభాకరరావు పేరును పెట్టవలసిందిగా సూచించారు.

కూలీల వలసతో పంజాబ్‌లో సంక్షోభం

రోపార్, మే 23:

పంజాబ్‌లో కూలి పనులకు వచ్చిన వారిపై తీవ్రవాదులు ఒక పథకం ప్రకారం దాడులు ప్రారంభించి చంపటంతో ఈ కూలీలు రాష్ట్రాన్ని వదలి పోతున్నారు.

దీనితో సట్లెజ్ - యమున అనుసంధాన కాలువపని స్తంభించిపోయే ప్రమాదం ఏర్పడింది. రు. 330 కోట్ల వ్యయంతో నిర్మాణం కావలసిన యీ ప్రాజెక్టు పూర్తికావటంలో యిప్పటికే విపరీత జాప్యం జరిగి వివాదాలకు నెలవైంది. ఇప్పుడు దీనిలో పనిచేస్తున్న 6000 మంది కార్మికులలో దాదాపు 5500 మంది తమ స్వంత రాష్ట్రాలకు తరలిపోవటంతో ప్రాజెక్టు పని ఏమవుతుందో తెలియటం లేదు.

మజిత్ గ్రామంలో పనిచేస్తున్న 30 మంది కూలీలను తీవ్రవాదులు కాల్చి చంపటంతో ఇతర ప్రాంతాలైన కూలీలు మూడు రోజులలో యీ ప్రాంతాన్ని వదిలి పోయారు. అనందపూర్ సాహిబ్ సమీపంలోని నిర్మానది వంతెన నుండి పాటియాలాలోని కాపురి వరకూ 25కి.మీ పొడవున నడవనిస్తున్న యీ కూలీలు దొరికిన రైలులో తమ రాష్ట్రాలకు తరలిపోయారు. కొందరు ఒరిస్సాలోని పూరీ, భువనేశ్వర్‌కు, మరి కొందరు బీహార్‌లోని మధుబని, దర్భంగాలకు, యింకా కొందరు తూర్పు ఉత్తరప్రదేశ్‌కు వెళ్ళిపోయారు.

వీరిలో చాలామంది తమకు రావలసిన కూలిపైకం కూడ తీసుకోకుండా, అప్పుచేసుకుని, లేదా టిక్కెట్ లేకుండా తరలి పోయారు. మజిత్ గ్రామం వద్ద నడిస్తున్న కూలీలపై యీనెల 18న తీవ్రవాదులు కాల్పులు జరిపి 30మందిని చంపి, 13మందిని గాయపరచారు. "ద్రవతికి పుండాలంటే మీ ప్రాంతాలకు పొండి" అని వాడు బెదిరించాడు.

"ఇది మామూలు బెదిరింపు కాదు. చాలామంది కార్మికులు హడలిపోయి మాటి మాట్లాడకుండా తమ సామానులు తీసికొని దగ్గరలోని రైల్వేస్టేషన్‌కు వెళ్లిపోయారు అని నిర్మా అక్కిడట్ సీనియర్ ఇంజనీరు తెలిపాడు. వారిని వెళ్ళకుండా ఆపటానికి జిల్లా అధికారులు, ఇంజనీర్లు కాంట్రాక్టర్లు చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

వారి నడ్రత కల్పించి తగినంత పుండటానికి అధికారులు ప్రయత్నించగా మేము బుక్కడ చచ్చిపోవాలనుకోవటం లేదు అనికార్మికులనన్నారట, తగినంత పూర్తి రక్షణ కల్పిస్తామని, ఉచిత వైద్యం సౌకర్యం కల్పిస్తామని రోపార్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ జనక్‌రాజ్‌కుంద్రా యిచ్చిన హామీలుకూడా పనిచేయలేదు. ఆయన స్వయంగా నాలుగు ప్రధాన స్థలాలకువెళ్ళి వారికి నచ్చచెప్పాలని ప్రయత్నించాడు.

"అయితే ఆ కార్మికులు పూర్తిగా బెదిరిపోయారు. మా మాటలు అసలు వినటానికికూడా వారు యిష్టపడలేదు. మా ప్రాణాలు నిలిచేటందుకు మమ్మల్ని పోనివ్వండనివారు అన్నారు" అని శ్రీ కుందర్ తెలిపాడు.

సట్లెజ్ - యమున కాలువ పనిలో రోపార్ విభాగంలో పని చేస్తున్న 4000మందిలో 3600మంది వెళ్ళిపోయారు. వారిలో పనం మందికి వేతనాలు కూడా అందలేదు. అయితే వారు ముందుగానే పెద్ద మొత్తాలలో డబ్బు తీసుకున్నారని కాంట్రాక్టర్లు అంటున్నారు. ఈ ప్రాజెక్టులో పట్టి పని నిర్ణీత కాలంలో పూర్తి చేస్తామని చెప్పిన కాంట్రాక్టర్లు విఫలమైనారు. ఇప్పుడు వారికు చేసిన కాస్తపని కూడా కొట్టుకు పోతుందేమోననే భయం ఏర్పడింది.

ఇదిలావుండగా యీ కాలువపై అయ్యవంతెన నిర్మాణానికి కాంట్రాక్టు తీసుకున్న గామన్ ఇండియా సంస్థ ఇంజనీర్లయిన హరి కార్మికులు కూడావలసిపోతారేమోనని భయపడుతున్నారు. ఈ నెల 9న తీవ్రవాదులు గ్రామాలు గ్రామాలయాన్ని దిగ్బంధం చేసిన తరువాత తీవ్రవాదులు తమ లక్ష్యాన్ని యీ కూలీలపైపు మరల్చారు. అయిదు రోజులలో వారు 60 మంది కూలీలను కాల్చివేసారు. రోపార్‌లో 30 మందిని అలండర్‌లో ఆరుగురిని ఇదంతాలో 5గురుని అమృత్‌సర్‌లో 19 మందిని ఆత్మాలాలో తొమ్మిదిమందిని తీవ్రవాదులు కాల్చి చంపారు.

వ్యవసాయం పనులలో నాట్లు కుప్పకూర్చిడి పంటి వాటికి యీ కూలీలు అంతగా పనున్నారు. ఇవేరి సంఖ్యలు లక్షలకి సంఖ్యదాటగాశగ్గిపోయింది. తీవ్రవాదులు వీరిని హత్య చేయాలని కృత నిశ్చయంతో పని చేయటం బుదే ప్రథమం.

సట్లెజ్ యమున కాలువ పనికి అంతరాయం కలంటంలో పాటు వ్యవసాయం కూలీలను తీవ్రవాదులు బెదరగొట్టి పంపిస్తే పంజాబ్ వ్యవసాయ రంగానికి పెద్ద దెబ్బ తగులుతుంది ఇంతకాలమూ తీవ్రవాదుల దెబ్బను తట్టుకొని నిలబడిన పంజాబ్ వ్యవసాయ రంగానికి యిది తేరుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. ఇదివ రదినాట్లు కూర్చిడిలో దాదాపు 7 లక్షల మంది కార్మికులు పనిచేస్తూ వుంటారు.

వీరి సంఖ్య తగ్గిపోతే కూలిరేట్లు పెరిగి చివరకు వ్యవసాయ ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుంది. యిదంతా యిలావుండగా రైతులు తమకున్న భూమిలో అనుకొన్నంత విస్తీర్ణంలో నాట్లు వేయలేక పోవచ్చు. దానిలో దిగుబడితగ్గిపోతుంది.

తీవ్రవాదులు కూలీలపై దాడులు చేయటంవల్ల ఏర్పడే యీ పరిణామాలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అధికారులు తీవ్రంగా చర్చలు సాగిస్తున్నారు.



మహానాడు వేనికవద్ద నెల్లూరు అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాని సంఘం ఏర్పాటు చేసిన పార్థసారథి రోబోట్



ఇంతు ప్రదర్శనశాలలో ఉష్ణోగ్రతను తగ్గించడానికి క్రూర మృగాలకు ఫ్యాన్లు ఏర్పాటుచేశారు.

టెలిఫోన్ తీగపై నడచి వచ్చిన మృత్యుదేవత

మోంట్‌జాసూ, న్యూయార్క్, మే 22:

లారామెక్‌డోవెల్ అనే 22 ఏళ్ళ యువతి, 8 నెలల గర్భిణి టెలిఫోన్‌లో మాట్లాడుతూ, మాట్లాడుతూ తటాలున ప్రాణాలు విడిచింది. కారణం అమె మాట్లాడుతున్న టెలిఫోన్ లైన్‌పై పిడుగు పడటమేనని పెరీవ్ కార్యాలయం ప్రకటించింది.

పిడుగులోగల విద్యుచ్ఛక్తి 10,000 నుంచి 50 వేల వోల్టుల వరకూ వుంటుందని అధికారులు వెల్లడించారు. టెలిఫోన్ తీగపై పిడుగుపడి ఫోన్‌లో మాట్లాడుతున్న వారు మరణించిన సంఘటనలు చాల అరుదని న్యూయార్క్ టెలిఫోన్ కంపెనీ ప్రతినిధి హోవర్డ్ విలియమ్స్ అన్నాడు. అయినా బయట తుపాను చెలరేగుతున్న సమయంలో టెలిఫోన్లు వినియోగించవద్దని వినియోగదారులను ఇదివరకే హెచ్చరించటం జరిగిందని ఆయనవెల్లడించాడు.

దక్షిణాఫ్రికా హింసలో 8 మంది మృతి

కేప్‌టవున్, మే 23:

దక్షిణాఫ్రికాలో గత వారాంతంలో చెలరేగిన హింసాకాండలో 8 మంది మరణించారు.

సోవెటోలో రాజకీయ ర్యాలీపైదుండగులు విచక్షణ గ్రనుపేడ్ల వల్ల యిద్దరు వల్లవాడు మరణించగా37 మంది గాయపడ్డారు.

నాటల్‌లో ముగ్గురు వల్లవాడు కత్తిపోట్లకు గురై మరణించగా, మరో యిద్దరు తుపాకీ కాల్పులలో తనిపోయారు. గ్రేలింగ్ స్టాడ్‌లో కొందరు వల్లవాడు శ్వేత జాతీయుడైన 70 ఏళ్ల రైతు యింటిపై దాడిచేసి రాళ్ళు విసిరి యింటికి నిప్పుపెట్టారు. అంతేకాక అ రైతును సజీవంగా దహనంచేశారు.

దక్షిణాఫ్రికాలో నాటల్ ప్రాంతంలో రెండు విరోధి వర్గాల మధ్య చెలరేగిన హింసాకాండలో అయిదుగురు మరణించారు. ఈ వర్గాలు రెండూ వర్ణవివక్ష వ్యతిరేక బృందాలకు చెందినవే.

పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ ఆధునీకరణ

న్యూఢిల్లీ, మే23:

అత్యాధునిక ఆయుధాలను అందుబాటులోకి తెచ్చుకున్న సంఘ విద్రోహ శక్తుల ఆటకట్టించటానికి పోలీసులు ఆధునిక పద్ధతులు అనుసరించాలనీ, కమ్యూనికేషన్ సదుపాయాలను బాగా మెరుగుపరచుకోవాలనీ దేశీయాంగ మంత్రి శ్రీ బూటాసింగ్ పిలుపు యిచ్చారు.

పోలీసు రేడియో ఆఫీసర్ల 20వ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ బూటా సింగ్ పటిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థ వల్ల పోలీసుదళాలు మరింత సమర్థవంతంగా పని చేయ గలవనీ, అవసర ప్రాంతాలలో తగినంత పోలీసు బలగాన్ని నియోగించవచ్చనీ అన్నాడు.

తమ అదుపులోలేని అనేక విషయాలవల్ల పోలీసులు కర్తవ్య నిర్వహణలో అనేక యిబ్బందులను అధిగమించవలసి వస్తున్నదని శ్రీ సింగ్ అన్నాడు. శాంతిభద్రతల పరిరక్షణకు, అంతరంగిక భద్రతా పరిరక్షణకు అవసరమైన కమ్యూనికేషన్ సదుపాయాలను సమర్థవంతంగా పోలీసు రేడియో ఆఫీసర్లు తమ విధిని ప్రసంశనీయంగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నాడు.

దేశంలోని ఉన్నతశ్రేణి రేడియో ఆఫీసర్లు 3రోజులపాటు జరిగే ఈ సమావేశానికి హాజరౌతున్నారు.

మహానాడులో ఎన్.టి.ఆర్. విగ్రహాల స్టాల్

అన్నవుంటేకళకళ, లేకపోతేవెలవెల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమహేంద్రవరం, మే 23:

ఎనమండోహంలో నిన్న కళకళలాడిపోయిన రాజమహేంద్రవరం సోమవారం ఉదయం ఖైంపెలబోతూ కనుపించింది.

ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు గత రాత్రి హైదరాబాదు వెళ్ళి యీ మధ్యాహ్నం విజయవాడకు చేరి రావడంతో మహానాడు ప్రాంగణంలో మళ్లీ కోలాహలం ప్రారంభమయింది.

మహానాడుకు యీ ఉదయం వచ్చిన జనం సిన్నటితో పోలిస్తే తక్కువే, వచ్చినవారు ఎట్లబంధ్ల పంచెకులుక్రీడాపోటీలు, మిమిక్రి వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.

మహానాడు సారథ్య సంఘం కన్వీనరు శ్రీ ఉపేంద్ర రాష్ట్ర రక్షకపరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు మరుపటి పార్టీనాయకులు మహానాడులో వివిధ విభాగాల తీర్మానాలను రూపొందించడంలోను ఏర్పాట్లను తీర్చిదిద్దడంలోను తల మునకలై కనుపించారు.

మహానాడు ప్రదర్శన ద్వారమయిన జాగర్లమూడి ద్వారంవద్ద విష్ణుమూర్తి, దుర్యోధనుడు రూపంలో 40అ. ఎత్తుగల ఎన్.టి.ఆర్. కటౌట్‌లను యీ రోజు నెలకొల్పారు. ఈ రెండింటి మధ్య భారతదేశ పటంలో తె.దే. జెండా చేతబూనిన కష్టాయదిట్టలు దరించిన శ్రీ రామారావు కటౌట్‌లు వుంచారు. దానిపై "భారత ప్రజల అశాజ్యోతి ఎన్.టి.ఆర్." అని తెలుగులోను దేశోద్ధారకా ఎన్.టి.ఆర్" అని హిందీలోను, హోప్‌ఆఫ్‌ఇండియన్" అని ఆంగ్లంలోను నినాదాలు వ్రాశారు.

వేదిక ప్రవేశద్వార రథంపై కూర్చొని కృష్ణుని వేషం శ్రీ రామారావు గుర్రాల కట్టలు పట్టుకుని ఇంబం పూరిస్తున్న 30అడుగుల కటౌట్‌ను నెల్లూరు అఖిలభారత ఎన్.టి.ఆర్ అభిమాన సంఘం వారు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ కటౌట్ కింద "నాడు సినీరంగంలో నటరత్న నేడు రాజకీయ రంగంలో ప్రజారత్నమా-వైపం-మా ఎన్.టి.ఆర్ అని వ్రాసారు.

మిని జంగు ప్రదర్శనశాల వెనుక శ్రీ కృష్ణుడులాధారం చిత్రంలోని శ్రీకృష్ణుని రామునుపీముడు చిత్రంలోని ఎన్.టి.ఆర్‌కటౌట్లను నెలకొల్పారు. ఇవన్నీ ప్రజాదృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

మంత్రులుసర్వశ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, వి.వి. మోహనరెడ్డి ఏ. శివారెడ్డి, సింహాద్రి సత్యనారాయణ, శ్రీధరన్, రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ గోరంట్లబుచ్చయ్య చౌదరి, ప్రగతిపథం కొంతసేపు ఎట్లబంధ్ల పందాలను తిలకించారు.

మహానాడు రెండు ద్వారాలవద్ద, ప్రధాన వేదిక, ముఖ్యమంత్రి కుటీరం లోపల, బయట, రాష్ట్రరక్షక పరిషత్ ప్రదర్శనశాల వద్ద "మహానాడువిధికి" హుండీలు ఏర్పాటు చేశారు.

ప్రజల సహాయ సహకారాలు గల తెలుగుదేశం పార్టీకి ఉదారంగా విరాలాలు ఇవ్వవలసిందిగా నిర్వాహకులు పైకులలో ప్రజలను విజ్ఞప్తి చేశారు.

అక్కడ ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలో పటుపు రంగు చీరలు, బొక్కాలు, టు వ్వాట్లు ప్రముఖంగా ప్రదర్శించారు.

రష్యాపై బాంబు ప్రయోగానికి అమెరికన్ దళాల ప్రయత్నం

వాషింగ్టన్, మే 23

రష్యాపై అణుబాంబును ప్రయోగించటంకోసం అమెరికా ప్రభుత్వం బ్రిటన్‌లో రహస్యంగా ప్రయత్నించింది, ఇది యిప్పటిమాట కాదు 1946నాటి సంగతి!

ఈ విషయాన్నిలార్డ్‌మౌంట్‌బాటన్‌కు రాష్ట్రీయ సలహాదారునిగా పనిచేసిన శ్రీ సోరీజాకెడ్‌మన్ వెల్లడించారు. ఆయన అప్పుడు ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో డిప్యూటీ సుప్రీం కమాండర్‌గా వున్నాడు. తరువాత శ్రీ సోరీ 1960 దశకంలో బ్రిటిష్ ప్రభుత్వానికి రాష్ట్రీయ సలహాదారునిగా పనిచేశారు.

1946 దశకం మధ్య కాలంలో అమెరికా వైమానిక దళాధిపతి జనరల్ కార్ల్ స్పాట్జ్ యీ ప్రయత్నంచేశారని ఒక పుస్తక సమీక్షలో శ్రీ సోరీ వెల్లడించాడు. బ్రిటిష్ అధికారులతో ఒక ప్రయోగం ఒప్పందంద్వారా అణుబాంబులను నిలువచేయటానికి బ్రిటన్‌లో అయిదు స్థావరాలకోసం శ్రీ స్పాట్జ్ ప్రయత్నం చేశారట. అంతేకాక రష్యా నగరాలపై బాంబులు వేయటానికి అనువైన బాంబర్ విమానాలను అక్కడ వుంచడానికియాడా శ్రీ స్పాట్జ్ ప్రయత్నించాడు.

అమెరికా రాజకీయాలు, సమాజంపై పుస్తక పరంపర వెలువరిస్తున్న భాంకర్ శ్రీ చార్లెస్ ఆర్. మోరిస్ వ్రాసిన "1945-87 మధ్యకాలంలో అమెరికా, రష్యాల ఆయుధ పోటీ" అనే కొత్త పుస్తకాన్ని సమీక్షిస్తూ శ్రీ సోరీ యీ విషయాన్ని వెల్లడించారు.

సభలు-సమావేశాలు

లలిత కళాతోరణం

సాయంత్రం 7గంటలకు 'కన్నతల్లి' చలనచిత్ర ప్రదర్శన,

రవీంద్రభారతి

సాయంత్రం 6-30 నిలకు నీతార్ వాద్యకచేరి, శ్రీ అత్మారాం.

మహానాడుకు సంద్యాల నుంచి వచ్చిన "ఘటం" నృత్య బృందం

తప్పు దిద్దుకున్న ఎన్టీఆర్

(1 వ పేజీ తరువాయి)

సుబ్బారెడ్డి, మోహన్, పెంబలయ్య, గతి ఏమయింది" ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజలను మోసగిద్దామను కుంటే ప్రయోజనం లేదని ఆయన తెలిపాడు.

శీనయ్య వేరు, వి.పి. వేరు

"వి.పి. సింగ్ మాట ఏమిటీ అయన కూడా వీరి లాగే నాయకుని వదలుకుని వచ్చిన వాడే కదా" అని అడగ్గా శ్రీ రామారావు కొంచెం సర్దుకొని తర్వాత తేడుకొని" అయన (వి.పి. సింగ్) మొదట దాహాటంగా బయటకు వచ్చి అన్ని విషయాలు చెప్పి బాగుండేదని శ్రీ రామారావు అన్నారు.

మహానాడు హుండీలో సుమారు రు.2,71 లక్షలు వసూలు అయిందని శ్రీ రామారావు చెప్పారు. పార్లమెంటు సభ్యుల ఒక నెల వేతనం రు 46 వేలు కూడా ఇచ్చారని ఆయన తెలియచేశారు.

తెదే అధిష్ఠాన వర్గంలో జిల్లాలకు ప్రాతినిధ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, మే 23:

తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు రాష్ట్ర కార్యవర్గంలో ప్రతి జిల్లానుండి ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించగలరని విశ్వసనీయంగా తెలిసింది.

మహానాడు సందర్భంగా ఈ నెల 27న పార్టీ అధ్యక్షునిఎన్నిక, కార్యవర్గ నియామకం జరగవలసి ఉన్నందున రాజమహేంద్రవరంలో ఆ పార్టీ కార్యవర్గం ఏర్పాటునుగూర్చి ఊహాగానాలు సాగుతున్నాయి.

పార్టీ ప్రధాన కార్యదర్శిగా పురపాలక శాఖామంత్రి శ్రీ వి.వి. మోహన్‌రెడ్డి పేరు రాజమహేంద్రవరంలో ఈ రోజు ప్రచారంలోకి రావడంతో అనేకమంది మంత్రులు శ్రీ రెడ్డికి అభినందనలు తెలపడం విశేషించింది.

అయితే ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాల వారే శ్రీమోహన్‌రెడ్డి పేరును వ్యతిరేకిస్తున్నారు. పైగా శ్రీ మోహన్‌రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి కన్నా మంత్రి పదవి పైపే ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది.

కొన్ని జిల్లాలలో తెలుగుదేశం పార్టీలో అసమ్మతి వర్గాలు ఉండడంవల్ల వారిని సమదాయించి, పార్టీని పటిష్టం చేయడంతో పాటు తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలలో విస్తృతంగా ప్రచారం చేయడానికి ప్రతి జిల్లా నుండి ఒక కో-ఆర్డినేటర్‌ను పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో నియమించాలని శ్రీ ఎన్.టి.రామారావు సూచిస్తున్నట్లు తెలిసింది.

రాష్ట్ర కార్యవర్గంలో అంతా కొత్తవారినే పార్టీ అధ్యక్షుడు ఎంపిక చేయవచ్చునని అనుకుంటున్నారు.

కులంతోగాని, ప్రాంతంతోగాని నిమిత్తం లేకుండా పార్టీని పటిష్టవంతంగా నడిపించగలిగిన వారినైనా ప్రధాన కార్యదర్శిగా నియమించాలని తెలుగుదేశంలో అత్యధిక సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నారు.

నూతన కార్యవర్గాన్ని గూర్చి శ్రీ రామారావు పార్టీలోకి తన సన్నిహితులతో ఈ నెల 25-26 తేదీలలో సంప్రదింపులు జరుపుతారు.

చంద్రబాబు ఖండన

ఇదిలా ఉండగా రవకూ, వ్యవసాయశాఖ మంత్రి శ్రీవసంత నాగేశ్వరరావుకు విభేదాలు వచ్చినట్లుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తల్లో నిజంలేదని రాష్ట్ర రక్షక పరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు సోమవారం ఖండించారు.

ఆదివారం రాత్రి 9 గంటలకు వరకు తాను, శ్రీనాగేశ్వరరావు కలిసిమెలిసి తిరిగామనీ, ఆవార్తని నిరాధారమైనదని ఆయన అన్నాడు.



రాజమహేంద్రవరం ప్రధానద్వారం వద్ద నెలకొల్పిన ఎన్.టి.ఆర్.విగ్రహం

సంచలనాత్మకంగా పార్టీ నియమావళి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమహేంద్రవరం (విజయవాడ), మే 23:

తెలుగుదేశం పార్టీ నియమావళిలో అమూల్యమైన మార్పులు తీసుకురావాలని పార్టీ అధిష్ఠానవర్గం సంకల్పించింది.

పార్టీ నియామావళిలో అవసరమైన మార్పులు సవరణలు చేయటానికి అధిష్ఠాన వర్గం నియమించిన సంఘం సోమవారం నాడు సమావేశమై చర్చలు సాగించింది.

పార్లమెంటు సభ్యులు శ్రీయుదులు పి. ఉపేంద్ర, సి. లక్ష్మన్న, ప్రదేశ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సుబ్బిరామిరెడ్డి, రాష్ట్ర మంత్రి పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ పద్మనాభంలో కూడిన రాజ్యాంగ అంశాల సంఘం పార్టీ నియమావళిలో చేయవలసిన మార్పులు, తీసుకురావలసిన సవరణలను గురించి సుదీర్ఘంగా చర్చించింది. మహానాడు సమావేశాలలో భాగంగా యీనెల 26న యీసంఘం కొన్ని సవరణలను తీర్మాన రూపంలో ప్రతిపాదిస్తుంది.

తెలుగుదేశం పార్టీ నియమావళిలో మౌలికమైన మార్పులు తీసుకురావాలని యీ సంఘం తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలిసింది.

తె.దే పార్టీ అవిర్భవించిన తరువాత 1983లో పార్టీ నియమావళిని మొదటిగా రూపొందించారు. 1984లో విశాఖపట్నంలో జరిగిన మహానాడు సమావేశాలలో కొన్ని సవరణలుచేశారు. ఈ సవరణలలో భాగంగా ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న సూత్రం క్రింద పార్టీ రాజ్యాంగాన్ని మార్చుకొన్నారు.

1985లో విజయవాడలో జరిగిన మహానాడులో కూడ పార్టీ నియమావళికి కొన్ని సవరణలు చేశారు. శ్రీ చంద్రబాబునాయుడును పార్టీప్రధాన కార్యదర్శిగా చేస్తూ యీ సవరణ చేశారు.

1986 మహానాడులో నియమావళికి చేసిన మార్పుల ద్వారా పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావుకు అధికారాలు అప్పగించారు. ఈ సవరణ ప్రకారం పార్టీలో కార్యవర్గ సభ్యులు సమిష్టి కూడలిన అవసరం లేకుండానే ఎన్టీఆర్ ప్రచారం

ఎన్టీఆర్ ప్రచారం

అలహాబాద్ పార్లమెంటరీ స్థానానికి జరగే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి అక్కడికి వెళ్ళనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు సోమవారం అర్ధరాత్రి చెప్పారు.

లారీబోల్తా: 7గురు మృతి

మార్కాపురం, మే 23:

వెలిగొండ్లపాలెం సమీపంలో చేతి పనియం పని గుండయ జరిగిన ఒక లారీ ప్రమాదంలో ఏడుగురు మరణించారు. మార్కాపురం నుండి తమిళనాడు వెళ్తున్న ఒక లారీ పనిపూర్తి పట్టుకున్న ఒక మహిళను ప్రమాదం నుండి తప్పించేందుకు చేసిన ప్రయత్నంలో దాన్ని పనంలో ఈ ప్రమాదం జరిగింది.

మధ్యలో అణుగుగుడు అక్కడికక్కడే ఎనిమిదిగా మరణించగా ఇద్దరు పెద్దరోడ్డాం ప్రమాదం అస్పత్రిలో మరణించారు. మరణించిన వారిలో జమాని లక్ష్మి దేవి, జమాని వెంకటేశ్వర్లు ఒంగోలు రంగమ్మ, ఆదిపట్ల అంకయ, వి. లక్ష్మీపతి ... మరియన్న పేరు తెలిసి ఉన్నారు అన్నారు.

Andhra Pradesh State Electricity Board

నెల్లూరు థర్మల్ స్టేషన్

నెల్లూరులోని ఎన్.టి.ఎస్. యొక్క ప్రస్తుతం గల కూలింగ్ టవర్స్ శాలలకు కార్నిస్ (Cornice) మరియు షెల్ (shell) కనుమరుగైనట్లు దేనికి గాని టెండర్లు కోరబడినవి. తేది 15-6-1988 సా. 12గం॥ వరకు స్వీకరించబడును మరియు టెండర్లు తే. 15-6-1988 నాడు మ. 3గంటలకు తెరవబడును.

టెండరు నోటిఫికేషన్ నెం. CCL 421/F. NTS/88-131 తే॥ 11-3-1988 మరియు సవరణ నెం. I CCL 421/F. NTS/88-259 తే॥ 2-5-88

అంచనా విలువ : రు. 12,50,000/-

దరాఖాస్తు రాయితీ : పని విలువలో 1½% (రాయితీ వివరాలకు టెండరు చూడండి)

పని పూర్తి చేయవలసిన కాలము : 6 నెలలు

టెండరు స్వభావం : లంపసమ్.

కాల్ నెం. 2 : ఈ తరహా పనులలో అనుభవం గల్గివున్న ప్రఖ్యాతి గాంచిన కాంట్రాక్టర్లు మాత్రమే టెండరు పెట్టుటకు అర్హులు. ఈ తరహా పనులలో గతానుభవం వున్నవారికి మాత్రమే టెండరు స్పెసిఫికేషన్లు ఇవ్వబడును.

కాల్ నెం. 2 టెండరు షెడ్యూళ్ళకుగాను రు. 313.50 (మూడు వందల పదమూడు రూపాయల యాభై పైసలు) చెల్లించి చీఫ్ ఇంజనీర్ (సివిల్) కార్యాలయం, ఎస్.ఎస్.ఇ.డి., విద్యుత్‌సౌధ, హైదరాబాద్ నుండి తేది 6-6-1988 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. టెండరు షెడ్యూలు దరిదును పే ఆఫీసర్, ఎ.పి.ఎస్.ఇ.బి., బోర్డు, విద్యుత్‌సౌధ, హైద్రాబాద్ పేర్న డిమాండు డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను. ఒకవేళ టెండరు షెడ్యూలు పోస్టుద్వారా పంపవలసివున్నచో పోస్టల్‌ఖర్చులక్రింద రు. 20/- (ఇరవై రూపాయలు మాత్రమే) అదనంగా చెల్లించవలెను. రద్దుచేయగల ఏ విధమైన అంశ్యములకు ఈ కార్యాలయము ఎట్టి బాధ్యత వహించదు.

టెండర్లు తేది 15-6-1988నాడు మ. 12 గంటల వరకు అందుకోబడి అదేరోజు మ. 3 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్/సివిల్ & డిజైన్స్ వారిచే క్రింది అంతస్తు, విద్యుత్‌సౌధ, హైద్రాబాద్‌లోని తన కార్యాలయంలో తెరవబడును. అవసరమైన అనుభవం మరియు పరికరములు గల్గివున్న ప్రఖ్యాతిగాంచిన కాంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

ఇతర వివరములు చీఫ్ ఇంజనీర్/సివిల్ కార్యాలయం, విద్యుత్‌సౌధ హైద్రాబాద్ నుండి పొందవచ్చును.

[సం] కె. రాఘవాచారి
చీఫ్ ఇంజనీర్ (సివిల్)

గ్రామ్స్ : HYDRAULICS
ఫోన్ : 37093 మరియు 30506
ఎక్స్‌టెన్షన్ : 203 మరియు 204
టెలెక్స్ : APSEB-6318 HD
తెలుగు సమాచారం : Ro. No. EB-2351 (A)
APSEB. Lr.No. PRO/GS 5(1)/338/88-2

Andhra Pradesh State Electricity Board

విజయవాడ థర్మల్ స్టేషన్
ఇబ్రహీంపట్నం

టెండరు నోటీసు
నెం. 2/88-89 of SE/E&M/V.T.S

"కన్‌స్ట్రక్షన్ స్టోర్సు, విటిపిఎస్, ఇబ్రహీంపట్నం-521456 వద్ద అందు ఈ కింద పేర్కొన్న సామాగ్రి "వున్నది వున్నట్లే" అను పద్ధతిపై" కొనుగోలుచేయుటకై సీలుచేసిన టెండర్లు కార్యాలయమునకు 13-6-1988 నాడు మ. 3గం॥కు లేదా అంతకు ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే అదేరోజు సా. 4గం॥కు హాజరు కాగోరు టెండరు దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	అమ్మకమునకు అవుడు చేయబడిన సామాగ్రి వివరణ	పరిమాణం
1)	వుడెన్ క్రేట్స్	9.77 మె.ట.
2)	గాల్వనైజుడు బరన్ క్రేట్స్	8.70 మె.ట.
3)	ఆయిల్ క్రేట్స్	1.2 మె.ట.
4)	పి.వి.సి. కాపర్ కేబుల్ క్రేట్స్	0.340 మె.ట.
5)	కాపర్ క్రేట్స్	0.20 మె.ట.
6)	ఎ.సి.ఎస్.ఆర్. కండక్టర్ క్రేట్స్	0.640 మె.ట.
7)	పి.వి.సి. అల్యూమినియం కేబుల్ క్రేట్స్	1.540 మె.ట.
8)	అల్యూమినియం క్రేట్స్	0.048 మె.ట.
9)	కాస్ట్ బరన్ క్రేట్స్	0.02 మె.ట.
10)	డ్రాస్ క్రేట్స్	0.014 మె.ట.
11)	ఖాళీ అయిల్ పీపాలు	293 నెంబర్లు
12)	పనికిరాని టైర్లు	149 "
13)	పనికిరాని బ్యాటరీలు	89 "
14)	డోజర్లయొక్క పనికిరాని రేడియేటర్ కోర్స్	6 "
15)	రాంగింగబడిన పనికిరాని ఇనుము	1 "

టెండరు దారులు వర్తించుటకు అవసరమైనటువంటి టెండరు షెడ్యూలులో కూడివున్న టెండరు స్పెసిఫికేషన్ కాపీలను రు. 42/-లకు అసిస్టెంటు అకౌంట్సు ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్, వి.టి.పి.ఎస్, ఇబ్రహీంపట్నం-521456 పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, వి.టి.పి.ఎస్, ఎక్స్‌టెన్షన్ కౌంటర్ ఇబ్రహీంపట్నం-521456 కృష్ణా జిల్లా నందు చెల్లింపబడుటకు డిమాండు డ్రాఫ్ట్ రూపంలో చెల్లిస్తూ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, ఎంట్రికల్ & మెకానికల్, విజయవాడ థర్మల్ స్టేషన్, ఇబ్రహీంపట్నం-521456 నుండి పొందవచ్చును. ఏ ఇతర పద్ధతులైన చెల్లింపు పద్ధతి అంగీకరించబడదు. టెండరు స్పెసిఫికేషన్ ఎలీదు క్రింద చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు స్పెసిఫికేషను తే. 16-5-1988నుండి 10-6-1988 వరకు మాత్రమే (రెండురోజులు చేర) అన్ని పనిరోజులలో ఆఫీసు వేళలలో అమ్మబడును. ఒకవేళ టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పొందగోరినచో పోస్టల్ ఖర్చుల క్రింద రు. 10/- అదనంగా చెల్లించవలెను. టెండరుదారుడు టెండరు షెడ్యూళ్ళ పొందటంలో ప్రాస్టల్ అంశ్యములలో ఏవైనా అంశ్యం జరిగితే అందుకు ఈ లేఖీను ఎట్టి బాధ్యత వహించదు. టెండరు స్పెసిఫికేషన్ ఇతరులకు మార్చబడదు. టెండరు స్పెసిఫికేషన్ కొనుగోలు చేసిన టెండరు దారులే కోట్ చేయవలసి వుంటుంది. టెలిగ్రాఫిక్ అడ్రస్సు అంగీకరించబడదు.

టెండరు తెరవబడిన తేదీ నుండి 90 రోజులపాటు చెల్లుబాటులో వుంటాయి. ఏ కారణమును తెలుపకుండానే ఏదేని అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం మా క్రింది సంతకందారునికి గలదు.

(సం) ఎస్. రామేశ్వరరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఎంట్రికల్ & మెకానికల్
విజయవాడ థర్మల్ స్టేషన్

తంతి : 'SETHERMAL'
ఫోన్ : 88-270

తెలుగు సమాచారం : Ro. No. EB/2360 (A)
APSEB. Lr. No. PRO/GS 5 (4)/554/88

మహానాడు వద్ద ఏర్పాటైన వస్త్రదుకాణం స్టాల్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు

కార్మికులకు అండదండలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

శాతవాహనపురం, మే 23 : యూజమాన్యాలు మద గర్వంతో మూసివేసిన ధారీ పరిశ్రమలతో సహా అన్నివరిశ్రమలను కార్మికులు నడపదలచుకుంటే ప్రభుత్వం వారికి అన్నివసతులు కల్పిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హామీ ఇచ్చారు.

గుంటూరులోని రజనంగ్ జాట్‌మిల్లు, సిరివూర్‌లోని సర్‌సిల్క్, కర్నూలులోని కాటన్, రాయలసీమ పేపర్‌మిల్లు వంటి కర్మాగారాలు మూసివేయబడినవి. ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న కర్మాగారాలకు నష్టాలు రాకపోయినా తెలుగుదేశం ప్రభుత్వంలో వారి ఆటలు సాగనని కారణంగా ఆ కర్మాగారాలను వారు మూసివేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు.

ఆ కర్మాగారాల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని అనేక గొంతెమ్మకోర్కెలు కోరుతున్నారని ముఖ్యమంత్రి చెబుతూ సంపన్నవర్గాలకు బుద్ధి చెప్పాలంటే కార్మికులే ఆ మూతపడిన కర్మాగారాలను నడుపుకోవాలికి ముందుకువస్తే ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని చెప్పారు.

మహానాడు సందర్భంగా శాతవాహనపురంలో తెలుగునాడు గ్రేడ్‌మానియర్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన కార్మికుల సదస్సులో శ్రీ రామారావు ఆదివారం ప్రసంగిస్తూ కార్మికుల ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చుకోవలసిన అవసరం ఉందన్నారు.

రు. 10కోట్లు పైన పెట్టుబడిగల పరిశ్రమల యాజమాన్యాలు ఆ పరిశ్రమలలోని వారికుటుంబాలకు ఉచిత గృహ వసతి కల్పించాలనీ, అంతకు తక్కువ పెట్టుబడి గల పరిశ్రమలలోని కార్మికులు సహకార సంఘంగాఏర్పడి గృహాలునిర్మించుకోడానికి చర్యలు తీసుకోవాలని శ్రీ రామారావు చెప్పారు.

మహానాడ్ని పేదరికంలో ఉండడమే కాంగ్రెస్ పార్టీ మనస్తత్వమని, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు కేంద్రం క్రమేణా హరిస్తోందని శ్రీ రామారావు విమర్శించారు. పేదరికంపోగొట్టాలంటే విద్యావంతులైతే వారికి జవాబుదారీ కావలసివస్తుందనే భయంతోనే కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయడం లేదన్నారు.

దేశంలో ఇంకా 68 శాతం ప్రజలు నిరక్షరాస్యులుగా ఉన్నారంటే 40 ఏళ్ళ కాంగ్రెస్ పాలన ఏవిధంగా సాగిందని శ్రీ రామారావు కేంద్రాన్ని ప్రశ్నించారు.

టి. ఎన్. టి. యు. సి. నూతనకార్యవర్గం కార్మిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

అంతకుముందు కార్మిక శాఖామంత్రి శ్రీ పి. శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం వీడీ కార్మికులు బాగోగులను పట్టించుకోలేదని విమర్శించారు. వీడీసెస్ క్రింద మనరాష్ట్రంలో వసూలుచేసిన రు. 2 కన్నా కోట్లు కేంద్రప్రభుత్వం వద్ద ఉన్నదని అయన చెబుతూ ఆ డబ్బును ఈ రాష్ట్రంలోనే ఖర్చు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.

"జాట్‌మిల్లు కార్మికుల ఆకలిదావులు అరికట్టాలి" అంటూ నినాదాలు కొందరు ఈదళలో వినాదాలు చేశారు.

గుంటూరు లోని రజంగ్ జాట్ మిల్లులోపనిచేసే 3200మంది కార్మికులు త్వరితగతులు తమకు తెలుసునని రేపు ఉదయంలోగా యాజమాన్యం రాకపోతే యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేసేందుకు చర్యలు తీసుకొంటామని శ్రీ శివారెడ్డి హామీఇచ్చారు.

ఈ కర్మాగారాన్ని అవసరమైతే కొత్తదారిలో తెరిపించడానికి లేదా కార్మికులు నడపడానికి ముందుకువస్తే వారికి ఇవ్వడానికి ప్రభుత్వంసిద్ధంగా ఉన్నదని హర్షధ్వానాలమధ్య శ్రీ శివారెడ్డి ప్రకటించారు.

అనంతరం మహానాడువేదిక "సంయమనం" వద్ద చేరిన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రసంగిస్తూ, దేశప్రగతికి వ్యవసాయం, పరిశ్రమలు ముఖ్య ఆధారాలన్నారు.

తన సేవలు, జీవితం ప్రజలకు పునరంకితం చేస్తున్నానన్నారు.

రామరాజు జట్టు విజయం

మహానాడు ప్రాంగణంలో ఎగ్జిబిషన్ మేచ్‌గా జరిగిన మహిళల కబడ్డీలో చేవినేని మురళి జట్టుపై సీతారామరాజు జట్టు విజయం సాధించింది.

జోస్టీపోటీల్లో కె.నరసింగరావు (52 కిలోలు - ఆర్.టి.సి హైదరాబాదు) పి. శ్రీనివాసయాదవ్ (52కిలోలు-సీఆర్) చంద్రకాంత్ (48కిలోలు ఆర్.టి.సి) విజయం సాధించారు.



"మహానాడు" జరిగే శాతవాహనపురంలో పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు స్వాగతం పలుకుతున్న చిత్రం.

మహానాడు పోటీలకు వచ్చిన శ్రీ కృష్ణ (రక్త పెనుమర్రు) ఎద్దు. ఇవి అనేక పోటీల్లో ప్రథమ బంగారు పతకాలు పొంది వున్నాయి.

సర్వాంగ సుందరం శాతవాహనపురం

(సం. వి. రత్నం)

శాతవాహనపురం, మే 23 : మహానాడు ప్రాంగణం సకల సౌకర్యాలతో తీర్చిదిద్దబడిన ఒక చిన్న పట్టణంలా కనిపిస్తోంది.

కృష్ణానది ఒడ్డునగల ఈ ప్రాంగణం పగటిపూట వర్ణని పతాకాలతోనూ, తోరణాలతోనూ రాత్రివేళలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అత్యంత శోభాయమానంగా ప్రకాశిస్తూ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తోంది.

మహానాడుకు వచ్చే ప్రజలకోసం వందలాది రకరకాల దుకాణాలు ప్రాంగణంచుట్టూ ఏర్పాటుచేశారు.

ఈత, మామిడి, అనాస, జామపండ్లు కొబ్బరి బొండాల దుకాణాలు అనేక హోటళ్ళు ప్రజలతో కిటకిటలాడి పోతున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్ చిత్ర నటులు, ఎన్.టి.ఆర్ నటించిన సినిమా పాటలపుస్తకాలు సినిమాపాటల క్యాసెట్లు దాడీలు హాట్‌కేకులా అమ్ముడు పోతున్నాయి.

చేతచెర్నాకోలాతో రైతన్న

ఈ ఉదయం శ్రీ రామారావు రంగు పాగాచుట్టి చేతిలోచెర్నాకోల పట్టుకొని ఎద్దులబండ్లలాగుడు పందాలను ప్రారంభించారు.

ఈ రోజు (సెంపుదినం కావడంతో విజయవాడ, చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు పోలాచియంది రావడంతో సభా ప్రాంగణం కిటకిటలాడిపోయింది.

ఇటు కనకదుర్గమ్మ వారధి నుండి, అటు ప్రకాశం బరాజ్‌నుండి సదస్సుకి కాలక్షేపంగా వేసిన రోడ్లపై ఇసుక దుమ్ముపైకిలేవడంతో అనేక వాహనాలు నిలిచిపోయి ఇతర వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

ప్రాంగణం చుట్టుప్రక్కల ప్రశస్తం సౌకర్యార్థం సూచనలు, సైకిళ్ళస్టాండులు ఏర్పాటు చేశారు.

జానపద నృత్యోత్సవం

(కె.ఎస్. ప్రకాశరావు)

శాతవాహనపురం, మే 23 : తెలుగు దేశం పార్టీ అరవ మహానాడు సందర్భంగా ప్రాంగణంలో ఆదివారంనాడు సాయంత్రం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వినోద కార్యక్రమాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, రాష్ట్ర కర్షక పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రదాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు, ప్రభుత్వరంగ సంస్థ అధ్యక్షులు అసక్తితో తిలకించారు.

"సంయమనం" వేదికపై ప్రదర్శించిన బాలబాలికల జానపదనృత్య సంగీత కార్యక్రమాలను, ఆటంటెంకటరత్నం నాయుడు అలినయించిన దుర్యోధనవధ సభ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు వేదికమీదకూర్చుండి తిలకించారు.

కర్షకపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రదాబునాయుడు తెదేపా పార్లమెంటరీ నాయకుడు శ్రీ ఉపేంద్ర మినిడియేచర్‌లో ప్రదర్శించిన "కర్షకుల సమస్యలకు "కర్షక పరిషత్" అనే బుర్రకథను రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ నిర్మించిన కర్షక పరిషత్ దాస్యమెంటరీని, గ్రామీణ జానపద నృత్యాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. సంగీత కళాశాల, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన ఈ నృత్య ప్రదర్శనలను చూచి వారు ఆనందాన్ని వ్యక్తంచేశారు.

అంతకుముందు శ్రీ చంద్రదాబు నాయుడు భీమవరం ప్రగతి సమాఖ్య మహిళా మండలి ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గా స్టాల్‌ను, గుడురాజు ప్రభుత్వ హోమియో ఆసుపత్రి ఉచిత వైద్యశిబిరాలను ప్రారంభించారు.

ప్రభుత్వరంగ సంస్థల అల్పిన్‌స్టాల్‌ను అప్కో స్టాలు, వికలాంగుల ఆర్థిక సహకార సంస్థ కర్షక పరిషత్ స్టాలును తిలకించారు.

మినీ థియేటర్‌లో ప్రదర్శించిన కర్షక పరిషత్ డాక్యుమెంటరీని బుర్రకథనం, జానపదనృత్యాలను శ్రీ చంద్రదాబు నాయుడు, శ్రీ ఉపేంద్ర ప్రభృతులు దాదాపు 40 నిమిషాలుసేపు తిలకించారు. వారితోపాటు ఈ ప్రదర్శనలనుమంత్రులు తిలకించారు.

చంద్రబాబు జేబు కత్తిరింపు

(కె. ఎస్. ప్రకాశరావు)

శాతవాహనపురం, మే 23 : మహానాడు మహాసభ కార్యక్రమంలో ఆదివారం రాత్రి రాష్ట్ర కర్షక పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రదాబు నాయుడు జేబు కత్తిరింపుకు గురైంది. గుడ్డు తెలియని వ్యక్తి జేబును చాకచక్యంగా కత్తిరించి 1100రూపాయలను దోచుకున్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు విందు కార్యక్రమాలను తిలకించి వేదికదిగి వస్తున్న సమయంలో శ్రీ చంద్రదాబు నాయుడు వేదిక పైకి వెళుతున్న సమయంలో శ్రీ చంద్రదాబు నాయుడు జేబును ఒక అగంతకుడు కత్తిరించాడు. ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది ఆ గుడ్డుతెలియని వ్యక్తిని వెంటనే పట్టుకున్నారు. దాబు జేబులోని డబ్బును ఆ అగంతకుడు క్రిందపడవేసి ఏమితెలియనట్లు నటించాడు. అయితే అతడువాడ ఆ డబ్బును పోలీసులు కనుగొన్నారు. కానీవల్లి సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ దస్తగిరి కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

శ్రీ కళావెంకటరావు, శ్రీరామచంద్రయ్య శ్రీ జి. రాజేశంగౌడ్ ప్రభృతులుకూడా తిలకించారు.

ముఖ్యమంత్రి హైదరాబాద్ పయనం

అశ్వారూఢనాడు సాయంత్రం శాతవాహనపురం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు రాత్రి 7.30 గంటలకు విజయవాడ నుండి నగరానికి కారులో బయలుదేరివెళ్ళారు. సోమవారం నాడు మధ్యాహ్నానికి తిరిగి ఆయన విజయవాడకు చేరుకుంటారు.

కొత్త డిజైన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO. ఫోన్ : 522714
అమ్మకం మరియు కొనుగోలు
గుజ్జార్ హౌజ్, హైదరాబాద్
GANESH & CO
అబిడ్స్, హైదరాబాద్ ఫోన్ : 232861
గుజ్జార్ హౌజ్
ఫోన్ : 521587.
KHAN & SONS

CENTRAL TOBACCO RESEARCH INSTITUTE (ICAR) RAJAHMUNDRY-533 105.

Advt. No. 3/88

Applications in plain paper are invited for two **Senior Research Fellowships** (one reserved for S.C. and one Un-reserved) to work on an I.C.A.R. ad-hoc Project entitled i.e. "Bio-ecological studies and critical evaluation of reasons for resurgence of whitefly in Andhra Pradesh" at CTRI Research Station, Kandukur (Prakasam District) for three years on temporary basis, stating: (1) Name of Candidate; (2) Full present address; (3) Permanent Address; (4) Date of Birth; (5) Educational Qualifications starting from SSLC indicating marks/Class/Grade/School/College/Institute etc.; (6) Details of Technical/other qualifications, if any; (7) Whether belonging to SC/ST/Ex-Servicemen; (8) Service details and experience; (9) Employment exchange Registration Number, if registered and the name of Employment Exchange and (10) Signature of the Candidate.

Educational Qualification: *Essential:* First Class Degree in M.Sc. (Agricultural Entomology) (OR) M.Sc. (Zoology) with specialisation in Entomology; *Desirable:* Experience in Tobacco Pest Management.

Age: 18-30 years as on the closing date for receipt of applications but this is relaxable to SC/ST/Ex-Servicemen/ICAR employees as permissible under the Rules.

Amount of Fellowship: Rs.900/- per month (fixed).

No T.A. and D.A. are admissible for attending interview.

Applications should be submitted to *the Director, Central Tobacco Research Institute, Rajahmundry-533 105, East Godavari District, Andhra Pradesh.* Last date of receiving application is **17.6.1988.** Incomplete applications and applications received after the expiry of closing date shall not be entertained. No correspondence will be made with the candidate for not having selected for interview/not having appointed. The Fellowships would automatically stand abolished on the termination of the Scheme.

davp 88/91

ప్రకటన

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారు క్రింద పేర్కొన్న బ్రాండు పేర్ల మీద ఎరువులను, సిమెంటును ఉత్పత్తి చేయుచున్నారు.

గ్రోమోర్ ఫెర్టిలైజర్స్ మరియు కోరమాండల్ సిమెంట్

"కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్" పేరుతో చలామణి అవుతున్న కంపెనీ గురించి వివరాల కోసం మాకు జాబులు వస్తున్నవి. ఈ ప్రకటన ద్వారా ప్రజలందరికి తెలియజేయడమేమనగా "కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్" సంస్థతో "కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్" వారికి ఎటువంటి సంబంధము, ప్రమేయము లేదు.

coromandel gromor

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
1-2-10, సర్దార్ పటేల్ రోడ్
సికింద్రాబాద్-500 003.

Sri/ts CFL 6/88

మహానాడులో "తెలుగుదేశం" బంగారు నక్షత్రంలో ఉన్న కొబ్బరిబొండాల స్టాల్

ఒరులేయవి యొనరించిన
నపరాధ యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నిర్ణయం

—*—

కొంతకాలంపాటు అందరినీ ఊరించిన తరువాత శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ అలహాబాదు నుంచి లోకసభకి పోటీ చెయ్యటానికి నిశ్చయించుకున్నారు. ఈ స్థానం సినిమా నటుడు శ్రీ అమితాభ్ బచన్ లోకసభ నుంచి రాజీనామా చెయ్యటం వలన ఖాళీ అయింది. తమ మీద అవినీతి ఆరోపణలు వగయిరా వచ్చినందుకు శ్రీ బచన్ తమ సీటుని వదులుకున్నారు. తక్కిన సంగతులు ఎలాగ ఉన్నప్పటికీ ఇటువంటి నిర్ణయాలు తీసుకున్న భారతీయ రాజకీయవాదులు చాలా అరుదు అనే అనాలి. ప్రస్తుతం దేశంలో పెద్ద పదవులలో ఉన్నవారు ఎందరి మీదనో అనేకమయిన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. సామాన్య ప్రజలకి చాలామందికి ఇటువంటివారి చరిత్ర అంత నిష్కళంకమయినదిగా తోచడం లేదని ఊహించక తప్పటంలేదు. ఆరోపణలు ఎన్ని ఉన్నప్పటికీ, అటువంటివారి ఆస్తులు అదృశ్యమయినవి కాక పోయినప్పటికీ వారి పట్ల జనసామాన్యంలో అభిమానం ఎంత మాత్రం తగ్గుతోంది? శ్రీ అమితాభ్ బచన్ అతివేగంగా రాజీనామా సమర్పించారు కాని ఆయన రాజకీయాలకి దూరం అయ్యారని ఎవరూ అనలేరు. కాంగ్రెసు-ఐ పార్టీ మళ్లీ ఆయననే అలహాబాదు నుంచి తన అభ్యర్థిగా నిలబెట్టగలదన్న మాటలు తరుచు వినిపిస్తూనే వచ్చాయి.

శ్రీ వి. ప్ర. సింగ్ ఏ విధంగా చూసినా కాంగ్రెసు-ఐ అసమ్మతివాది కాదు. ఆయన మొన్న మొన్నటి దాకా శ్రీమతి ఇందిరా గాంధీకీ, శ్రీ రాజీవ్ గాంధీకీ విధేయులుగా ఉంటూ వచ్చారు. కారణాలు ఏమిటో స్పష్టంగా తెలియటంలేదు కాని ఆయన హఠాత్తుగా శ్రీ రాజీవ్ గాంధీకి వ్యతిరేకి అయ్యారు. శ్రీ బచన్ మీద కోపం ఒక బలమయిన కారణం అని కొందరు అంటారు. ఆయన కూడా తమ ప్రకటనల ద్వారా ఇటువంటి అభిప్రాయాలకి బలం చేకూర్చారు. అలహాబాదు నెహ్రూ వంశం వారి స్వంత ఊరి కింద లెక్క. అయితే, ఇక్కడ కాంగ్రెసు (దానికి ఏ పేరు ఉన్నాసరే) పార్టీ చాలా బలం కలది అనటానికి వీలులేదు. జరుగబోయే లోకసభ ఎన్నిక కాంగ్రెసు-ఐకి అగ్నిపరీక్ష వంటిదని కొందరు అంటున్నారు. ఆ రాజకీయ పక్షం నాయకుడు శ్రీ రాజీవ్ గాంధీ పంతంపట్టి శ్రీ అమితాభ్ బచన్‌నే నుంచోపెడితే అటువంటి వ్యాఖ్యలకి బలం చేకూర్చిన వారవుతారు.

భారతదేశంలో ఇప్పుడు చలనచిత్ర వ్యామోహాన్ని మించిన శక్తి కనపడలేదని కొందరు చమత్కరిస్తూ ఉంటారు. శ్రీయుతులు ఎమ్. జి. రామచంద్రన్, ఎన్. టి. రామారావు, అమితాభ్ బచన్, సునీల్‌దత్, శ్రీమతి వైజయంతిమాల-వీరి విజయాలు ఈ రకం అభిప్రాయాన్నే బలపరుస్తున్నాయి. శ్రీ వి. ప్ర. సింగ్‌ని ఓడించాలనే పట్టుదలతో శ్రీ బచన్‌నే శ్రీ రాజీవ్ గాంధీ నిలబెట్టవచ్చు. ఫలితాలు ఏలాగ ఉన్నప్పటికీ రాజకీయాలలో పోటీ విలువ మరికొంత తగ్గుతుందని అనిపించి తీరుతుంది. అధికారంలో ఉన్నవారికి ఎవరికయినాసరే కొందరు వ్యతిరేకంగా ఉండేవారు ఉండటం మంచిది. శ్రీ వి.ప్ర. సింగ్‌ని అన్ని ప్రతిపక్షాలూ కలిసి బలపరచటం ద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకి బలం చేకూరుస్తున్నారని భావించవచ్చు. ఏది ఏమయినప్పటికీ అలహాబాదు లోకసభ ఉపఎన్నిక పర్యవసానాలు ఎదురు చూడనివిగా ఉంటాయని మాత్రం ఊహించవచ్చు.

పంచదార పరిశ్రమ సమస్యలు

—*—

భారతదేశంలోని పంచదార తయారీదారుల సంఘం (ఇండియన్ షుగర్ మిల్స్ ఎసోసియేషన్) ఇటీవలే చక్కెర పరిశ్రమ పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. ప్రస్తుతరి అమలులో ఉన్న పంచదార ధరలు గిట్టుబాటు కావటం లేదని ఈ సంఘం అంటోంది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే చక్కెర మిల్లులకి రు. 150 కోట్ల నష్టం సంభవించిందిట. ప్రభుత్వం వెంటనే ఏదో ఒకటి చెయ్యకపోయినట్లయితే రైతుల బాకీలు రు. 500 కోట్ల దాకా పెరగవచ్చుననీ, రాబోయే రెండు సంవత్సరాలలో రు. 2000 కోట్లు కర్చుచేసి 55 లక్షల టన్నులదాకా పంచదార దిగుమతి చేసుకోవలిసి ఉంటుందనీ పం. త. దా. సం. హెచ్చరిస్తోంది.

స్వేచ్ఛా విపణిలో అమ్మే పంచదార కోటా పెంచాలి; లెవీ చక్కెర ధరని పెంచాలి; మొలాసిస్ మిల్లుల వద్ద అతిగా మిగిలిపోకుండా దానిని ఎగుమతిచేసేందుకు ప్రభుత్వం సహాయం చెయ్యాలి; పంచదార మిల్లుల మధ్య దూరాన్ని తగ్గించరాదు; మిల్లుల ఉత్పాదనశక్తిని పెంచుకునేందుకు అనుమతి లభించాలి- వినతిపత్రం ఈ సూచనలు ముఖ్యమయినవని అంటోంది. అన్ని వస్తువుల వెలలూ పెరుగుతూ ఉండగా ఒక్క చక్కెర ధరలు మాత్రం తగ్గాయని చక్కెర మిల్లుల సంఘం ప్రభుత్వానికి గుర్తు చేస్తోంది. పంచదార పరిశ్రమ చాలా ముఖ్యమయినది కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకుని అందరికీ న్యాయం చేకూర్చే విధానాన్ని రూపొందించాలి.

గిలి గింతలు పెట్టే మధురస్మృతి ఈ రాగస్మృతి —ఫొటో: ఎం. పార్వతీశం

[గత సంచిక తరువాయి]

డైలీ సీరియల్

కన్నతల్లీ! జోహార్లు!

— ప్రఫుల్లచంద్ర

9 అది ఒంటిగది పెంకుటిల్లు. ఆ ఒక్కగదీ— బెడ్‌రూం, డ్రాయింగ్‌రూం, స్టోర్ రూం, ప్రేయర్ రూం. అన్నీ కలిసిన ఆల్ ఇన్ వన్ గది అన్నమాట! ఆ గది కాక- వీధివైపు వరండామీద ఒక చిన్న మూరు గోడల గదిలాంటి దొకటివుంది. దాంట్లో పిండిరుబ్బే మిషన్ ఉంది. వెనకవైపు వరండామీద మరొక మూరు గోడం గది వుంది. అదే కిచెన్.

భోజనాలయాక అంట్లు తోముకుని వచ్చి- వరంట గదిలో కలలుకంటూ కూర్చుంది రమ. ఆల్‌ఇన్‌వన్ గదిలో చాప పడుచుకొని నడుము వాల్చి- గతంలోకి కూరుకుపోయింది రత్నమ్మ...

ఉద్యోగం చేస్తూనే పావని ప్రయివేటుగా ఎమ్. ఏ. పాస్ అయింది. లెక్చరర్ ఉద్యోగం కోసం దరఖాస్తులు పంపుతూనే వుంది. ఇంటర్వ్యూలకు వెళ్ళి వస్తూనే వుంది. చివరకు- కృష్ణాజిల్లాలో ఒక మారుమూల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పావనిని లెక్చరర్‌గా నియమిస్తూ హఠాత్తుగా ఆర్డర్ ఊడిపడింది.

పావని ఆ ఊరు వెళ్ళి జాయిన్ అయి అద్దెయిల్లు వెదుక్కుని వచ్చాక అందరూ కలిసి వెళ్ళిపోయారు.

ఆరోజు టీచర్ యింటికి వచ్చిన మంజు పడిన బాధ మాటల్లో చెప్పేది కాదు. నేనూ మీతోనే వచ్చేస్తానని నాన రభస చేసింది. మంజుని ఎత్తుకుని పావని సముదాయించే లోగా—

మాధవి సుడిగాలిలా వచ్చిపడింది. గొంతెత్తి అందర్నీ తిడుతూ కూతుర్ని బాక్సుని బరబర ఈడ్చుకుంటూ పోయింది.

విలవిల తన్నుకుంటూ, ఏడుస్తూ దూరంఅయిపోతున్న మంజుని చూస్తోంటే పావని హృదయం కకావికలైంది. రత్నమ్మ దుఃఖం అవుకోలేక ఏడ్చేసింది.

కొత్త ఊళ్ళో నూతన పరిసరాల మధ్య- నెలలు గడుస్తున్నకొద్దీ క్రమంగా మంజుని మరిచిపోయారు. అందరూ.

రఘు, పవన్- పస్ట్‌క్లాసులో యింటర్ పాస్ అయారు.

కాని ఆ ఊళ్ళో డిగ్రీ కాలేజీ లేదు. విజయవాడలో హాస్టల్‌లో ఉండి చదువుకోవాలి... అదనపు ఖర్చు.

కొడుకు చదువు యింటర్‌తో పరిపెట్టేయాలనుకుంది రత్నమ్మ.

"ఇంటర్- ఏ ఉద్యోగానికీ పనికిరాదు. డిగ్రీ పూర్తయాక అప్పుడు ఆలోచిద్దాంలే" అనేసింది పావని.

పవన్, రమ విజయవాడ కాలేజీలో చేరారు. ఆ చదువుకుని అయే ఖర్చు చూసి మరింత కుంచించుకుపోయింది రత్నమ్మ.

"మాదు రత్నం! లక్షలు అప్పిచ్చి అదంతా నెత్తిన పెట్టుకుని పోవాలన్న దురాశ లేదు నాకు. ఘనంగా కట్నాలిచ్చి పెళ్ళిచేయడానికి— నాకా అమ్మాయిలు లేరు! తనకి నేను అస్తిపాస్తులివ్వలేదని ఏడ్చేరకం కాదు మా అబ్బాయి. అందుపల్ల నేను కూడబెట్టవలసిన అవసరంలేదు. నేను అప్పులపాలై డబ్బు కోసం నిజంగా యిబ్బంది పడే రోజున— రమ చదువు మాన్పించేద్దాం. పరేనా?" తేలికగా అనేసింది పావని.

[illegible] డిగ్రీ పాస్ అయాడు.

విశ్వవిద్యాలయంలో చేర్పించడానికి దరఖాస్తుపారాలు తెప్పించాడు పావని. అమె మీద మరింత భారం మోపడం భావ్యం కాదనుకుంది రత్నమ్మ

"ఇంక మాదారి మేము చూసుకుంటాం" అని ఖండితంగా చెప్పలేక రత్నమ్మ గుండాటన పడుతున్న రోజుల్లో—

కాకినాడ సమీప గ్రామం సర్వపురం నుండి ఒకరైతు- రత్నమ్మని వెదుక్కుంటూ అక్కడికి వచ్చాడు.

[ఇంకా వుంది]

లేఖలు

బ్రాహ్మణుడే బ్రాహ్మణునికి ద్వేషి

అర్యా, 6-5-88, 8-5-88 ఆంధ్రపత్రికలో బ్రాహ్మణ మహాసభలు గురించి చదివిన పిమ్మట ఈ విషయములు రాయవలసి వచ్చినది.

ఇప్పుడు వున్న సంఘములో బ్రాహ్మణునికి అన్యాయం జరుగుచున్నది. నిజమే మరియు బ్రాహ్మణుడు అంటే మరి ద్వేషము ఎర్పడిన మాట కూడా నిజమే. కానీ దీనికి మూల కారణం ఏమంటే స్వజాతి ద్వేషము. అంటే బ్రాహ్మణునికి బ్రాహ్మణుడు కింద పనిచేయటంవలన ఇతరులు మనంను కింద పడుతున్నారంటే మనము దాన పడ వలసిన అవసరం లేదు. బ్రాహ్మణునికి బ్రాహ్మణుడు ద్వేషి.

ఇక బ్రాహ్మణుడు బ్రాహ్మణునికి సహాయం చేయడు. చేయలేడు, చేయడు ఇది వాస్తవం; యదార్థ సంఘటనలు కూడా మేము చూస్తూనే ఉన్నాము. పోనీ బ్రాహ్మణుడు ఉన్నత స్థాయిలో లేడా అంటే పెద్ద పెద్ద అధికారములలో కూడా బ్రాహ్మణులు ఉన్నారు. ఉదా:- భారతరాష్ట్రపతి ఉపరాష్ట్రపతి మొదలు మంత్రులు, కలెక్టరులు ఇతర హోదాలో కూడా కలరు. మరివారంతా ఎందరు ఎంత మందికి సహాయములు చేసినారు. చెప్పమనండి చూస్తాం. అందుకే మనలో మనకు ఐక్యమత్యము లేనందు వలననే ఇతరులు కూడా మన మంటే ద్వేషము.

ఇక స్వజాతిగా మన పదువు మనము పోగొట్టుకొన్నాము. ఎట్లనగా మనము చేయరాని పనులు మనము చేస్తున్నాము ఉదా: మాంస భక్షణము, మద్యపానము సేవించుట మొదలగునవి చేయరాని పనులు చేయుట వలన బ్రాహ్మణుడు అందరితోపాటుపరిసమానుడుఅయినాడు.

కనుకనే మొదట బ్రాహ్మణుడు బ్రాహ్మణుని గౌరవించి, ఆదరించిన కాదు ఇతర కులస్థులు మనలను గౌరవిస్తారు. అంతేకాని పదవేదిక మీద ఎక్కి బ్రాహ్మణ సంఘము, బ్రాహ్మణ సంఘ పునరుద్ధరణ అనిఉత్తుత్తమాటలు లేక తమ స్వార్థం కోసము బ్రాహ్మణ సంఘముల సమావేశములు వరవవద్దని ప్రార్థిస్తూన్నాను.

మాన్యులు శ్రీనివాస సుధాకరశర్మ, ఇంటి నెం. 4-147, 3 వ రోడ్డు కొత్తపేట, అనంతపురం.

అత్యాచారాలు

అర్యా, ఈ రోజుల్లో పేపర్లలో ఎప్పుడు చూచినా అత్యాచారాలు, మాన భంగాలుతప్ప స్త్రీని సరిగా గౌరవిస్తున్న వార్తే లేదు, ఈ విషాదకర వార్తలు పేపర్లలోచదువుతుంటే దుఃఖము కలుగుతున్నది. మానవతా విలువలు అంతరించి పోయినట్లు కనుపిస్తున్నది. ఇది కలియుగమా, రాక్షస యుగమా తెలియటం లేదు. దీనికి కారణము వరకట్న దురాచారమే. ఈ వరకట్న దురాచారాన్ని అంతరిస్తున్నానని గౌరవనీయులయిన మనముఖ్యమంత్రిగారు ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారో అర్థము కావడము లేదు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత చాలా వాగ్దానాలు చేశారు. కాని వాటిని సరిగా అమలులో పెట్టలేకపోవుచున్నారు. ఆయన ఆదర్శాలు చాలా బాగుంటున్నాయి. కాని ఆదర్శాలలోపెట్టి కొంతవరకైనా దేశంలోని అశాంతిని దూరుమావుతారని ఆశిస్తున్నాను. వాడ్ఇంకా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చాలా పనులు చేయగలరని ఆశిస్తున్నాను. వారు దేశశ్రేయస్సుకై చాలాపాటుపడుతున్నారు. ప్రజలుకూడా ఆయనతో సహకరిస్తే చాలా బాగుంటుంది.

చి. కృష్ణమోహనరావు, 6-29-18 బ్రహ్మంగారిమఠం ఎదురుగుండా, అనంతపురోడ్, గుంటూరు.

ఉత్తరకాండ

యామినీపాల పద్మనాభస్వామి

సర్గ - 97

సాధుకారశ్చ సుమహాన్
దేవానాం సహసోత్థితః
సాధు సాధ్వితి వై నీతే!
యస్యాస్తే శీల మీదృశమ్ 20

దేవతలందరూ ఒకటే మాట. మహాపతివ్రతవు నీ శీలం ఇంత ప్రమాణమైనది. సెబాస్. అని అనిన మాట. దిశల మారుమ్రోగింది.

ఏవం బహువిధా
వా చోహ్యంత రిక్షగతాస్సురాః
వ్యాజహ్రుర్హృష్టాస్తుష్ట మనసః
దృష్ట్వా సీతా ప్రవేశనమ్ 21

గగనతలంగాన ఉన్న సురలు సీత భూతల ప్రవేశం చూసి ఆనందంగా అభినందిస్తూ అనేక విధాల ప్రశంసించారు.

యజ్ఞవాట గతాశ్చాపి
మునయ స్సర్వ ఏవహి
రాజానశ్చ నరవ్యాఘ్రా
విస్మయా న్నోచరే మిరే 22

యజ్ఞవాటికయందున్న మునులూ నానా దేశాలనుంచి వచ్చిన రాజులూ ఆశ్చర్యమునుంచి ఒకంతట తేరుకోలేక పోయారు.

అంతరిక్షే భూమౌచ
సర్వే స్థావర జంగమాః
దానవాశ్చ మహాకాయాః
పాతాళే పన్నగాధిపాః 23

కేచిద్వినేదు స్సంహృష్టాః
కేచిద్ధ్యాన పరాయణాః
కేచిద్రామం నిరీక్షంతే
కేచిత్సీతా మచేతనాః 24

సీతా ప్రవేశనం దృష్ట్వా
తేషా మాసీత్సమాగమః
తన్ముహూర్త మివత్యర్థం
సమం సమ్మోహితం జగత్ 25

అలాగు సీత భూతలాన ప్రవేశించడం చూసి కొందరు ఆమె సౌశీల్యమును మెచ్చుకుంటూ సంతోషించారు. కొందరు ఏదో ఆలోచనలో కళ్ళు మూసుకున్నారు. కొందరు దిగాలుగా రామజ్ఞి కొందరు సింహాసనం దిగిపోయిన ప్రదేశాన్ని చూస్తూ మనం ఇందుకా ఇక్కడ కలుసుకున్నాము. ఎంత వింత! ఎంత వింత!...

ఇలాగ పైనున్న సురలూ అసురులూ దానవులూ మానవులూ ఉరగులూ స్థావరాలూ జంగమాలూ అనుకున్నారంటే ఆశ్చర్యమా? ఆ తల్లి తన పాతివ్రత్యాన్ని నిందుకొనివున్న ప్రకటించిలోకానికి నమ్మకంతోపాటు బుద్ధిని కలిగించి తనలోటికి వెళ్ళిపోయింది.

—: ఇది 97-సర్గ :—

(సశేషం)

అందరినీ విద్యావంతులుగా చేయడం సాధ్యమా?

కొన్ని కొన్ని రుగుబండారాలు కొందరి శరీరతత్వంలో ఇమడక, అవి తింటే, వికటిస్తాయి. అవగా శరీరానికి సరిపడనివి తినడంవల్ల వాంతులు విరేచనాలు, తలతిరగడం, కడుపునెప్పి, ఒంటి మీద దద్దుర్లు లేవడంవంటి వికారాలు లేక అవలక్షణాలు కలుగుతాయి. దీన్నే వైద్య పరిభాషలో "ఎలర్జీ"అని వ్యవహరిస్తూంటారు. ఇదే మాదిరిగా కొందరి వీపయంలో, చిన్నతనంలో అశ్రద్ధచేయడం వల్లనైతేనేమి, కుటుంబ వారసత్వ లక్షణాలవల్లనైతేనేమి చదువంటే పరిగా ఇలాంటి ఎలర్జీనే (అయిష్టత) కలుగుతుంది. కొందరికి అన్నిరకాల పదార్థాలు ఒందు ఎలా మక్కువ వుండదో, చదువు కూడా అలాగే ప్రతివారికి అంటదు. పూచిన ప్రతీ పువ్వు కాయగా మారదు కదా! వారి వారి అభిరుచులను బట్టి ఒక్కొక్కరుడు, ఒక్కొక్క రంగంలో రాణిస్తారు. అందుకే అంటారు కాబోలు "రోకో భిన్నరుచిః" అని.

ఇవేవీ గమనించకుండా, మన ప్రభుత్వం అందర్నీ విద్యావంతులుగా చేయాలనే గంపెడాశతో, కోట్లాదిరూపాయలు పెదజల్లుతూన్నప్పటికీ ఫలితం మాత్రం అరంతమాత్రంగానే వున్నదన్నమాట నిర్వివాదాంశం. గతంలో చదువు నేర్చుకోవాలనే తపనగలవారు విద్యాతృష్ణ గలవారు మాత్రమే పాఠశాలలకు వచ్చేవారు కనుక, వారికి కాస్తో కూస్తో చదువు వచ్చేది. నాడు ఉపాధ్యాయుల యెడ భయభక్తులు ప్రదర్శించి, వారిని ప్రసన్నులుగా చేసుకోవాలనే ఆకాంక్ష కూడా విద్యార్థుల్లో ఉండేది. అప్పటికీఇప్పటికీ విద్యార్థుల ప్రవర్తనలోను, ఉపాధ్యాయుల మనస్తత్వంలోనుగణనీయమైనమార్పువచ్చింది. నేడు విద్యార్థి పరీక్షలలో ఉత్తీర్ణత కోసం, ఉపాధ్యాయుడు జీవనోపాధి కోసం మాత్రమే పాఠశాలకు వస్తున్నారనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.

విద్యయొక్క ఆవశ్యకతను గూర్చి ప్రజలను జాగృతంచేయడంలో తప్పేమీ లేదు. కాని నేటి సామూహిక నిర్బంధ విద్యావిధానంలో ఉపకార వేతనాలు; సంక్షేమ హాస్టల్సు వంటి ప్రలోభాలు ప్రభుత్వం కలుగజేస్తుండటం వల్ల, మామిడిపండులో రసాన్ని (సదుపాయాలు) పీల్చి, తొంక (చదువు) అవతల పారేసిన చందంగా నేటి విద్యావిధానం తయారైంది. చదువు మాత్రం ఎవరికీ అక్కరలేదు. కావలసిందల్లా చదువు మునుగులో పొందే తాత్కాలిక లాభాలు, అటువైన అక్షరజ్ఞానం లేకుండా, మాస్కులతో ప్రమేయంలేని ఉత్తీర్ణతా విధానం ధర్మమా అని, పదవతరగతి దాకా అంబెలెంబెలెగా పైతరగతులలోకి ఎగబ్రాకడంమాత్రమే కనబడుతోంది. ఈనాడు పదవతరగతి చదివే విద్యార్థుల్లో చాలామంది ఎవరి పేరు వారు రాసుకోలేని దుస్థితిలో నున్నారని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

ప్రస్తుతం అమల్లోవున్న విద్యా స్థాయితో నిమిత్తంలేకుండా కేవలం హోదాసంబంధిత పైతరగతిలోనికి వంపడమే విద్యావిధానాన్ని, ముందెన్నటికీ ఉపసంహరించడం సాధ్యపడదు. ఎందుచేతంటే, ఏదైనా నేర్పుకోవడం కానీ మానవుకోవడం కాదుగదా! కాబట్టి చదువు యందు ఆసక్తి చూపకుండా, కేవలం కాలక్షేపంకోసం మాత్రమే వచ్చేవారిపై వృథాగా పెట్టుబడి పెట్టడంలో బౌచిత్యం లేదు. కాబట్టి కనీసం వారికి జీవనోపాధి కలుగజేసే నిమిత్తం, సాధారణచదువుకు ప్రత్యామ్నాయంగా వృత్తి పరమైన విద్యాకోర్సులను, పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్ని విరివిగా, ముఖ్యంగా గ్రామప్రాంతాల్లో నెలకొల్పడం విజ్ఞతతో కూడుకున్న నిర్ణయం.

ఈ నేపథ్యంలో, సాధారణ చదువుం యెడ ఆసక్తి లేనివారిని, వృత్తి విద్యాకోర్సులను పట్టివ్వవచు, తద్వారా పారిశ్రామిక శిక్షణా కేంద్రాలోనికి మళ్ళించడంవల్ల ఇటు ప్రభుత్వానికి వృథా వ్యయాన్ని అరికట్టడంతోబాటు, దేశం పారిశ్రామికంగా ప్రగతిసాధించే అవకాశం కూడా కలుగుతుంది. ఎక్కువమంది స్వయం ఉపాధి పథకాల ద్వారా లబ్ధిపొందేందుకు కూడా వీలువడుతుంది.

కాబట్టి కనీస విద్యార్హతగా ఏడవ తరగతి వరకు చదవడంగా నిర్ణయించి, ఆ తరగతిలో వరిష్ఠ కట్టునిట్టంగా నిర్వహించి, అందులో వుత్తీర్ణత సాధించిన వారిని పై చదువులకు అనుమతిస్తూ, అలా విజయాన్ని సాధించలేనివారిని విడదీసి వృత్తివిద్యా కోర్సులో ప్రవేశపెడితే, ఎవరి అభిరుచిని బట్టివారు ఆయారంగాలలో రాణిస్తారు. చదువంటే "ఎంట్రీ" ఉన్నవారిలో చాలామంది ఇతర విషయాలలో అసమానమైన ప్రతిభ చూపించే వారున్నారు. కొంతమంది చిత్రలేఖనము, లలిత కళలలో ఆసక్తి చూపిస్తే మరి కొందరు "రిపేరు" పనులు చేయడంలో నైపుణ్యం చూపిస్తారు. గ్రామప్రాంతాలలో ఎక్కువగా కనబడే మొక్కలు పెంపకం, వడ్రంగం, తాపీపని, చేనేత పని మొదలయిన వృత్తి పనులలో బాటు కుట్టుమిషన్ నేర్పడం, పైరింగు చేయడం, సైకిళ్ళు, గడియారాలు మరమ్మతు చేయడం వంటి అసంఖ్యాకమైన విద్యలు నేర్చుకోవడానికి కొంత మంది ఎంతో ఆసక్తి చూపిస్తారు. కాబట్టి ఈ రకమైన పనులు నేర్పడానికి ప్రత్యేక శిక్షణావకాశాలు ప్రతిమండలకేంద్రంలో నైనా కనీసం ఏర్పాటు చేయడంవల్ల సాధారణ చదువుపైచేసే దుర్వ్యయాన్ని అరికట్టవలుతుంది. ఇది మన ప్రధాని ప్రతిపాదించిన "బేకారీ హటావ్" అనే నినాదానికి అనుగుణ్యంగా కూడా వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

—అర్. శ్యామసుందరరావు

పేరుకి ఈయన మంత్రే కాని....

కేంద్రమంత్రి శ్రీ మోతీలాల్ ఓరాకు రాజ్యసభ సభ్యుడూ, శ్రీ రాజీవ్‌గాంధీ అనుంగు మిత్రుడూ అయిన శ్రీ సతీష్ శర్మాజీకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయట. అందులో తప్పేమీ లేదు కాని ఆ సంబంధాలు మరీ గట్టిగా మారి శ్రీ ఓరా నిర్వహించవలసిన "సివిల్ ఏవియేషన్" శాఖను దాదాపు శ్రీ సతీష్ శర్మ నిర్వహించే దాకా వెళ్ళిందట!

కుటుంబ సంక్షేమం, ఆరోగ్యం- ఈ శాఖలే కాక "సివిల్ ఏవియేషన్" శాఖ కూడా శ్రీ ఓరాకే అప్పగించడం జరిగింది. శ్రీ సతీష్ శర్మ మాజీ పైలట్. ఈయనకు ఎందు చేతనో మరి ఇండియన్ ఎయిర్ లైన్స్‌ను ఎయిర్-ఇండియా సర్వీసెస్‌తో కలపడం ఇష్టం లేదు. అలా కలపాలని చూస్తున్న శ్రీ జగదీశ్ టైట్లర్ అంటే ఈయనకు ఏ మాత్రం పడడం లేదట.

ఈ కారణంగా శ్రీ మోతీలాల్ ఓరాను అడ్డం ఉంచుకొని, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి తమకు కల స్నేహాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకొని శ్రీ సతీష్ శర్మ "సివిల్ ఏవియేషన్" శాఖపై పెత్తనం చలాయిస్తున్నారట. మంత్రి శ్రీ ఓరాయే అయినప్పటికీ సందేశాలూ మొత్తం శ్రీ శర్మాజీవి కావడంతో ఏం చేయాలో దిక్కుతోచక అధికారులు పాపం బిక్కచచ్చిపోతున్నారట...

—నేస్తం

గ్రంథపరిశీలన

వీరబ్రహ్మేంద్రయోగిపై పరిశోధన

రచయిత : డా॥వేదవ్యాస ఐ.ఎ.ఎస్., హైదరాబాదు. ప్రచురణ : బ్యూపథారతి ఫకేనగర్, హైదరాబాదు, ప్రతులకు : సాయినిలయం, ప్లాట్‌నెం. 56, రోడ్డు నెం. 8 జూబ్లీహిల్స్ హైదరాబాదు. క్రౌనుసైజు 176 పుటలు వెల : రూ. 15/-

1960లో ప్రారంభమైన సంకల్పం ఇప్పటికి ఈ పుస్తకం రూపం దాల్చింది. ఇందులో వీరబ్రహ్మేంద్ర స్వామికాలం, బ్రహ్మంగారికి ముందు కాలంలో భవిష్యత్ దర్శించినవారి రచనలు, భవిష్యత్‌నుదర్శించడంసాధ్యమా, ప్రపంచ భవిష్యత్ ద్రష్టలయిన నోస్ట్రాడేమస్ తెలిపిన భవిగతులు, వీరబ్రహ్మేంద్రయోగికి ముందునాటిభవిష్యత్ రచనలు పురాణసాహిత్యం అనే ముఖ్య అంశాలు వివరింపబడ్డాయి.

"ఈనాటి స్కూలుల్లో కాలేజీలలో పిల్లలకు పిల్లలంతేమిటిలెక్చరర్లకూడా-ఈనాటి చదువుల్లో తెలియని మహా విశేషాలు మనదేశ చరిత్రలోను ఎన్నో వెలికి తీసి అందించాలని తపన తోనే ఈ గ్రంథం రయాచేశాను. వీరబ్రహ్మేంద్రయోగి ఎవరో, ఆయన ఏం చేశారో, ఏమి రాశారో, ఆ కాంక్షానంతో ప్రపంచ సాహిత్యములో తూలూగగల భవిష్యత్ రచనల విశేషాలు ఏమీ తెలియని ఈనాటియువతకి, టీవీ ప్రోగ్రామూలో, క్రికెట్ పోటీలు సినీ తారల ప్యాన్సుల వంటి అభిరుచుల ధాటికి చాలా మన సంస్కృతి నశించిపోతోంది! చాలా పోయింది! ఇది రచయిత ఆవేదన. రానున్న సమస్యలన్ని ఈనాటితరం వాడుచేసిన చేస్తున్న పనుల ప్రతిఫలమే అన్న సత్యంగా... ఇదిగాక తెలుసుకోవడం కాక కాక జరక్కముందే తెలుస్తే ఈనాడు మనం చేస్తున్న విధానాన్ని సరిదిద్దుకునే వివేకం మనకున్నదన్న నమ్మకంతోనే రానున్న భవిష్యత్తును గ్రాని మనకందించాడు వీరబ్రహ్మేంద్రయోగి— అనే విశ్వాసంతో వేదవ్యాస్‌గారు ఈ గ్రంథాన్ని రచించారు.

ఈ రచయిత అభిప్రాయాలు చాలవరకు స్వతంత్రమైనవి. వాటివిర్యయముగా. నిర్మొహ మాటంగా తమ ఉద్దేశాలను వెలువరించారు. కుహనా అభ్యుదయ వాదులనుమాచి కొంచెమైనా వెనుదీయకుండా అనేక చోట్ల తమ మనసులోని భావాలు స్పష్టంగా వెలిబుచ్చడం కుహనా ప్రగతిసీయం. అటువంటి వరేణ్యులూ కీర్తిశేషులైన శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారి నుంచి తనాటి ఆధునిక రచయితలదాక, జీవనోపాధి కోసం యూనివర్శిటీలో నామ మాత్రం పరిశోధనలు చేస్తున్న డాక్టరేటు యువతరం కూడా వీరబ్రహ్మేంద్రస్వామి గురించి సరియైన పరిశోధన చేసినవాడు గాని దానిపైన నిర్దిష్టమైన గ్రంథాన్ని ప్రచురించిన వాడు గాని లేరని మొదటి అధ్యాయంలోనే ఈ గ్రంథ రచయిత స్పష్టంచేసి, తమ పరిశోధనను ప్రారంభిస్తాడు. కాంక్షానం అంటే గతాన్ని భవిష్యత్తుగా రూపకల్పం చేసి వ్రాయటం-అనే రాళ్ళపల్లివారివాదాన్ని వేదవ్యాస్‌గారు గట్టిగా ఎదుర్కొన్నారు. కాకపోతే గోపీగారి వాదనను గూడా తప్పనియలుచేశారు. ఆ సందర్భంగా వేదవ్యాస్‌గారి వాక్యాలు. "వీరికి భవిష్యత్‌ని తెలిపే చిత్రితమైన సాహిత్యంతో పరిచయం గనక కలిగి వుంటే ఈ దోషం వచ్చి వుండేది కాదు. అంతేగాక జ్యోతిష పరిచయం లేకపోవడం వీరి రచనలలోని రెండవ దోషము. భవిష్యత్‌ను గురించిన విషయాలు పరిశోధించేవారికిఅవసరం. కావలసిన ముఖ్యమైన వైజ్ఞానిక పనిముట్టూ ఖగోళశాస్త్ర గణితముతో కనీస పరిచయంకూడన్న కాంగతులూ, సంవత్సరాలూ పట్టి నిర్ణయించడానికి ఈ జ్యోతిష ఖగోళ పరిచయము వుంటేనే సాధ్యము!" ఇలా గోపీగారి వంటి ఆధునిక పరిశోధకుల రచనలను ఉహాగానం క్రింద వేదవ్యాస్‌గారు త్రోసిపుచ్చారు. 80వ పుటలో ఈ రచయిత- "సంస్కృతములోను, తెలుగులోనూ డిగ్రీ పొంది పరిశోధనలే జీవనధారాలుగాబొట్టపోసుకునేవాడుకూడా.పురాణాల్లో ఏమున్నదో తెలిసినట్లు నటిస్తూ వ్రాసే విమర్శనా వ్యాసాల"గుట్టుబట్ట బయలు చేశాడు. ఆ విమర్శకులను దేశద్రోహులుగా నిరూపించారు.

వీరబ్రహ్మంగారిని గూర్చి కృషి చేసిన ఆద్యులను రచయిత భక్తిరోస్మరించాడు. భావి గతులను ముందుగా తెలుసుకోవడం సాధ్యమే అని నిరూపించడానికి వీడు పెక్కు ఉదాహరణలిచ్చాడు. నోస్ట్రాడేమస్‌ను గూర్చి ఆసక్తికరమైన విషయాలను పొక్కించిన తెలియజేశాడు. కాంక్షానం చెప్పిన పాశ్చాత్యులో ప్రముఖులైన ఆగ్యారీ, ఈచెస్ ఖాత్రీ పోస్టైయన్, నెయింట్‌కేథరిన్, బైలీ మదర్‌షిప్టన్, పెయిర్‌క్లైరిక్ మొదలగు వారందర్ని తెలుగు పాఠకులకుపరిచయం చేశాడు. నాడి గ్రంథాలంటే ఏమిటో తెలియచేశాడు. వీటన్నిటివలన బ్రహ్మగారి కాంక్షానంమీద పాఠకుడికి నమ్మకం కుదురుతుంది, బైబిలుకూడా కాంక్షానానికి చాలా ప్రాధాన్యం ఇస్తున్నదని రచయిత నిరూపించాడు.

వీరబ్రహ్మంగారి జీవితంలో జరిగిన అద్భుతఅంశాలను అధునికులు నమ్మకపోవచ్చు. రామాయణ భారతాలనే అవహేళనచేసేతరికి బ్రహ్మంగారికి తెల్సిమిటి? నేటిరచనల్లో సినిమాల్లోహిందూ మతంలోని ఆధ్యాత్మిక విలువలు తీవ్రముగా విమర్శింపబడుతున్నాయి. ఈ రకపు మనవారిదుర్మార్గాన్ని చూచి వేదవ్యాస్‌గారు చాలాబాధతో ఇలా వ్రాస్తున్నారు-

"ఇలాంటివి ఎన్నో క్రీస్తు జీవితంలో కోకొల్లలుగా కనిపించినా వాటిని విమర్శించే ధైర్యంగానీ వాటికి వ్యతిరేకంగా సినిమాలు తీసే సాహసంగానీ ఈ బూటకపు పురోగతి వాదులకు లేదన్నది మనకు ప్రత్యక్షంగా కంటికి కనిపిస్తున్న నగ్నసత్యం. ఎందుకంటే ఎసు క్రీస్తు జీవితంలో ఆయన కన్యకు మనష్య సంపర్కంలేకుండా జన్మించాడన్నా, లేక ఆయన చనిపోయిన ఏడు రోజుల తర్వాత లేచివచ్చాడనా అన్నా కూడా దాన్ని విమర్శిస్తూ ఎవ్వరూ సినిమాలు తియ్యలేదు. ఏ హేతువాదులూ, లేక నాస్తికులూ పత్రికల్లో వ్రాయడం కూడా కనిపించలేదు. అలాగే మహమ్మద్ ప్రవక్త జీవితంలో కూడా అనేక విషయాలు ఎంతో అసంబద్ధంగా కన్పించినప్పటికి వాటిని విమర్శించే ధైర్యంగానీ వాటిని హేళనగా చిత్రిస్తూ తీసే సినిమాలు గానీ రాకపోవటంచూస్తే-ఈ బూటకపు నాస్తికులు వీరికి వాళ్ళని లేదా ఇతర మతాలు చేసే ప్రచారానికి ఒత్తిడికి దబ్బుకూ అమ్ముడు పోయే వాళ్ళనీ బల్లగుద్దినట్లు అనుభవంలో తెలుస్తున్న యథార్థ సత్యం".

ఇలా సాగుతుంది రచన.

వీరబ్రహ్మం జననం, బాల్యం, గృహస్థ స్వీకారం, ఇతరజీవితవిశేషాలు ఇందులో ఉన్నాయి. ఇందులో బ్రహ్మంగారి కాల నిర్ణయంలో వేదవ్యాస్‌గారి గొప్పతనం తెలుస్తుంది. అనేకసాక్ష్యాలు ఉటంకింపబడ్డాయి. బ్రహ్మస్థితులను గణితం చేశాడు, జీవ సమాధి పుణ్యతిథిని నిర్ణయించారు. ఈనిర్ణయం చేసే సత్తా వేదవ్యాస్‌గారికి ఉన్నది. సిద్ధయ్యగారి జీవితాన్ని కథలాగా రాశారు.

పాఠకులకు ఆలోచన కలిగించే ఉత్తమ గ్రంథం ఇది. పరిశోధకులకు వారి చూపగలదు!

— పులిచెర్ల సాంబశివరావు

శ్రీ షిర్డిసాయినాథ శతకము

రచన : శ్రీ నాదెండ్ల రామకృష్ణ శర్మ.

ప్రతులకు : రచయిత 2-1-332/1/7- నల్లకుంట హైదరాబాదు-44

మూల్యం : మూడు రూపాయలు

లోకాతీతాయి మహిమ గల విశిష్ట వ్యక్తులకు భారతభూమి పుణ్యభూమి, అనాటి రామకృష్ణులనూ ఈనాటి రామకృష్ణ-రమణమహర్షి ప్రభృతులనూ ఆ విశిష్టవ్యక్తులుగా చెప్పడం వింతకాదు. అలాటివారిజన్మకి కులగోత్రాల విమర్శ దూరాతిదూరం. ఆ కోవకి చెందిన సిద్ధపురుషుడు శ్రీ షిరిడీసాయిబాబా.

అక్షరాస్యులూ నిరక్షరాస్యులూ విద్యావంతులూ, విమర్శకులూ ఆ బాబా జీవితవిశేషాలను తెలుసుకుని మనసా ఆరాధించేవాడు పెక్కుడు ఉన్నారు. వాళ్లిద్దరిలో ఒకరు మా గ్రంథకర్తఅని చెప్పవచ్చు.

101పద్యాలు అన్నీ "అబచెంది" చందస్సుకి చెందినవి.

"అభయహస్తమెత్తి
అనురాగ మూర్తివై
ఆర్తితోడగొలుచు ననుగు చిన్న
పిల్లనినినెపుడు ప్రేమరోదీవించి
దిగుదుదాపరిట్ట; దివ్యసాయి;

ఇలావుంటుంది రచన. సమస్తాస్తులా ఏకైకమూర్తిగా సాయి రాముడు ఈ గ్రంథములో దర్శన మిస్తాడు. తర్వం బంధమైన విశ్వాసంతన్న వారందరూ ఆదరింపదగిన చిన్నారికృతి.

—యామిజాలపద్మనాభస్వామి

బౌద్ధం - మార్క్సిస్టు దృక్పథం

రచయిత : సంకలన గ్రంథం, పుటలు 67 ; ప్రథమ ముద్రణ. జనవరి 1987 ; వెల రు. 5. ప్రాప్తిస్థానం : విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్. 4-1-435 బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు-1 మరియు అన్ని విశాలాంధ్ర బుక్ డిపోలు.

ఇందు మూడు వ్యాసాలున్నాయి.

మొదటివ్యాసం "బౌద్ధగతితర్కం". మూలం రాహుల్ సాంకృత్యాయన్. బౌద్ధ సంఘాలలో ఆర్థిక కమ్యూనిజం, బుద్ధునికి గణరాజకియాంపైనే మక్కువ, శూన్యవాదం, బౌద్ధం, మధ్యేమార్గం ధర్మకీర్తి వేద విద్వేషం చెప్పబడినాయి. రెండవవ్యాసం "తొలిబౌద్ధం-కొన్ని సమస్యలు" మూలం దేవీప్రసాద చట్టోపాధ్యాయ. బుద్ధుడు వర్గరహిత సంఘాన్ని స్థాపించడంలో ఎదుర్కొన్న కష్ట నిష్ఠూరాలను వర్ణిస్తుంది. దుఃఖ నివారణకై బుద్ధుడు చెప్పిన అష్టాంగసమ్యక్‌మార్గాన్నిస్తుంది. బుద్ధుని ప్రాచీన యూదు ప్రవక్తలతో పోల్చుట బాగుంటికానీ, నేటి సోషలిస్టు పారిశ్రామికవేత్త రాబర్ట్ ఓవెన్‌తో పోల్చుట పట్టుకుంటుంది. బుద్ధుని జీసస్ క్రీస్తుతో నేను పోల్చుకాను. మూడవ వ్యాసం "బౌద్ధశాస్త్ర తత్వం" తెలుగు మూలం రచయిత (పైని రెండుఇంగ్లీషు వ్యాసాల అనువాదకర్తు) ఏటుకూరి బలరామమూర్తిగారు. బౌద్ధమతంలో మార్క్సిస్టు గతితర్కంవుందని చూపిందరం ధ్యేయం. వ్యాసం అనక్తికరంగా వుంది. "వ్యక్తికి సమాజానికి గల గతితార్కిక అంతస్సంబంధం చూచాయగా బుద్ధునికి స్ఫురించక పోలేదు. కాని ఆ అంశాన్ని బుద్ధుడు పూర్తిగా గ్రహించాడని చెప్పలేము. బహుశ గ్రహించలేదు. (పుట 59) అని వ్యాసకర్త అంటాడు. బుద్ధుడు మార్క్సుకు ముందున్న వాడుకాబట్టి బుద్ధునికి గతితార్కిక సంబంధం స్ఫురించి యుండకపోవచ్చును. బౌద్ధం ఒక మతం. దీనిని నేనిల్లా సమీకరణం చేస్తాను. వైదిక మతం- యజ్ఞయాగాలు బౌద్ధం. ఆధునిక "హిందూ" మతాన్ని ఇట్లు సమీకరిస్తాను. ఉపనిషత్తత్వం + బుద్ధుని మానవత→"హిందూ" మతం. వైదికమతానికి (థీసిస్) బౌద్ధమతానికి (అంటీథీసిస్) పూర్వణ కల్గి ఆధునిక "హిందూమతం" (సింథెసిస్) అవతరించిందని ఎందుకనుకోకూడదు? ఇది మతగతితర్కం. మతాలలో అర్థికతత్వ ప్రధానమైన మార్క్సు భౌతిక గతితర్కాన్వేషణ మధ్య మరీచికా పేక్షవలె రిత్తఅయ్యే ప్రమాదంలేకపోలేదని అభిప్రాయభావం.

— సర్దేశాయి తిరుమలరావు

"ప్రజా తీర్పు" లో రాజశేఖర్, నర్రా, ఏమూరి

డా॥ రాజశేఖర్ హీరోగా "ప్రజా తీర్పు"

నవ భావాల నవ సంస్థ వారు ప్రొడక్షన్ యువ దర్శకుడు పోతునీడి కృష్ణ దర్శకత్వంలో డా॥ రాజశేఖర్ హీరోగా నిర్మిస్తున్న తాజా చిత్రానికి "ప్రజా తీర్పు" అన్న పేరు ఖాయం చేశారు. ఈ చిత్రం షూటింగు మే 6వ తేదీన ప్రారంభమై ఒక షెడ్యూల్ 14 వ తేదీ వరకు జరిగింది. ఈ షెడ్యూల్ మద్రాసు దగ్గరలో ఒక పాట ఒక ఫైట్,కొన్ని దృశ్యాలు చిత్రీకరించారు. ఈ షెడ్యూల్‌తో సగం చిత్రం తయారైంది. మిగిలిన చిత్రం జూన్‌లో 15 రోజులపాటు జరిగే షెడ్యూల్‌తో పూర్తవుతుంది.

రాజశేఖర్ సరసన రజని నాయికగా నటించే ఈ చిత్రంలో మిగిలిన పాత్రలను చంటిబాబు, దుంపి, జయచిత్ర, బుధరేవ సుధాకర్, చంద్రిక, హేమసుందర్, నర్రా, మల్లికార్జున రావు, సరళ, కిరణ్, ఎమూరి, గోపినాయుడు నటిస్తున్నారు.

కొత్త దర్శకుడు పరిచయం

గత ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది దర్శకుబద్ధ సహాయ, సహకార

సినిమా వార్తలు

దర్శకుడుగా పనిచేసిన పోతునీడి కృష్ణ ఈ చిత్రంలో దర్శకుడు అవుతున్నాడు. ఈ చిత్రంలో మరో మంచి దర్శకుడు పరిశ్రమకు దొరికినట్లు అవుతుంది.

కథ : వాసు యూనిట్, మాటలు : ఎస్. కె. బ్రదర్స్, పాటలు : గోపి, ఆలాది, సంగీతం: చక్రవర్తి, కెమెరా సుధాకరరెడ్డి, కూర్పు : రాజగోపాల్, కళ : కృష్ణ. నృత్యాలు : శివసుబ్రహ్మణ్యం, ఫైట్స్ : సాహుల్. స్టిల్స్ : రాజా, ప్రొడక్షన్ : చిన్నారావు వెంకట్రావు, నిర్వహణ : జయారెడ్డి, సహనిర్మాత: వి. సుబ్బారావు, నిర్మాత: బండారు భాస్కరరావు, దర్శకత్వం : పోతునీడి కృష్ణ.

కె. ఉమామహేశ్వరరావు

మోహనగాంధీ, సుహాసిని, వెంకటేష్

వెంకటేష్-సుహాసిని కాంబినేషన్‌లో "వారసుడొచ్చాడు"

వైవిధ్యచిత్రాలను నిర్మించే సంస్థగా పేరుపొందిన స్రవంతి మూవీస్‌సంస్థ మోహన్‌గాంధి దర్శకత్వంలో నిర్మించే తాజా చిత్రం "వారసుడొచ్చాడు"లో యువకథానాయకుడు వెంకటేష్ సరసన జాతీయఉత్తమనటి సుహాసినితొలిసారిగా నటిస్తోంది. జూన్4న రాజమండ్రిలో ప్రారంభంఅయ్యే ఈచిత్రం షూటింగ్ జూలై 31వరకుజరిగే రెండు షెడ్యూల్సుతో పూర్తవుతుంది.

వెంకటేష్, సుహాసిని, మోహన్‌బాబు, గొల్లపూడి మారుతీరావు, కోట శ్రీనివాసరావు, నిర్మల నటించే ఈ "వారసుడొచ్చాడు చిత్రానికి కథ: కత్తి మణి, మాటలు : తనికెళ్ళ భరణి, పాటలు : సీతారామశాస్త్రి, వెన్నెలకంటి సంగీతం : ఇళయరాజా కెమెరా: హరి అనుమోలు, కూర్పు : గౌతంరాజు, కళ: రామచంద్ర సింగ్, నృత్యాలు : రమ్‌రామ్, డ్రెస్స్ : విజయన్, ప్రొడక్షన్ : ఎన్.రవి, కె. వి. కృష్ణారావు, నిర్వహణ : తమ్మారెడ్డి సత్యం. ప్రొడక్షన్ డిజైనర్ : పేమారి సత్యనారాయణ, నిర్మాత : కె. శారదాదేవి, సమర్పణ : రవికిషోర్. స్క్రీన్‌ప్లే - దర్శకత్వం- ఎ.మోహన్‌గాంధీ.

—బి. ఏ. రాజు

అవినీతి అధికారుల వలలో ఇరిగేషన్ ఎస్.ఇ.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23: విపరీతమైన అవినీతికి పాల్పడి అక్రమంగా ఆస్తుల్ని సంపాదించిన ఇరిగేషన్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరును తమ సిబ్బంది పట్టుకున్నారని అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ తెలిపారు.

శ్రీ సుశీల్‌కుమార్ "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు. నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్‌కు చెందిన సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ కేశవరెడ్డి అక్రమ ఆస్తుల్ని తాము స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

శ్రీ కేశవరెడ్డి అక్రమంగా సుమారు పదిలక్షల మేరకు ఆస్తుల్ని సంపాదించారని రెండు ఇండ్లు,నాలుగు ప్లాట్లు, వ్యవసాయ భూములు, ఫియట్‌కారు, వైస్ మిల్లు ఈయనకు ఉన్నాయని ఆయన వివరించారు.

ఇదే విధంగా విశాఖజిల్లా నర్సీపట్నం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. ఎస్. ప్రకాశరావు, సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రామారావు ఒక కాంట్రాక్టరు నుంచి లంచం పుచ్చుకుంటుండగా పట్టుబడినట్లు, ఆయన తెలిపారు.

స్పాట్‌వాల్యుయేషన్‌కు అనుభవంలేని టీచర్లు

అనంతపురం, మే 23 : అనంతపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న 7వ తరగతి స్పాట్‌వేల్యుయేషన్ సెంటరులో పేపర్లను దిద్దడానికి గాను అనుభవం, సీనియారిటీ, ఆయా సబ్జక్టులలో సరియైన అవగాహన లేని టీచర్లను నియమించారనీ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతపురం జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ కె. కుళ్ళాయన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ జి.సి. లక్ష్మీరెడ్డి విమర్శించారు. పొదుపు చర్యలపేరుతో ఖర్చులు తగ్గించడానికి సమీప ప్రాంతాలలోని అనుభవంలేని ఉపాధ్యాయులను నియమించడమే కాకుండా, వారి చేత రోజుకు వంద పేపర్లను దిద్దిస్తున్నారని వారు పేర్కొన్నారు.

అనుభవం ఉన్న ఉపాధ్యాయులు కూడా రోజుకు 50 లేదా 60 పేపర్ల కంటే ఎక్కువ దిద్దలేరని, తక్కువ సంఖ్యలో అనుభవంలేని ఎగ్జామినర్లను నియమించి, కొంతకు ఎట్టి మార్కులు వేస్తూ పేపర్లు దిద్దితే విద్యాప్రమాణాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని వారు అన్నారు.

రాష్ట్రంలో విద్యార్థులపై పెంచి, విద్యారంగాన్ని పరిపుష్టిస్తామని కబుర్లు చెప్పే రాష్ట్ర మంత్రివర్గం, పొదుపు చర్యల పేరుతో విద్యారంగానికి తీరని అన్యాయం చేస్తోందని వారు విమర్శించారు. గత సంవత్సరం అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులకు ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని తెలిపారు. ఈ దుస్థితినుండి విద్యారంగాన్ని కాపాడాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. (వి)

వికలాంగులకు ఇండ్లస్థలాల పట్టాలు

తాడిపత్రి, మే 23 : అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలోని వికలాంగులకు ఇండ్ల స్థలాల పట్టాలు మంజూరయ్యాయని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పామయ్య, తాడిపత్రి కన్వీనరు శ్రీ ఎన్. ప్రసాద్ తెలిపారు. ఈనెల 31వ తేదీన స్థానిక ఎమ్మెల్యే శ్రీ జె.సి. దివాకరరెడ్డి 52 మంది వికలాంగులకు పట్టాలు పంపిణీ చేస్తారనీ, తాడిపత్రి మండలంలోని వికలాంగులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు. (కం)

గ్రంథాలయాల ప్రగతి

(గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా గ్రంథాలయాధికారి (కార్యదర్శి) మంచినేని శ్రీహరిరావుతో ఆంధ్రపత్రిక జరిపిన ఇంటర్వ్యూ వివరాలు అందిస్తున్నాము.

జిల్లాలో మొత్తం93 గ్రంథాలయ శాఖలుండగా 43 గ్రామీణ గ్రంథాలయాలున్నాయి. జిల్లాలోని 57 మండలాల్లో ముప్పాళ్ళ, శావల్యాపురం మండలాలుమినహా అన్ని మండలాల్లో గ్రంథాలయశాఖలున్నాయి. 69 శాఖల్లో పుస్తకసంపదపెరిగి కేంద్రాలున్నాయి.జిల్లా మొత్తంమీద 40వేలమంది సభ్యులు ఉన్నారు. వీరికి మాత్రమే పుస్తకాలు ఇంటికితీసుకెళ్లే అవకాశముంటుంది.

జిల్లా మొత్తంమీద 207 మంది సిబ్బందిఉన్నారు. 43గ్రామీణ గ్రంథాలయాలలో పనిచేసే ఉద్యోగులకు కేవలం 80 రూపాలు గౌరవవేతనం లభిస్తుంది. జిల్లా అంతటికి 50 లక్షలు మొత్తం బడ్జెట్ కేటాయిస్తారు. రోల్ సెస్ ద్వారా 14 లక్షలు లభిస్తుండగా, మరికొంత ప్రభుత్వం నుండి గ్రాంటు లభిస్తుంది.

జిల్లాలో అన్నిశాఖల్లో కలిపి పుస్తకాలు 7 లక్షల 4 వేలగ్రంథాలుండగా సంవత్సరానికి 5 లక్షల 7 వేల పుస్తకాలు ఇళ్ళకువెళ్ళి వస్తుంటాయి. 25 లక్షల మంది గ్రంథాలయానికి వస్తున్నట్లు రికార్డు తెల్పుతున్నది. కాగా 8 లక్షల 18 వేలమంది చదివికాశాలలో చదువుకొని వెళుతుంటారు.

జిల్లాలో సొంత భవనాలు 61 ఉండగా, అద్దెలేని భవనాలు 54. అద్దె చెల్లించే భవనాలు 18 ఉన్నాయి. జిల్లా గ్రంథాలయంకు 20లక్షలతో కూడిన విశాల భవనమున్నది.



సొంత భవనాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, తొలుత కోనూరు, అమరావతి, తెనాలిలో సొంత భవనాలకు ప్రతిపాదనలు పంపామని శ్రీ హరిరావు తెల్పారు.

గుంటూరులో సంచారక శకటం ఒకటి ఉండగా తెనాలి, నర్సారావుపేటలో రెండు ఇళ్ళవెంట తిరుగుతుంటాయి. కనీసం మున్సిపాల్టీ ప్రాంతాల్లో నైనా సంచార గ్రంథాలయాలు ఏర్పరచవలసిన అవశ్యకత ఉంది.

తమ గ్రంథాలయ శాఖల్లో తరచుగా సమావేశాలు సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ దినోత్సవాలు నవంబరులో "గ్రంథాలయ వారోత్సవాలు" నిర్వహిస్తుంటామని శ్రీ శ్రీహరిరావు తెల్పారు.

పూర్వకాలంలో పెద్ద ఎత్తున సాగిన గ్రంథాలయోద్యమం నేడు క్షీణించిన దనే చెప్పాలి. పట్టించుకొనే నాథుడే లేడు. గ్రామాల్లో వైరం వీడియో సెంటర్లు, అద్దె పుస్తకాం షాపులు వెలువడటం దీనికి కొంత కారణమని చెప్పాలి.

కొన్ని శాఖల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం వలన పుస్తకాలు గల్లంతు కావడం, లేదా పాడైపోవటం జరుగుతున్నాయి. మరికొన్ని చోట్ల దొంగతనాలు వలన అరుదైన పుస్తకాలు మాయమవుతున్నాయి. కొన్ని చోట్ల గ్రంథాలయ భవనాలకు భద్రత లేదని చెప్పాలి.

కాగా ప్రతి మూడేళ్లకు కొత్తస్టాక్ వెరిఫికేషన్ చేస్తామని, పోయిన పుస్తకాలకు ఇన్‌చార్జి నుండి నష్టం వసూలు చేస్తామని ఆయన అన్నారు.

ఉద్యోగుల దుస్థితి

ఇలా ఉండగా గ్రంథాలయ ఉద్యోగులు అటు ఎస్. జి. వోల క్రిందకు రాదు. ఇటు స్థానిక సంస్థల క్రిందకు రాదు, ప్రభుత్వం విడుదలచేసే జీవోలు అమలు చేయటలేదు. కనీసం వారికి పి.ఎఫ్. సౌకర్యం గూడ లేకుంటే ఆశ్చర్యకరము. ప్రభుత్వ సర్వీసులోకి తీసుకొంటామని ప్రభుత్వం ఇటీవలే సూత్రప్రాయంగా అంగీకరించింది.

— నిమ్మరాజు చలపతిరావు

ఆదోని ఆర్టీసి డిపో మేనేజరుపై చేసిన ఆరోపణలఖండన

ఆదోని,మే 23: ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగు సెక్రటరీ శ్రీ యస్. షేక్షావలీ తనపైచేసిన ఆరోపణంన్ని నిరాధారాలని. తాను అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, పాల్పడినట్లు రుజువుచేస్తే తన పదవికి రాజీనామాచేస్తానని ఆదోని లక్ష్మీ డిపో మేనేజర్ శ్రీ సయ్యద్ గఫూర్ ఈనెల 17తేదీ పత్రికలవారితో అన్నారు.శ్రీ షేక్షావలీ డిస్మిస్ కావడిన మాజీ డ్రైవరని, ఆతనికి ఆదోని డిపోతో సంబంధంలేదని అతనితో తాను మాట్లాడవలసినపనిలేదని డిపోలోని అమాయక కార్మికులను రెచ్చగొట్టుతూ, బంద్‌లు, ధర్నాలు నిర్వహిస్తూ డిపోలో అశాంతి వాతావరణం నెలకొల్పుతూ కార్మికుల నుంచి చందాలు వసూలు చేసి జీవనం గడిపేవాడని, ఈనెల 11తేదీ తనపై దౌర్జన్యం చేసినందుకు పోలీసు కంప్లైంటు ఇవ్వడం జరిగిందని, నక్సలైట్లతో సంబంధం వుందని పోలీసు వార్త పచ్చించని, అరెస్టు చేసినందులకు డిపో మేనేజరు తనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డిపోలో అసత్య ప్రచారం చేశాడని, కార్మికులను బెదరించడం బస్సులను ఆపడం,నిబ్బందినికొట్టిందడం డిపోమేనేజరును కొట్టిస్తానని డ్రైవర్ల దగ్గర డబ్బు 25 నుండి డబ్బు 50 వరకు వసూలు చేసిన దొంగలాడు ఉన్నట్లు ఆయన అన్నారు.

నిబ్బందితో తన ఇంటి పనులు చేయించుకోవడం లేదని, బదిలీ అయిన నిబ్బంది రిలీవర్లు రానందున రిలీవ్ చేయడం జరగలేదని డిపోమేనేజరు తెలిపారు. ప్రయాణీకులు నుండి ఎక్కువ చార్జి వసూలు చేయడం లేదని డిపోలో 25 పైసం ఫ్లాటులు 70 పైసాన్నట్లు ఆయన చెప్పారు. డిపో నుండి సామాన్లు ఏవీ దొంగతనం జరగలేదని, పోలీసు స్టేషన్ నుండి సామాన్లు తీసుకొనిరావడం ప్రశ్నేలేదని అన్నారు. దొంగతనం జరిగినట్లు డిపో సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదుకాని, పోలీసులు యస్.బి.ఆర్. పేర్కొనడం జరుగలేదన్నారు. ఈ ఆరోపణ పోలీసులను, డిపో సెక్యూరిటీ ఆఫీసరులను, డిపో మేనేజరును బ్లాక్‌మైల్ చేయడమేనని,కార్మికులను అనవసరమైన కేసుల్లో ఇరికించి వారి మనోధైర్యాన్ని దెబ్బకొట్టడానికి చేసిన ఎత్తుగడయని ఆయన అన్నారు.

"ఆల్ కాంట్రాక్ట్" బస్సులు వారితో తానెన్నడూ లాబాయి పడలేదని, జీవనం తన స్వంత పనులు గాని, భార్యతో డ్రైవింగు నేర్పుటకు గాని, ఫిర్యాదు, పనిమాలకు తీసికొని పోలేదని, అలా రుజువుచేస్తే తాను రాజీనామా చేస్తానని, అలా కాకపోతే షేక్షావలీ ఆత్మహత్య చేసుకొంటాడాయని డిపో మేనేజరు అడిగాడు. డ్రైవరు లాగి బస్సు నడిపియాక్సిడెంటు చేస్తే అతన్ని సస్పెండ్ చేయడం జరిగిందని, మరొక కండక్టరు డ్యూటీ చేయ నిరాకరించినందులకు సస్పెండ్‌చేసి ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగింది. అయితే ఈ రెండు విషయాలలో తప్పుచేసిన వారిని డ్యూటీలోకి తీసుకొమ్మని తనను బెదిరించినట్లు, తనపై అమాయిత్యం జరుపుటకు షేక్షావలీ ప్రయత్నించాడని, గతంలో కూడా డిపో మేనేజర్లను ఈ విధంగా బెదిరించే వాడని డిపో మేనేజరు అన్నారు.

తాను 15 సంవత్సరాలు ఏ విధమైన మచ్చలేక సర్వీస్ చేశానని, తానువచ్చిన తర్వాత డిపో అభివృద్ధికి తోడ్పడినానని, ప్రస్తుతం 66 బస్సులు నడపడమేగాక, కొత్త సర్వీసులు కూడ ప్రవేశపెట్టినట్లు, బ్లాక్‌మైల్ చేసే ప్రవృత్తి కలవ్యక్తిని చేయబడ్డ-డ్రైవర్ - ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగు సెక్రటరీ అని చెప్పుకొంటున్న శ్రీ షేక్షావలీ అరోపణలన్ని నిరాధారమని, దమ్ముంటే రుజువు చేయాలని డిపోమేనేజరు శ్రీ సయ్యద్ గఫూర్ సవాల్ చేశారు. (కం)

ఐ.ఆర్.డి.పి. క్రింద లబ్ధిదారుల ఎంపిక

ఆదోని, మే 23: ఈ ఆర్థిక సంవత్సరంలో సమగ్ర గ్రామీణాభివృద్ధిపథకం క్రింద కర్నూలుజిల్లా ఆలూరుమండల ప్రజాపరిషత్తులో 4గ్రామాలు ఎంపికచేసి 157మంది లబ్ధిదారులను గుర్తించినట్లు ఆలూరు యం.డి.వో.ఇన్‌చార్జి శ్రీ యస్. వీరన్న చెప్పారు. ఆంగిస్‌కల్లుగ్రామంలో 16. కరిడిగ

భారత ప్రభుత్వము

కార్మిక మంత్రిత్వ శాఖ

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ & ట్రయినింగ్
అడ్వాన్సుడ్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్

ప్రవేశ ప్రకటన

ఈ ఇనిస్టిట్యూట్ తన AVTS (పాతెక్టు క్రింద పరిశ్రమలలో పని చేసే సిబ్బందికి వారి నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకై (Skill upgradation in) 1988 మే నుండి 1989 మార్చి వరకు వుండే ఈ దిగువ తెల్పిన స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది.

S.No.	Name of the Course	Period
1.	ADWANCED WELDING	
1.1.	Industrial High Pressure Pipe Welding of Seamless Steel Pipes by Manual Metal Arc (MMAW)	06.06.88 to 01.07.88 07.11.88 to 02.12.88 13.02.89 to 10.03.89
1.2	Metal Arc Gas Shielded Welding of low carbon Steel (MAGS/MIG/C02)	11.07.88 to 22.07.88 26.09.88 to 07.10.88 16.01.89 to 27.01.89
1.3	Industrial High Pressure Pipe Welding of Seamless Steel Pipes by Oxy-acetylene (OAW)	01.08 88 to 26.08.88
1.4	Tungsten Arc Gas Shielded Welding of Low Carbon, Low alloy and Stainless Steel (TAGS/TIG)	12.12.88 to 23.12.88 13.03.89 to 24.03-89
1.5	Tungsten arc gas Shielded Welding of almunium and Plasmacutting(TAGS/TIG)	17.10.88 to 28-10.88 30.01.89 to 10.02.89
1,6.	Submerged arcwelding of low carbon and low alloy steels	05.09.88 to 16.09-88 02.01.89 to 13.01.89 27.03.89 to 07.04.89
2.0	ELECTRICAL MAINTENANCE	
2.1.	A.C.&D.C. Electric Motors and Controls	18.07.88 to 26.08.88 24.11.88 to 22.12.89 30.01 89 to 10.03.89
2.2.	Introduction to Industrial Electronics & Logic Circuits	05.09.88 to 14.10.88 12.12.88 to 20.01.89
3.0	HEAT ENGINES	
3 1	Maintenance and Repairs	04.07,88 to 12.08.88
3.2.	Maintenance&Repatrs of Compression Ignition (Diesal) Engine Stage-1	12.12.88 to 20.01.89
3,3	Overhauling & Testing of fuel Injection Equipment	1 .10.88 to 02.12.88 30.01.89 to 24.03.89
3.4	Overhauling & Testing of two/three wheelers (Motor cycles; ScootersandMopeds)	22.08.88 to 30.09.88
4.0	INDUCTION TO ENGINEERING TECHNOLOGY (PRODUCTION TECHNOLOGY)	
4.1	Induction to Engineering Technology	29.08.88 to 07.10.88 16.01.89 to 24.02.89
4.2	Limits & Fits	17.10.88 to 21.10.88
4.3	Roading of Engineering Drawings for Industrial Workers	07.11.88. to 02.12.88 12.12.88 to 06.01.89 06.03.89 to 31.03.89
5.0	INDUSTIAL HYDRAULICS & PNEUMATICS	
5.1	Industrial Hydrauiic &-Pneumatic Contcls	20.06.88 to 15.07.88 08.08.88 to 02.09.88 03.10.88 to 28.10.88 14.11.88 to 02.12.88 16.01.89 to 10.02.89 06.03.89 to 31.03.89
5.2	Electric Mechanical System	25.07.88 to 29.07.88 31.10.88 to 04.11.88 20.02.89 to 06.01.89
6.0	MACHINE TOOL MAINTENANCE	
6.1	Preventive Maintenance of Machine Tools	12.09.88 to 23.09.88 26.12.88 to 06.01.89
7.0	METROLOGY AND ENGINEERING INSPECTION	
7.1	Metrology and Engineering Inspection	06.06.88 to 15.07.88 18.07.88 to 26.08.88 05.09.88 to 14.10.88 24.10.88 to 02.12.88 06.02.89 to 17.03.89 27,03.89 to 05.05.89

ప్రవేశమునకు అర్హతలు : క్రాఫ్ట్సుమన్‌షిప్/అప్రెంటిస్‌షిప్‌శ్రేడ్/ఫీల్డ్‌నందు సర్టిఫికెట్లతోపాటు 3 ఏండ్ల పారిశ్రామికనుభవం లేదా ఇంజనీరింగ్‌నందు డిప్లమాతోపాటు ఒక సం॥ పారిశ్రామికానుభవం గల్గివుండాలి. అయినప్పటికి పరిశ్రమచే నిరూపి (ప్రతిపాదించబడిన అనుభవంగల అభ్యర్థుల విషయంలో అర్హతలు సడలింపబడగలవు.

సాధారణ సమాచారం : ట్యూషన్ ఫీజు : (1) ప్రైవేటు అభ్యర్థులకు నెలకు రు. 30/- లేదా అందులో కొంతభాగం.

ii) దిన్న తరహా పరిశ్రమలచే ప్రతిపాదింపబడినవారికి నెలకు రు. 30/- లేదా అందులో కొంత భాగం,

iii) భారీ మరియు మధ్య తరహా పరిశ్రమలచే (ప్రభుత్వం ప్రైవేటు) ప్రతిపాదింపబడిన వారికి నెలకు రు. 100/- లేదా అందులో కొంతభాగం.

iv) ప్రభుత్వ శాఖలచే ప్రతిపాదింపబడిన వారికి - ఫీజు లేదు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విదేశ ట్రయినీలకు ప్రొఫిషియన్సీ సర్టిఫికెట్లు ఇవ్వబడుతాయి.

రిజిస్ట్రేషన్ : పైన తెల్పిన కోర్సులకు రిజిస్ట్రేషన్ మొదట వచ్చిన వారికి మొదట ఇవ్వబడు పద్ధతిపై జరుగును. ఈ క్రింది వివరాలు ఇస్తు అభ్యర్థనను డైరెక్టర్ అడ్వాన్సుడ్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ వారికి పంపుకోవచ్చును.

1) Name
2) Date of Birth
3) Address
4) Educational qualification
5) Industrial Vocational Trg:/ Apprenticeship/Tech, Qualifications.
6) Experience
7) Title of the course in which admission is sought
8) Period of the Course
from.....to.....

Signature with date

హాస్టల్ వసతి : ఇనిస్టిట్యూట్‌లో హాస్టల్ వసతి సౌకర్యం గలదు.

గమనిక : ఏ కారణము తెలుపకుండానే లేదా ఎట్టి నోటీసు లేకుండగను ఏ శిక్షణా కార్యక్రమాన్నైన రద్దు చేయుటకు లేదా నడపించుటకు ఈ ఇన్‌స్టిట్యూట్ యొక్క డైరెక్టరుకు అధికారం గలదు.

davp 590 (26) 88

తెలి కం సివిల్ డివిజన్
విజయవాడ
టెండరు కోరుతూ ప్రకటన

నర్సాపూరు వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనమును అత్యవసరముగా నిర్మించి నిర్మించు పనికి ఏ అండ్ టి సివిల్ విభాగము, సెంట్రల్ నిర్మాణ్యశాఖ, నిర్మాణ్యశాఖ మరియు రైల్వేలలో అర్హత గల కంట్రాక్టర్లనుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టెలి కం సివిల్ డివిజను, విజయవాడ-10 వారిచే బిడ్ రేటు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు పారములు ఇ టి వలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్, పై తెలిపిన డిపార్టుమెంట్‌లో అమోదిత కంట్రాక్టర్లుగా నమోదైన దరఖాస్తులు దాఖలు పర్చి పై కార్యాలయము నుండి పొందవచ్చును. నాన్ సి పి డబ్ల్యుడి కంట్రాక్టర్లు భవనము పనులు సంతృప్తికరంగా నిర్వహించినట్లు తగు అధికారుల నుండి పొందిన డాక్యుమెంటరి రుజువులు దాఖలు పర్చినపుడు మాత్రమే వారికి టెండర్లు ఖరీ చేయబడును.

అంచనా విలువ రు. 172283/-లు ధరావతుసొమ్ము డిపాజిట్ రు.4307/- టెండరు డాక్యుమెంట్ వెల రు.104/- టెండర్లు విక్రయించు అఖరు తేది 6-6-88 సాయంత్రం 3-00 గం. వరకు. టెండర్లు 7-6-88 సా. 3-00 గంటల వరకు స్వీకరించి అదే రోజు సా. 3-30 గంటలకు తెరవబడును. పని పూర్తి చేయవలసిన కాలము 6 (ఆరు) మాసములు మాత్రమే.

భోజనం పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 23 : మహానాడులోని క్యాంటీన్‌లో భోజనం ధర ఆదివారం మధ్యాహ్నం రు. 10లుగా ప్రకటింపబడటంలో దాదాపుమంది అంతరజ్ఞులు పెట్టి తినలేక నీతానగరం, తాడేపల్లి వైపువెళ్ళి చిన్న హోటళ్ళలో తమ భోజనం పూర్తిచేసుకోవలసి వచ్చింది.

మహానాడులోపం, చుట్టు ప్రక్కల తినుబండారాలు, ముఖ్యంగా కేరళ పానీయాలు, విపరీతంగా అమ్ముడు పోయన్నాయి.

ఆదివారం ఉదయం హాజరయినవారి సంఖ్య చాలా తక్కువగా ఉన్నా, సాయంత్రంమాత్రం కోటప్పకొండ తిరునాళ్ళలాగా కన్పించింది.

ఎండ వేడిమి అధికంగా వుండటంతో మాంసం, కోళ్ళ అభివృద్ధి సంస్థవారి స్టాలులో 50 కోళ్ళు ఎగిరిపోయాయి. తదనంతరం వాటికి దుల్లగారి వచ్చే ఏర్పాటు చేశాడు.

మహానాడు ప్రాంగణం వుండినుండి గారితీప్రదేశం ఎదుర్కొనవలసి వస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ రామారావు శనివారం రాత్రి మహానాడు ప్రాంగణం చేరేసరికి పెద్దగాలి వీచి, సద్దుకొంది. ఆదివారం మధ్యాహ్నం మళ్ళీ పెద్దగాలివీచి, కానీవు అక్కడివారిని కంగారు పెట్టింది.

రామారావు మనో విశ్లేషణం పేరిట వ్రాయబడ్డ పుస్తకాలను మహానాడులో అమ్మకూడదని పార్టీవారు చేశారో, పోలీసులు చేసారో తెలియకున్నా వాటిని అమ్మకుండా నిరోధించినట్లు తెలిసింది.

కోదండ రామయ్యనే వికలాంగుడు తనకు ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంతో మహానాడుప్రాంగణంలో ఆదివారం ఉదయం నిరాహార దీక్ష ప్రారంభించాడు. అతనిని పోలీసులు పట్టుకొనిపోయారు. అతను వ్రాసుకొన్న బోర్డు మాత్రం అక్కడ అందరు గుర్తుగా వుండిపోయింది.

మహానాడు ప్రాంగణంలోనికి పాత్రికేయుల వాహనం వెళ్ళనివ్వలేదు. ఐ.యు.టి పెట్టుకుని నడవలేకపోయినని ఓ కానిస్టేబుల్ అడ్డగించాడు. కాదు పాస్ వుందని చెప్పినా వినకుండా, ఆంధ్రదాబు నాయుడు, డా. వెంకటేశ్వరరావుగార్ల వాహనాలు తప్ప వేరేవాటిని వంపవద్దని పై అధికారుల ఆదేశించినట్లు ఆ కానిస్టేబుల్ సమాధానమిచ్చాడు.

మధ్యాహ్నం మహానాడులో భోజనం దొరకక ఓ మంత్రిగారు విజయవాడలోని తన కార్యాలయానికి ఫోన్‌చేసి క్యారియర్ తెప్పించుకొని, ఆకలి తీర్చుకోవలసి వచ్చింది.

టెలికమ్యూనికేషన్లువారు తమకు మంచినీళ్ళు ఇచ్చేదిక్కులేకుండా పోయిందని వాపోయారు, అనేక సభల్లో సదుపాయంకోసం తమవిభాగాలు పెట్టామని, ఎప్పుడూ ఇలాబాధపడలేదని ఓ ఉద్యోగి వ్యాఖ్యానించాడు.

శాతవాహనపురం బస్‌స్టాండ్

శాతవాహనపురం వద్ద ఏర్పాటైన శాశ్వతిక బస్‌స్టాండ్‌ను ఆర్.టి.సి. అధ్యక్షులు శ్రీ ఆరేటి కోటయ్య ప్రారంభోత్సవం చేసారు. రీజనల్ మేనేజరు శ్రీ అయ్యన్న స్వాగతం పలికారు. సంస్థ శాతవాహన ప్రాంతం అధ్యక్షులు శ్రీ కె. విద్యాధరరావు అధ్యక్షతవహించారు. డివిజనల్ మేనేజరు శ్రీ లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేసారు.

వైద్యశాలలు

ఆరోగ్యశాస్త్రాల విశ్వవిద్యాలయం, గుడివాడ ప్రభుత్వ హోమియోకళాశాలలు మహానాడు ప్రాంగణంలో ఫ్రీస్పెన్సరీలను ఏర్పాటుచేసాయి.

బస్సురేట్లు పెంచారు

మంగళగిరి, మే 23 : మహానాడు సందర్భంగా ఆర్టీసీవారుబస్‌రేట్లను పెంచడం పట్ల అనేకమంత్రివర్యులకు తమ అసంతృప్తిని తెలియచ్చినారు.

మంగళగిరి నుండి, విజయవాడ నుండి శాతవాహనాపురంకు ఏర్పాటుచేసి బస్‌లు శాతవాహనాపురం రాకుండానే నీతానగరం వద్ద ప్రయాణీకులను దించి రేట్లు మాత్రం అధికంగా వసూలు చేస్తున్నారు. మంగళగిరి నుండి నీతానగరం రూపాయి పది పైసలుకాగా మహానాడు సందర్భంగా రూపాయి నంభై పైసలు వసూలు చేస్తున్నారు.

మహానాడులో పత్రికా ప్రతినిధులకు కేటాయించిన విభాగంలో పత్రికా విలేఖర్లకన్నా పబ్బతొక్కాలు దరించిన తెలుగుదేశం కార్యకర్తలు ఉండటంలో అసలు అది పత్రికా విభాగమా లేక పబ్బ తొక్కాల విభాగమా అన్నట్లుగా ఉన్నది.

తెలుగుదేశం కార్యకర్తలు అక్కడే మీటింగ్ పెట్టడంలో విలేఖర్లకు కొంత ఇబ్బందిగా కనిపించింది.

ఏజెంట్లు కావలెను

పట్టింగులు,సూటింగులు,చీరెలు,దాబాలు సాక్సులు మరియు దుప్పట్లకు ఆకర్షణీయమైన కమీషన్‌పై అర్హులు నేకరించు ఏజెంట్లు కావలెను. బ్రాంచీలు.
Preet Textiles (Regd), P.B. No.130, Ludhiana-141008

ప్రకటన

రాష్ట్ర రెజిస్ట్రార్ వారు నిర్వహించు ట్రాయినింగ్ పాంకేళ పరీక్షకు తెలంగలో POSTAL ద్వారా డిసెంబరు. 7th నుండి Degree వరకు PASS లేదా FAIL అయిన స్త్రీ, పురుషుల అప్లికేషన్ వివరములకు రూ.5/-M.O. Principal, S.V.T.A.T.College, P. B. No. 30, Chilakaluripet

---

బ్రాహ్మణపరుడు కావలెను

వయస్సు 33to38 వరకువయస్సు, ప్రభుత్వ ఉద్యోగం లేదా ఇతరత్రా స్థిరమైన సంస్థ ఉద్యోగము ఉండవలెను. మొదటి లేదా రెండవవివాహమైనదిగాని, ఒక సంతానమున్నను ఫరవాలేదు. వధువుకు 2వ వివాహం.లాండిమ్యారేజ్ పిల్లలు లేదు అర్హులు. బాలా 1, 2 లేదులో సంప్రదించగలరు. T.M.Rao, Dr. No. 23-35-42, SeshagiriRao Street,Opp:NehruStatue,Lakshmi Nagar, Vijayawada-11.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో "దృష్టిలోపంలో వికలాంగత ప్రాథమిక స్థాయి పాఠశాలలు కలిగియున్న ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ"లో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ కోర్సు ట్రయినింగ్ సెంటర్ ఫర్ టీచర్స్ ఆఫ్ వికలాంగ్‌యాండ్, హైదరాబాద్ నందు నిర్వహింపబడును. (ఇది N.I.V.H.). Dehradun మరియు డైరెక్టరేట్ ఫర్ దివ్యాంగ్ ఆఫ్ హాండీ కాప్డు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌చే సంయుక్తంగా నిర్వహింపబడుచున్నది.

అర్హతలు : ఇంటర్మీడియేట్ లేదా సమానమైనది. మొత్తంపై కనీసం 50 శాతము మార్కులతో పాసైవుండాలి.

2) ప్రత్యేక/తప్పనిసరి అర్హతలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన టీచర్స్ ట్రయినింగ్ సర్టిఫికేట్, మొత్తంపై 50 శాతము మార్కులతో.

3) వయస్సు : ఈ నోటిఫికేషన్ తేదీ నాటికి 30 ఏండ్ల కంటే మించరాదు. షె.కు, షె.తె. మరియు వికలాంగులవిషయంలో మామూలుగా వర్తించే సడలింపు ఉండును.

4) సీట్ల సంఖ్య : (పుమాడు 20)

1) ఈ క్రింది విధముగా భర్తీచేయబడును.

i) అర్హత కలిగియుండి ప్రస్తుతం సర్వీసునందున్న ఉపాధ్యాయులై వుండి తమ యజమానిచే తగిన అధికారిద్వారా ప్రతిపాదింపబడిన వారికిని సీట్లు రిజర్వు చేయబడినాయి. (వీరి విషయంలో వయోపరిమితి పట్టింపు ఉండదు.

ii) దృష్టిలోపంలో వికలాంగులైవున్న వ్యక్తులకు (క్రొత్తగా చేరేవారికి) కాంపిటేటివ్ వ్రాత పరీక్షద్వారా అందులో పొందే మెరిట్ ఆధారముగా 5 సీట్లు రిజర్వు చేయబడినాయి.

iii) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నిర్దేశింపబడివున్న రిజర్వేషన్ నిబంధన ఆధారంగా మరియు అడ్మినిస్ట్రేషన్‌చే నిర్వహింపబడు కాంపిటేటివ్ వ్రాతపరీక్ష ఆధారంగా క్రొత్తవారికి 10సీట్లు రిజర్వుచేయబడినాయి.

గమనిక : క్రొత్తగాచేరే అభ్యర్థులందరూ ఏదేని విద్యా సంస్థచే గాని లేదా దృష్టిలోపంతో వికలాంగులైవున్న పిల్లల విద్యవల్ల అనర్హత కలిగియుండి అందుకై సంస్థలు నిర్వహిస్తున్నట్లు తగిన అధికారిచేగాని ప్రతిపాదింపబడాలి.

5) కోర్సుయొక్క బోధనా మీడియం : తెలుగు

6) స్టయిపండ్ : ట్రయినీలకు నెలకు అన్నివేళ రూ. 300/-లు వంతున స్టయిపండ్ ఇవ్వబడును.

i) శిక్షణా కాలంలో భోజన నివాస వసతులకు విడిగా ఏ విధమైన బార్సీలు ఇవ్వబడవు. ట్రయినీల భోజన, నివాస వసతుల విషయంలో ఈ అడ్మినిస్ట్రేషన్ ఎటువంటి బాధ్యత వహించదు.

7) వ్రాత పరీక్షలు వగైరాలు హాజరయ్యేందుకుగాని లేదా కోర్సులో చేరేందుకుగాని వచ్చే అభ్యర్థులకు, ఏ విధమైన టి.ఎ లేదా డి.ఎ చెల్లింపబడవు.

అనర్హులు అభ్యర్థులు పైన నాలుగవ పేరాలో తెలియపర్చిన విధంగా తమ దరఖాస్తులను సాదా కాగితంపై అందులో తమ బయోడేటా, ప్రస్తుతపు మరియు కార్యత చిరునామా, పుట్టిన తేదీ తెలియపడుతూ, పెట్టి మెనియల్స్ యొక్క అటెస్టెడ్ కాపీలు మరియు ఇటీవం తీయించుకున్న పాస్ పోర్టు సైజ్ల కాపీలు, అభ్యర్థి వికలాంగత విషయంలో తగిన అధికారిచే జారీ చేయబడిన సర్టిఫికేట్స్ ఆఫ్ హ్యాండీకాప్డ్ యొక్క కాపీలు జతపర్చి పడు దరఖాస్తులు డైరెక్టర్ ఫర్ దివ్యాంగ్ ఆఫ్ హాండీకాప్డ్ H.No. 11-4-634, పెంకట రమణ అపార్ట్‌మెంట్స్, పి.సి.గార్డ్సు, హైదరాబాద్-500004నకు 5-6-1988 నాడు లేదా అంతకు ముందుగా చేరవట్లు పంపవలెను.

దరఖాస్తులు రు తేదీ నిదన చేరిన లేదా అసంపూర్తిగా ఉండి అవసరమైన సర్టిఫికేట్లు లేకున్న అవి పరిగణింపబడవు. మరియు రు ఇదు యందో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఏ విధమైన నిపాదు చేయుంచుకొన్నను అవి అనర్హతగా పరిగణింపబడును.

(సం) డైరెక్టర్

తెలుగు సమాచారం : Ro.No. 955/Ad.I/C2/88

రాయలసీమ పాసెంజర్ & గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్సు లిమిటెడ్.

రిజిష్టర్డు ఆఫీసు :
14/18. మేలాపురంరోడ్, హిందూపూర్, ఆంధ్రప్రదేశ్.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :
"ఇండియా హౌస్", 6/269, తియ్యచ్చిరోడ్, కోయంబత్తూరు-641018

ఫిక్సెడ్ డిపాజిట్లు స్వీకరణ / పునరుద్ధరణ

ఫిక్సెడ్ డిపాజిటు పథకము

అంగీకరించు కనీస మొత్తం రు. 1000/-
(అదనంగా నిబంధి సంచి రు. 100/- లో హెచ్చింపబడు మొత్తం. ఇతరమునుండి రు. 500/- లో హెచ్చింపబడు మొత్తం)

కాల పరిమితి	వడ్డీ రేటు
1 సంవత్సరం ... ... 2 సంవత్సరములు ... ... 3 సంవత్సరములు ... —	14%

(వడ్డీ త్రైమాసికంగా చెల్లింపబడును)

కంపెనీవారి పిక్షిత దరఖాస్తు ఫారములో ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారము, నియమ నిబంధనలు పొందుపర్చబడినవి. ఇవి కంపెనీ రిజిష్టర్డు ఆఫీసు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో లభ్యం కాగలవు.

1975 కంపెనీ నిబంధనలు (డిపాజిట్లు ఆమోదం విషయంలో) 1978 సవరణ నిబంధనలు (డిపాజిట్లు ఆమోదించు విషయంలో) ననుసరించి పై కంపెనీయొక్క వివరాలు :

(ఎ) కంపెనీ పేరు : రాయలసీమ పాసెంజర్ అండ్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్సు లిమిటెడ్
(బి) స్థాపించిన తేది : 13-03-1947
(సి) కంపెనీచే గాని, కంపెనీ అనుబంధ సంస్థచేగాని నిర్వహిస్తున్న వ్యాపార స్వభావం,రాష్ట్రాంతరాలలోపల మరియు అనుబంధ కంపెనీ :
(i) కంపెనీకి ప్రమోటీలను చేరవేసే స్వంత వాహనాలు కలిగియున్నది. వీనిని అందుకు వినియోగించడం జరుగుతున్నది.
(ii) ట్రాన్సిషింగ్ యూనిట్-(సూలుస్ట్రాన్సిషింగ్ చేస్తుంది) మోటారు క్రెడిట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ "ఇండియా హౌస్" తియ్యచ్చిరోడ్, కోయంబత్తూరు-641018. (కంపెనీ హైర్ పర్చేస్ వ్యాపారం చేస్తుంది.)
(డి) మేనేజిమెంటు సంగ్రహ స్వరూపం : బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సంహా, అడ్మినిస్ట్రేషన్, పర్యవేక్షణ క్రింద కంపెనీ నిర్వహింపబడుతున్నది.

(ఇ) డైరెక్టర్ల పేర్లు, వారిఅడ్రసులు, వృత్తులు :

	పేరు	అడ్రసు	వృత్తి
1.	శ్రీ ఎల్. జి. బాలకృష్ణన్	"విజయ్", 8/1, జి డి నాయుడు వీధి, రేసుకోర్సు, కోయంబత్తూరు-641018	పారిశ్రామికవేత్త
2.	శ్రీ ఆర్. సుమంత్	"సరోజం", 8/70. రేసుకోర్సు. కోయంబత్తూరు-641018	పారిశ్రామికవేత్త
3.	శ్రీ పి. బాలసుబ్రమణియన్	23. టి ఎస్టేట్స్, రేసుకోర్సు, కోయంబత్తూరు-641018	వ్యాపారం
4.	శ్రీమతి ఎన్. కళావతి	w/o శ్రీ ఎం. ఆర్. నారాయణస్వామి నాయుడు, మేనేజర్, మెస్సర్స్ సూపర్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్, కిరెర పోస్టు, హిందూపూరు-515211.	గృహిణి
5.	శ్రీ కోన రంగస్వామిరెడ్డి	33. సంతోషనగర్, మెహిదీపట్నం.	ప్రభుత్వఉద్యోగం

గడచిన మూడు సంవత్సరాలలో లాభాలు, డివిడెండ్లు

(ఎఫ్) సంవత్సరాంతం తేది	పన్నుకు ముందు లాభం (రూపాయలలో)	పన్నుకు తర్వాతలాభం (రూపాయలలో)	డివిడెండు ప్రకటించినది (పన్నుకులోబడి)
30-6-1985	(—)344407	(—)344407	లేదు
30-6-1986	1352789	1243625	లేదు
30-6-1987	138238	114910	15%

(హెచ్) ఈ ప్రకటన తేదికి వెనుకటి రెండు ఆడిట్ చేయబడిన కంపెనీ బ్యాలెన్సు షీట్సు ననుసరించి సంగ్రహంగా కంపెనీ ఆర్థిక స్వరూపం

ఆస్తులు	ఇటీవల ఆర్థికసంవత్సరంలో(1986-87) ఆడిట్ కాబడిన ఆకౌంట్సు వివరాలు	2వ కాలంలో చూపిన ఆర్థిక సంవత్సరానికి వెనుకటి సంగ్రహ గణాంకవివరాలు 1985-86
	రూ.	రూ.
చెల్లించిన వాటా ధనం	550000	550000
ప్రీ రిజర్వులు, మిగులు నిధులు	4313276	4189121
సెక్యూర్డు ఋణాలు	3980645	3062488
అన్ సెక్యూర్డు ఋణాలు	824000	851001
ప్రస్తుత అప్పులు, కేటాయింపులు	3072628	976460
మొత్తం:	12740549	9629070

ఆస్తులు	ఇటీవలి ఆర్థికసంవత్సరంలో ఆడిట్‌కాబడిన గణాంకవివరాలు	2వకాలంలోచూపబడిన ఆర్థిక సంవత్సరానికి పూర్వపు సంవత్సరం గణాంకవివరాలు
	రూ.	రూ.
స్థిర ఆస్తులు	7093780	4829682
పెట్టుబడులు	1462190	1509790
ఇటీవలి ఆస్తులు	1085170	1230164
అప్పులు, అడ్వాన్సులు	2373636	1616728
నిలిపి వుంచిన రివెన్యూ ఖర్చు	725765	442106
మొత్తం:	12740549	9629070

కంటింజెంట్ అప్పులు	1986—87	1985—86
1. మూలధనం భాగాలో నిర్వహించవలసిన కంట్రాక్టులలో మిగిలినవాటి అంచనా మొత్తం.కేటాయింపబడనిది	రూ. 162116	రూ. లేదు

		రూ.
	I. డిపాజిట్ల రూపంలో కంపెనీ సేకరించవల్గ మొత్తం	
ఎ)	ప్రజల నుండి, చెల్లించిన వాటా ధనం మరియు ప్రీ రిజర్వులు మొత్తంలో నగదున 25% సొమ్ము	12,15,819
బి)	చెల్లించిన మూలధనం, వాటాదారుల నుండి ప్రీరిజర్వులు నగదు మొత్తంలో 10% లేదా ఏ డైరెక్టరుచేగాని హామీకట్టి యివ్వబడిన డిపాజిటు మొత్తంగాని, గడిచిన ఆర్థిక సంవత్సరం అంటే 30-6-1988 నాటికి వాస్తవంగా నిల్వయున్న డిపాజిట్ల నగదు మొత్తంగాని	4,86,328 8,03,000

II. ఈ ప్రకటన పారాంనెమను దోర్డు ఆమోదించిన రోజికి వున్నటువంటి క్లెయిమ్‌చేయబడని డిపాజిట్లు కాకుండా కంపెనీ తీరవర్రా ఓవర్ డ్యూ డిపాజిట్లు కలిగియుండలేదు.

III) ఇందుమూలంగా ప్రకటిస్తోంది :

i) 1975 కంపెనీ రూల్సు (డిపాజిట్లు అంగీకరించే విషయంలో) దరిమిలా 1978లో సవరించిన కంపెనీ రూల్సు (డిపాజిట్లు అంగీకరించే విషయంలో) ననుసరించి యిందుకుసంబంధించిన నియమావళిని కంపెనీ సంతృప్తి పర్చడం జరిగినది.

ii) ఈ నిబంధనలు పాటించినంత మాత్రాన డిపాజిట్లు తిరిగి చెల్లించే విషయంలో కేంద్ర ప్రభుత్వం హామీ వున్నట్లు భావించరాదు.

iii) కంపెనీ అంగీకరించిన డిపాజిట్లు అన్ సెక్యూరుడుగా వుండి, వీటిని ఇతర అన్ సెక్యూరుడు డబ్బులతో సరిసమానంగా భావించడం జరుగుతుంది.

ఈ ప్రకటన పూర్తిపాఠం, కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్ల పేర్ల వారి పూర్తిఅనుమతితో యివ్వబడుతున్నది. ఈ ప్రకటన పూర్తి పాఠం28.3.1988 తేదీరోజు గల కంపెనీ రిజిస్ట్రేషన్ ననుసరించి బోర్డు అఫ్ డైరెక్టర్ల ఆమోదము పొంది,ఆనవాయితీలోపాటు రాయబడ్డారు. సంతకం చేయుంచబడినది. ఈ ప్రకటన కాపీ ఒకదానిని రిజిస్ట్రార్ అఫ్ కంపెనీస్, హైదరాబాద్‌వారికి రిజిస్ట్రేషన్ నిమిత్తం దాఖలు చేయబడినది.

బై ఆర్డర్ అఫ్ బి బోర్డు,
(సం) ఎల్. జి. బాలకృష్ణన్,
డైరెక్టర్.

హిందూపూరు,
28-3-1988.

మహానాడు దృశ్యాలు

"రామదండు" కవాతును తిలకిస్తున్న శ్రీ ఎన్.టి. రామారావు.

1984 సంవత్సరంనాటి బస్సు మోడల్‌ను ఆర్.టి.సి. స్టాలులో చూడవచ్చు.

కళ్ళా, కాళ్ళాపుల్ బిజీ

(కె. ఎస్. ప్రభాకరరావు)

శాతవాహనపురం (విజయవాడ), మే 23 :

తెలుగుదేశం పార్టీ అరవ మహానాడు సందర్భంగా శాతవాహనపురం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వరంగ సంస్థల స్టాల్స్, సాంస్కృతిక కళోద్ర కార్యక్రమాలు ప్రజలను అమితంగా ఆకర్షిస్తున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ప్రత్యేకంగా నిర్మించిన తెలుగు తులీరం వద్దా, కర్షక పరిషత్ స్టాల్ ముందూ, వ్యవసాయ క్షేత్రం ప్రభుత్వరంగ సంస్థల స్టాల్స్ ముందూ కొట్టారి మొక్కలు నాటాడు.

ఈ ప్రాంగణంలో నిర్మించిన మినీ థియేటర్‌లో కర్షక పరిషత్ స్టాల్ భారీ ఎత్తున ఏర్పాటు చేశాడు.

కర్షక పరిషత్ స్టాల్, ప్రభుత్వ స్టాల్స్ అన్నిటికంటే పెద్దది. దానిని సయనానందకరంగా రూపు దిద్దాడు.

కథానాయకుని కటౌట్లు

అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఏర్పాటు చేసిన స్టాల్ ముందు ఎన్. టి. ఆర్. నటించిన పేదరాసి, పెత్తందార్లు, బందిపోటు, పట్టం, దండశాసనుడు, కొండవీటి దొంగ, కథానాయకుడు, బొబ్బిలి సింహం, కటౌట్లను ఏర్పాటు చేశాడు.

ఎన్. టి. ఆర్, బాలకృష్ణ నటించిన సినిమా వార్ పోస్టర్లను అతికించిన ఎడ్ల బండ్లు పలు ప్రాంతాల నుంచి వచ్చాయి.

"పెట్టుబడులు పెట్టే బాధ్యత ప్రభుత్వానిదే - మిగులు పెంచేబాధ్యత రైతుదే" అనే నినాదాలు రాసిన బోర్డులను కర్షక పరిషత్ స్టాలు ముందు ఉంచారు.

జయింట్‌వీల్, రంగులరాట్నం, మినీట్రైన్‌లను కూడా ప్రజల వినోదం కోసం ఏర్పాటు చేశారు.

కోడిరామమూర్తి వ్యాయామ క్రీడా ప్రాంగణాన్ని కూడా ఏర్పాటు చేశాడు.

శాతవాహనపురం ప్రాంగణం ప్రధాన ప్రవేశద్వారాన్ని నాగార్జున ద్వారంగానూ చివరిద్వారాన్ని ధరణికోట ద్వారంగాను నామకరణం చేశాడు.

ఆర్టీసీ - డక్కన్‌క్వీన్

శాతవాహనపురం ప్రాంగణంలో ఆర్టీసీవారు ముందు ఏర్పాటుచేసిన నిజంకాలంనాటి "డక్కన్‌క్వీన్" మినీబస్సు ప్రజలను అమితంగా ఆకర్షిస్తున్నది.

నిజాం రైల్వేరోడ్డు సంస్థ 1932లో ప్రవేశపెట్టిన ఈ మినీబస్సు లండన్‌కు చెందిన ఆర్విన్ కంపెనీదనీ ఆర్‌టిసి చైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య ఈ ప్రతినిధికి తెలిపాడు.

ఈ మినీబస్సు విజయవాడలోని వర్క్‌షాప్‌లో భద్రపరిచారు. ఇప్పటికీ కూడా ఈ బస్సు కండిషన్‌లో ఉన్నది. ఒక రైల్వేస్టేషన్ నుంచి మరొక స్టేషన్‌కు ప్రయాణీకులను తీసుకెళ్ళడానికి దీనిని వినియోగించే వారని శ్రీ కోటయ్య తెలిపాడు.

ప్రతి నెలా 25 లోగా రేషన్ తీసుకోవాలి

హైదరాబాద్, మే 23 :

రేషను షాపుల్లో ప్రతి నెలా 25వ తారీకు లోపలనే కార్డు హోల్డర్లు తమ రేషన్ తీసుకెళ్లాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని కావున నగరంలోని ప్రజలు ప్రతి నెల 25 లోపలనే తమ సరుకులను తీసుకెళ్ళాలని ఎవయినా సమస్యలుంటే చీఫ్ రేషనింగు అధికారిని సంప్రదించా హైదరాబాద్ సైర్ ప్రెస్‌షాపు డీ కృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వెంకటయ్య సర్కిల్ నెం. 1 అధ్యక్షులు డి. మల్లేశం ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రేషన్‌షాపు యజమానులు ఇటీవల కమిషనర్ యస్. ఇ. యస్. శర్మను కలుసుకొని తమ సమస్యలు వివరించారని జంటనగరాలలోని రేషన్ యజమానులు తమ వ్యాపార లావాదేవీలను ప్రతి నెల అమ్మకాలను సంవత్సర అమ్మకాలను చూపిస్తారని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి అమోదం కూడా తెలిపారని వారు అన్నారు. ఇక ముందు భవిష్యత్‌లో రేషన్‌షాపు డీలర్లు తమ అమ్మకాలను కమర్షియల్ టాక్స్ అధీనంలో నమోదు చేయాలని వారు అన్నారు. ఈ బృందంలో అధ్యక్షులు బాబూ రావు, ఉపాధ్యక్షులు దాషయ్య, వెంకటరామరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్యలు ఉన్నట్లు వారు తెలిపారు.

సత్యసాయి బాలవికాస్ వార్షిక దినోత్సవం

అనంతపురం, మే 23 :

ఉరవకొండలోని శ్రీ సత్యసాయి సేవా సమితి బాలవికాస్ విద్యార్థులు లయిలవల వార్షిక దినోత్సవం నిర్వహించారు.

ఈశ్వరాంబవర్ధంతి సందర్భంగా శ్రీ బాలసాయి కీరా మందిరంలో వేద మంత్రాలతో శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించి ప్రసాదాలు, బట్టలుపంపిణీ చేశారు.

ఇవిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు సత్యసాయి స్టేట్ కోఆర్డినేటరు డా. ఎన్. అంజనయ్య బహుమతులు పంచారు. (వి)

ఇది పొదుపుకాదు బాబూ! మూలిగేనక్కపై తాటిపండు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మే 23 :

పొదుపు పేరుతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితర వర్గాల కనీస సౌకర్యాలను ప్రభుత్వం తుదించటాన్ని కోవడం మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా ఉందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

అనవసర పనులు సమకూర్చుకొని దుబారాను తగ్గించే వరకు చర్యలు తీసుకోవాలి తప్ప ఉన్నవి ఊడగొట్టటం సరికాదని తెలుపుతూ పొదుపు చర్యల పరిశీలనకు ఏర్పడిన మంత్రి వర్గ ఉపసంఘం కన్వీనర్ శ్రీ కె. తానారెడ్డికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వీళ్ళాసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ మాడ్పుదాలకృష్ణమ్మ ఒక మెమోరాండం సమర్పించారు.

ప్రభుత్వం రోజువారీ పరిపాలనా ఖర్చు సామాన్యులపై పెట్టే భారం కంటే అధికంగా ఉందని మధ్యతరగతి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇతోధిక మైన సౌకర్యాలు కల్గించడం ద్వారా ప్రజాళికలు అమలు జరిగి రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందులో వివరించారు.

ఒక పక్కన పొదుపు, పొదుపు అంటూనే గత సంవత్సరం ప్రభుత్వం 60వేలమంది ఉపాధ్యాయులను బదిలీ చేసి టి.వి.లకింద 45కోట్లరూపాయలు పైగా వెచ్చించకొని స్థితిలో ఈ సంవత్సరం మరో 90వేలమందికి పైగా ఉపాధ్యాయులను బదిలీచేసి ఎనిమిది కోట్లు ఖర్చుచేయాలని అనుకుంటున్నదని పేర్కొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 10శాతం ఖర్చుచేయవలసిఉండగా నాలుగు దశాబ్దాలు జరిగిపోయినా ఈనాటివరకు అట్టి కేటాయింపులు జరగలేదని అన్నారు. సామాజిక, ఆర్థిక, శాస్త్ర నిపుణులతో సంప్రదించి ప్రభుత్వం పొదుపుపై నిర్ణయాలు తీసుకోవాలని, విద్యా వ్యవస్థలో చేసే మార్పులపై ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించి చర్చించాలని సూచించాడు.

ఫిషరీస్ సంస్థను రద్దుచేస్తే 600 మందికి నిరుద్యోగం

హైదరాబాద్, మే 23 :

ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ సంస్థను రద్దుచేయుటకు మంత్రిమండల ఉప సంఘం సూచనలు చేసినట్లుగా గతనెల 16, 17, 18 తేదీలుగల దిన పత్రికలలో వచ్చిన వార్తలను ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మికసంఘం తీవ్రంగా ఖండించి, ఈ నిర్ణయం కార్మిక వ్యతిరేక చర్యగాను, మత్స్య కార్మిక సంక్షేమ వ్యతిరేక చర్యగాను వర్ణించింది.

1974 సంవత్సరంలో మత్స్య కార్మిక సంక్షేమ పథకములు మరింత విస్తృతపరచి అనేక కార్యక్రమాలు చేపట్టు ధ్యేయంతో ఈ ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ రూపకల్పన చేయబడింది. అయితే గత 14 సంవత్సరములలోను, 14 మంది మేనేజింగ్ డైరెక్టర్లను మార్చుట వలన ఆదికాయం విధి నిర్వహణలోపం వల్ల, కొన్ని అవినీతికర అక్రమ ఉద్యోగుల పాల్పడటం వల్ల ఈకార్పొరేషన్‌కు నష్టములు వచ్చుటకు అవకాశమున్నది. ఇందుకు ఇందులో పనిచేయుచున్న నిబ్బంది గాని, కార్మికులు గాని బాధ్యులు కాదు. గత నాల్గు సంవత్సరములుగా కొన్ని యూనిట్లు లాభములు సంపాదిస్తున్న విషయం పత్రికా ముఖంగా ప్రకటించబడింది. ఇట్టి పరిస్థితుల్లో ఎట్టి దర్యాప్తు జరిపించకుండా ఆకస్మికంగా కార్పొరేషన్ రద్దు చేయుటవలన సుమారు 600మంది నిబ్బంది, కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర నష్టములకు గురై బజారున పడే పరిస్థితి దాపురిస్తుంది.

అందుచే ఈ రద్దు చర్యను ఉటంకించుకొని కార్పొరేషన్ కేవలం వాణిజ్యసంస్థగా కాకుండా మత్స్య కార్మిక సంక్షేమ కార్పొరేషన్‌గా రూపు దిద్ది సరియైన విధి నిర్వహణాధికారిని నియమించి మత్స్య పారిశ్రామికులకు మరియు నిబ్బందికి న్యాయం చేకూర్చవలసినదిగా కోరుతూ శ్రీ పొన్నమండ రామచంద్రరావు, శ్రీ ఇ. నరసింహ ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వభూముల అక్రమణ

మాదన్నపేట పాతసర్వే నంబరు 28 క్రొత్త సర్వేనెంబరు 174 యస్ 29/1 పాట్టు, వార్డు 17.1లోని సుమారు 10,000 చదరపు గజముల ప్రభుత్వభూమిని కొందరు అక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముతున్నట్లు అనేక ఫిర్యాదులువచ్చినప్పటికి ప్రభుత్వఉద్యోగులు, వారితో లాలూచి పడినందున ఎలాంటి చర్యతీసుకోలేదని హైకోర్టులో ఆప్రాంతం నివాసి రిట్‌దాఖలు చేసియున్నాట. పిటిషన్ అడ్మిట్‌అయినప్పటికి సంబంధిత ప్రభుత్వఉద్యోగులు దురాక్రమణదారులపై ఎలాంటి చర్య తీసుకోకపోగా, వారు ప్రభుత్వ భూమిలో యిండ్లు స్వేచ్ఛగా కట్టుచున్నారని మొహమ్మద్ ఉస్మాన్ తెలుపుతున్నాడు.

తారురోడ్డు వేయండి

హుస్నాబాద్, మే 23 :

మండల కేంద్రమైన హుస్నాబాదు నుండి జిల్లా కేంద్రం కరీంనగర్‌కు తారురోడ్డులేనందున స్థానిక ప్రజలు పలుఇక్కట్లు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డు గతుకులతో నిండి ఉన్నందున తరచు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

హుస్నాబాదు నుండి కరీంనగర్‌కు తారురోడ్డువేయాలని జిల్లాప్రజాపరిషత్ వైస్‌చైర్మన్ స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

యూనివర్సిటీ ఈత కొలను ఏమయింది?

హైదరాబాద్, మే 23 :

ఉస్మానియా యూనివర్సిటీలో నున్న స్విమ్మింగ్‌పూల్‌ను వెంటనే బాగుచేయించాలని క్రాంతి సంగ్రామ పరిషత్ నాయకుడు శ్రీ వై. శంకర్ కోరారు.

1984 సం.లో అనుభవం లేని కోచర్ల కారణంగా ఇర్దరు విద్యార్థులు మరణించారని దానివల్ల అప్పటి నుండి అది మూసబడిందని కాని అనాటి నుండి నేటి వరకు స్విమ్మింగ్ పూల్ బాగుచేయించడానికి రు. 1.50 లక్షలు వాటర్ ప్యూరిఫికేషను మిషన్ తీసుకున్నాడు. మా ఏడాది దానికి బడ్జెట్ మొత్తముప్రతిలెక్కలువ్రాస్తున్నారని కాని వారని దానికి ఉపయోగించడంలేదని అయన ఆరోపించాడు, దీనివల్ల విద్యార్థులు అనేక విధాల నష్టాలకు గురౌతున్నారని అయన అన్నాడు.

ఈ స్విమ్మింగు పూల్‌లో కంటర్‌లు వేయడానికి సుమారు రు. 20 వేలు వైట్లు వేయడానికి రు. 60 వేల లెక్కలు రాసారని దీనిపై ఎంక్వయిరీ జరిపించాలని శ్రీ శంకర్ డిమాండ్ చేశాడు. అంతేగాక స్విమ్మింగు కాంపిటేషన్‌కు మాత్రం వైరలీలను ప్రోత్సహించి అర్హత లేని వారిని తమ స్వంత అభ్యర్థులను పంపుతున్నారని అయన ఆరోపించాడు. దీనిపై యూనివర్సిటీ విద్యార్థులు క్రాంతి సంగ్రామ పరిషత్ నాయకత్వంలో వైస్ చాన్సలర్‌కు మెమొరాండం సమర్పించారని అయినా నేటి వరకు చర్య తీసుకోలేదని వైగా స్విమ్మింగ్ పూల్ తెరవడానికి నీటి సమస్య వుందని అంటున్నారని నగరంలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌కు నీరు సరిపోయింది, కాని ఉస్మానియాలోని దానికే నీరు సరిపోదా అని అయన ప్రశ్నించాడు.

ఉస్మానియాలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కమిటి ప్రతి సంవత్సరము ఏర్పాటు చేస్తున్నారు. కాని అందులో అనుభవం లేని దానిలో సంబంధంలేని వారని నియమిస్తూ ప్రతి సం.ము రద్దు చేస్తున్నారని దీనివల్ల పరిపక్వత విద్యార్థులు తమ సీట్లను కోల్పోతున్నారని అయన అన్నారు. అంతేగాక ప్రతి సం.ము 5 లక్షల ఫిజికల్ ఎడ్యుకేషన్‌వారు ఇస్తున్నారని కాని వారని వైస్ చాన్సలర్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు ఉపయోగించకుండా వేరే పనులకు వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించాడు. వెంటనే వైస్ చాన్సలర్ తగిన చర్యలు తీసుకొని పరీక్షలను చక్కదిద్దాలని చేతన్నలయితే క్రాంతి సంగ్రామ పరిషత్ ఆధ్వర్యములో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని శ్రీ శంకర్ హెచ్చరించాడు.

ఎంఫిల్ ప్రవేశ పరీక్ష

1986-87లో నిర్వహించవలసిన యంఫిల్ ఎంట్రెన్స్ పరీక్షలను నిర్వహించలేదని గత ఏడాది నిర్వహించకుండానే 1988 యంఫిల్ ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహిస్తున్నారని దానిలో 1986-87లో యం.ఏ. పూర్తి చేసిన అభ్యర్థులకే అర్హత కల్పిస్తున్నారని దీనివల్ల ఈ ఏడాది పూర్తిఉత్తీర్ణులయ్యే విద్యార్థులు చాలా నష్టపోయినారని క్రాంతి సంగ్రామ పరిషత్ నాయకుడు శ్రీ వై. శంకర్ ఆరోపించాడు.

ఈ ఏడాది పాసయ్యే విద్యార్థులకు అవకాశం కల్పించక పోవడం వల్ల వారు ఒక ఏడాది విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదముందని అయన తెలిపాడు.

ఈ విషయంపై వైస్ చాన్సలర్‌కు క్రాంతి సంగ్రామ పరిషత్ నాయకులు మెమొరాండం సమర్పించారని కాని ఇంతవరకు దానిని అమలు చేయలేదని ఈ సంవత్సరం నిర్వహించబోయే యంఫిల్ పరీక్షలో యం. ఏ ఫైనల్ విద్యార్థులకు కూడా అవకాశం కల్పించాలని సీట్లను రెట్టింపు చేసి రెండేళ్ళకు ఒకేసారి ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించాలని లేదా ఈ ఏడాది యం. ఏ. పూర్తి చేసే అభ్యర్థులకు వెంటనే యం.ఫిల్ పరీక్షలు నిర్వహించాలని అయన కోరాడు.

గత ఏడాది యల్‌యల్‌బి కు కూడా సీట్లుపెంచి రెండేళ్ల ఏంట్రెన్స్ ఒకేసారి సారి నిర్వహించారని అలాగే ఈసారి యంఫిల్ నిర్వహించాలని శ్రీ శంకర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌కు విజ్ఞప్తి చేశాడు.

నాగేశ్వరరావు నిరాహారదీక్ష

చేతన కార్యదర్శుల పట్ల గంపీదాన సూచకంగా ఎ. ఐ. టి. యు.సి. రాష్ట్రసంఘపు కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు 17వ గవర్నరాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఎమ్మెల్యే శ్రీ పరిటాల రెడ్డి (క) దీక్షకు సంఘీభావం తెలిపాడు. శ్రీ వి. రాజకృష్ణారెడ్డి 16 నుంచి నిరాహారదీక్షసాగిస్తున్నాడు.

రాజధానిలో క్రొత్త నల్లా కనెక్షన్లు

జంటనగరాలలో క్రొత్త 'నల్లా' (నీరుగాలు) కనెక్షన్లపై నిషేధం ఎత్తివేశారు. అర్హతనన్న నిర్ణయించే ఇంటి యజమానులు 1, 2, 3 పెయింటెడ్ నెట్స్ డిపిజిట్ల నంబరుగల ఎగ్జి. ఇంజనీర్లను సంప్రదించాలి.

పరిగి జం.సి.డి.ఎస్ కార్యాలయంలో అక్రమాలు

రంగారెడ్డి జిల్లా పరిగిలో సమీకృత బాల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో లెక్కలు మింగడం జరిగింది. 5981 అదనంగా పుంటరం ఎ. సి.టి వారు కనుగొన్నారు. ప్రాజెక్టు అధికారి, సీడియస్ అసిస్టెంటు కుమ్మక్కయి అంగన్‌వాడి కార్యకర్తలకు 15 శాతం తక్కువగా చెల్లిస్తూ తప్పుడు పత్రాలు రికార్డులు సృష్టిస్తున్నట్లు ఎసిబి దర్యాప్తులో బయటపడింది. 13 కేసు వోచర్లు, 27 న్యూ బిళ్ళలు కనిపించాయి. అప్రూవుపై ముందుగానే అంగన్‌వాడి కార్యకర్తల సంతకాలు తీసుకొంటున్నట్లు విశదమయింది.

బలహీనవర్గాలకు బాంకుల సహాయం

ఉన్నత వర్గాలకు బదులు గుడిసెలలో నివసించే పేదలకు బాంకుల సహాయం అందాలని ఆంధ్రదాంకు చేర్మన్ శ్రీ నాయక్ సూచించాడు. హడు మూల గ్రామాలకు బాంకుల కార్యక్రమాలు సహాయపడాలన్నాడు. జాయింటు వర్కింగు కమిటీ సమావేశంలో అయన ప్రసంగించాడు. పింఛను దారులకు మెడుగైన సౌకర్యాలు, ఖాతాదారులకు సేవలు గురించి వివరించాడు.

జనరల్ మేనేజరు శ్రీ శంకరన్, విజిలెన్స్ అధికారి శ్రీ సింహాడు పాల్గొన్నారు, శ్రీ కేవశంకరం స్వాగతం చెప్పాడు.

ఉన్నత విద్యామండలి చట్టం 20నుంచి అమలు

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చట్టం మే 20వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

నాగార్జున విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీ జి.వి.సి. జగన్నాథ రాజు రాష్ట్ర మండలికి చైర్మన్‌గా నియమించయ్యాడు. చేర్మన్ పదవికి అదనంగా ఒక ప్రముఖ విద్యావేత్తను వైస్-చేర్మన్‌గా నియమించేందుకు చట్టంలో వీలు కల్పించబడింది. ఈ విద్యామండలి మరో నలుగురు ప్రముఖ విద్యావేత్తలను, పరిశ్రమ ప్రతినిధిని, మరో ముగ్గురు ఇతరులు. వీళ్ళలో ఒకరు సాంకేతిక విషయాల వ్యక్తిని కలిగియుంటుంది. విద్య, ఆర్థిక, కార్మిక, ఉపాధికల్పన, సాంకేతిక శాఖల ప్రభుత్వ కార్యదర్శులు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ప్రతినిధి ఇందులో ఎక్స్-అఫీషియో సభ్యులుగా వుంటారు.

విజయవాడ కనకదుర్గ ఆలయ రాజగోపుర నిర్మాణానికి ఈ 21న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు శంకుస్థాపన చేసిన దృశ్యం.

అభిమానులకు శుభవార్త !

నవచలన చిత్ర వారపత్రిక

సినిమారంజని

వచ్చేవారం (25-5-1988) సంచికకు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

నటరత్న డాక్టర్ ఎన్. టి. రామారావు

ప్రత్యేక ముఖచిత్రం !!

మీ కాపీని ముందుగానే రిజర్వు చేసుకోండి !

24 పేజీలు ★ వెల-రెండు రూపాయిలే !

ముత్తా ప్రకటన అబద్ధం

విజయవాడ, మే 23 : రాష్ట్ర పౌర సరఫరాల సహాయ మంత్రి శ్రీ ముత్తా గోపాలకృష్ణ సచివాలయంలో విలేఖరుల సమావేశంలో సబ్సిడీ బియ్యానికి కేంద్రం సహాయం లేదని ప్రకటించారు. దానికి వివరాలు యిస్తూ పది లక్షల టన్నుల బియ్యం మన రాష్ట్రానికి ఇస్తుందనీ, అ పని లక్ష టన్నులకు రవాణా, నిల్వలూ వడ్డీలు వగైరాలకు ఏటికి కోట్లు నష్టం వస్తుందనీ అది మన రాష్ట్రానికి లాభమే నంటూ, ఇది అన్ని రాష్ట్రాలకు యిచ్చే సహాయమేగాని మన రాష్ట్రానికే, సబ్సిడీ బియ్యం ఇవ్వటం లేదని తప్పుడు ప్రకటన చేసారని, ఇది పూర్తిగా అబద్ధమని, ఆంధ్రప్రదేశ్ నాన్ ఫీడింగ్ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

1982 వరకూ కేంద్రం ఆయా రాష్ట్రాల నందుకు బట్టి కడుపు కాటకాల అవసరాలకోసం గోడు మ, తొన్న. బియ్యం, వగైరాలు పోగుచేయటం జరిగేది. కాని 1983 నుండి కె.డి. ప్రభుత్వం 2 రు. కిలో బియ్యం పథకం అమల్లో దెబుతున్నాం గాన దానికి ఇరవై లక్షల టన్నుల బియ్యం యి మ్మ ని కేంద్రాన్ని కోరింది. అప్పటి వరకూ కేంద్రం మన రాష్ట్రంలో 3,4 లక్షల టన్నులే బియ్యం సమకూర్చేది. ఏడో దీరలకు బియ్యం ఇస్తానంటున్నారు గాన, ఆ రాష్ట్రంలో వారే పోగుచేసుకుంటారు నాబట్టి 15 లక్షల టన్నుల బియ్యం కేంద్రం కాకా పోగుచేస్తూ అందులో 10 లక్షల టన్నులు అప్పులన్నీ కామే కరించుకుని మన రాష్ట్రానికి ఇస్తున్నారు. మిగిలిన 5 లక్షల టన్నుల్లోనూ అన్ని రాష్ట్రాలు మాదిరిగానే మనకూ ఇస్తున్నారు. అంటే, సబ్సిడీ బియ్యంకోసమే 10 లక్షల టన్నులూ ఇస్తూ వుంటే ఆ విషయం తెలియకనో, లేక జట్టులూ, ఇళ్ళు, గిరిజనులకిచ్చే బియ్యం వగైరాల్లో ఎన్నో పథకాలకు కేంద్రం యిస్తున్నట్లు ఏమాత్రం బయటికి రానివ్వకుండాను ప్రభుత్వమే ఇవన్నీ అమలు చేస్తుందని ముఖ్యమంత్రిగారు చెప్పకపోతే అబద్ధాలను ముత్తా కూడా అనుకరిస్తున్నారో పాఠకులే వూహించుకోవాలని ఆయన అన్నారు.

ఈ బహిరంగ్ని పనికిమాలిన సబ్సిడీ బియ్యం కోసమే గదా! ఈ రగడ గత 3,4 సంవత్సరాలనుండీ ముఖ్యంగా ఎన్నికలప్రచారాల్లో విపరీతంగా జరుగుతూ వుంది.

1982లో ఎన్ని బియ్యం కేంద్రం సరూరా చేసింది. 83 నుండి 87వరకూ ఎన్ని వసూలు చేసింది. గిరిజనులకిచ్చే కిలో 1.91ల బియ్యం కిలో 2రు వారి కిస్తూ అదీ పేదే యిస్తున్నామంటారే, అందులో ఎన్ని కోట్లు మిగుల్తున్నాయి, జనతా వస్త్రాలకు కేంద్రం యిచ్చే సబ్సిడీ ఎంత. మీరిచ్చేదెంత : అలాగే గ్రామీణాభివృద్ధి పథకాలకూ, స్వయం ఉపాధి పథకాలకూ, గృహ నిర్మాణాలకు వగైరాలకు 1983 నుండి సంవత్సరాలు వారీగా ప్రకటిస్తే అందరి అనుమానాలూ తీరతాయి. ఈ పథకాలన్ని ఏదురోసం నేనే నిర్వహిస్తున్నామని రోజూ రోకటి పాట చెబుతుకూ: మేము యిచ్చే వివరాలు చెప్పకుండా అంతా మేమే చేస్తున్నామంటుంది కె.డి. ప్రభుత్వమని కేంద్ర మంత్రులు అనటం దెబ్బకూ: మీలో మీరొకటి, నీకి వుంటే పై వివరాలు ప్రకటించి కేంద్రాన్ని దుయ్యబట్టండి,నవాలు చేయండి. అంతే గాని తప్పు దోవ పట్టించే బొంగ ప్రకటనల వల్ల లాభం లేదని ముఖ్యమంత్రికి, శ్రీ ముత్తాకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉ. 7-30 ఉదయం ప్రసారాలు
మ. 12.45,4-00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా.6-00 యూత్ మేగజైన్
6-25 వయోజన విద్య
6-45 వ్యవసాయదర్శనం కార్యక్రమం
7-00 స్వరరాగసుధ-సీరియల్
7-30 వార్తలు
7-45 మహిళాకార్యక్రమం
జాతీయ కార్యక్రమాలు
8.40 సమాచార్
9-00 కమ్లకష్ - సీరియల్
9-30 ఇంగ్లీషులో వార్తలు
9-50 జాతీయ సంగీత కార్యక్రమం
10-20 ది లర్డ్ పాక్స్ సీరియల్

కమ్యూనిటీహాలు అపరణలో చెత్తకుండీలు

హైదరాబాదు, మే 23 : మనరాంబాగ్ మున్సిపల్ డివిజన్ గడ్డిఅన్నారంలోని కమ్యూనిటీహాలులోనే చెత్తకుండీలు చేసారని దీనివల్ల ప్రజలంతా అందులోనే చెత్త వేయడంవల్ల కమ్యూనిటీహాలు ప్రక్కన గ్రౌండులో పెంటకుప్పగా మారిపోయిందని సమాసిర్ వ్యాయామశాల అధ్యక్షుడు దాల్ రాజ్ కార్యదర్శి విహార్యాన్ పేర్కొన్నారు.

ఈ కమ్యూనిటీహాలులోనే, కుట్టు మిషన్ కేంద్రం, మహిళామండలి వుందని, అంతేగాక ఈ గ్రౌండ్‌లోని చిన్నపిల్లలు ప్లేగ్రౌండ్‌వుందని దీనివల్ల సాయంత్రం అయిందంటే చిన్నపిల్లలంతా చేరి అటలాడుకుంటారని వారు అన్నారు.

ఈ ప్లేగ్రౌండ్‌లో చెత్తపోశారని మున్సిపల్ అధికార్లకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనంలేదని మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని చెత్తను ఎత్తివేయించి కమ్యూనిటీహాలు పవిత్రం చేయించాలని శ్రీ దాలరాజు, పీకేరయ్యలు విజ్ఞప్తిచేశారు. (కం)

చక్కెర కోటా తగ్గింపు

అనంతపురం, మే 23 : అనంతపురం జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ జైనన్, రేషన్ దుకాణాలపై ఇచ్చే చక్కెర కోటా నుమే నెలనుంచి తగ్గించినట్లు తెలిపారు. (వి)

అధికార్మికవ్యతిరేకబిల్లు

(రాష్ట్ర)

విజయవాడ, మే 23 : కేంద్ర కార్మిక సంఘాలు, పారిశ్రామిక వివాదాల (సవరణ) బిల్లులోని కొన్ని అంశాలను తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తీవ్రంగా వ్యతిరేకించింది.

తెలుగుదేశం అనుబంధసంస్థ, తెలుగునాడు కార్మికసంఘం సదస్సు ఆదివారం జరిగింది.

సమావేశం అనంతరం పార్టీనాయకుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. ఉపేంద్ర వివరాలను తీర్మానాలను పత్రికలకు విడుదల చేశారు.

కేంద్రం ప్రతిపాదించిన బిల్లులోని కొన్నిఅంశాలు కార్మికవర్గ వ్యతిరేకమైనవిగా ఉన్నవని, వాటిని పార్లమెంటులో కూడా గట్టిగా ప్రతిఘటిస్తామని శ్రీ ఉపేంద్ర చెప్పాడు.

పెద్ద పారిశ్రామికసంస్థలకు అనుకూలంగా బిల్లులుపొందింప చేయడంని సమావేశం అభిప్రాయపడింది.

బిల్లును ఉపసంహరించు కొనేవరకు కేంద్రంపై పత్రికాసేవాలని రాష్ట్రప్రభుత్వాన్ని సమావేశంకోరింది.

రాష్ట్రరాజధానిలో "గ్రామీణ భవనం ఏర్పాటుచేయాలని సమావేశం కోరింది.

కార్మికులకు గృహవసతి కల్పించమన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ రామారావు చేసిన ప్రకటనపట్ల సమావేశం హర్షం వ్యక్తంచేస్తూ, "కార్మిక గృహ నిర్మాణ మండలి" ని ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలనికోరింది.

జనసమీకరణ పట్టణ పరిధిలోనికివచ్చే కార్మికులకు "నివేదిత భరణ నూనిక" వర్తింపచేస్తానని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపట్ల సంతోషం వ్యక్తంచేస్తూ, ప్రభుత్వం వెంటనే అమలులోనికి తేవాలని విజ్ఞప్తి చేసింది.

పారిశ్రామిక సంబంధాల సమానత్వ సాధనకు అన్ని పరిశ్రమల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

భాయిలాపడిన పరిశ్రమలను ఆయా సంస్థల కార్మికులకు అప్పగించి, వాటి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్ర అధ్యక్షుడుగా రాఘవరాజు

తెలుగునాడు కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడుగా శ్రీ ఎస్. రాఘవరాజు (విజయవాడ) ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. గోపాల్ (చిత్తూరు) కార్యదర్శిగా శ్రీ ఆర్. రామమోహనరావు(హైదరాబాదు) జాయింట్ సెక్రటరీలుగా శ్రీ జి. లక్ష్మీనారాయణ (రంగారెడ్డి) శ్రీ కె. భాస్కరరావు(విజయనగరం), కోశాధికారిగా శ్రీ ఇ. నరసింహులు (కర్నూలు) కార్యవర్గ సభ్యులుగా సర్వ శ్రీ జి. లక్ష్మీజీ రావు, పి. మత్యాలరావు, అమీర్ ఖాన్, విజయలక్ష్మి దాస్, ఎం. రాజారామ్ ఎన్నికయ్యారు.

మరో కార్యవర్గ సభ్యుడు ఎన్నిక కావలసివుంది.

ముగ్గురు కార్యవర్గ సభ్యులను అధ్యక్షుడు నామినేట్ చేస్తారు. అలాగే సర్వ సభ్య మండలికి అధనపరిని కో-ఆప్ట్‌చేసే అధికారం పార్టీ అధ్యక్షుడికి వుంది.

ఎర్ర్ల పందేలు

మహానాడు ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రామారావు కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ ఓబుల్‌రెడ్డి జరపు బందరపందాలు ప్రారంభించనాడు. ప్రారంభానికి ముఖ్యమంత్రి కైతుదిద్ద వలె తలకు గుడ్డచుట్టి, ఒకచేతిలో చర్నాకోలా పేరొకచేతిలో యర్ర పగ్గాలు పట్టుకొని, యర్రలను అదిరించుచు, పందాలను ప్రారంభించారు.

కడపజిల్లా అధ్యక్షుడు శ్రీ చంద్రబాబునాయుడు, చక్కాల పట్టుపందాలను ప్రారంభించినాడు. మొత్తం ఈ పందాలలో 80 జతలు పాల్గొన్నట్లు నిర్వాహకుడు శ్రీ వి. సాంబశివరావు తెలియజేసారు.

అదిలోనే హంసపాదు

చక్కాల పట్టు పందాలు ప్రారంభించిన 9 నెలల్లోనే బండి పోలు విరిగి పందాలు అర్ధాంతరంగా ముగిసినవి. యర్ర పందాలను ఈ రోజుకు వాయిదా వేసినట్లు నిర్వాహకులు ప్రకటించినారు. గుంటూరు జిల్లా జట ఈ ప్రారంభ పందాలలో పాల్గొన్నవి.

కబాడీ

శ్రీం కబడీ పోటీలను క్రీడల మంత్రి శ్రీ కె.ఆర్. పున్నయ్య ప్రారంభించినారు. ప్రారంభ పోటీలు పశ్చిమ గోదావరికి చెందిన నీరారామరాజు జట్టు విజయవాడకు చెందిన దేవినేని మెమోరియల్ జట్టుపై రెండు పాయింట్ల తేడాతో నెగ్గినవి. (నవా)

అంధత్వ నివారణకై ప్రత్యేక కృషి

నుజ్రాను, మే 23 : హెలెన్ కెల్లర్ ఇంటర్నేషనల్ (హెచ్.కె.ఐ.) అనే అమెరికన్ స్వచ్ఛంద సంస్థ ఇండియాలో అంధత్వ నివారణకై నిధి అస్పత్రుల నిర్వాహకులు అనుసరించదగిన కార్యక్రమం రూపకల్పనలో సహకరించనున్నది. తమిళనాడులోని అరవింద్ కంటి అస్పత్రి (మదురై)లో ఈ దిశగా సాధించిన విజయం ప్రాతిపదికగా హెచ్.కె.ఐ. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

అరవింద్ కంటి అస్పత్రిని డాక్టర్ జి. వెంకటస్వామి స్థాపించాడు.అంధత్వ నివారణ కృషికి అసాధారణ స్థాయిలో తోడ్పడినందుకు గాను ఆయనకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

దొంగలతో రాజీ: పోలీసులుహితవు

హైదరాబాదు, మే 23 : దారిదోపిడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేస్తే దోపిడి చేసిన వారి దగ్గరకే వెళ్ళి కాంప్రమైజ్ కమ్మని పోలీసులు ఫిర్యాదు చేసిన వారికి సంతోషం చేస్తే ఎంత విచిత్రంగా ఉంటుంది, అవిచిత్రాన్ని నిజం చేశాడు. మాదన్నపేట పోలీసులు.

దేవరకొండ సమీపంలోని ఒకచిన్న గ్రామం నుండి భూషణ్ (17) అనే వ్యక్తి మాదన్నపేటలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. ఈనెల 9వ తేదీ సోమవారం దిక్షపతి (14)లో కలిసి బజాజ్ వెళ్ళి రాత్రి తొమ్మిది న్నర ప్రాంతంలో ఇద్దరు ఇంటికి తిరిగి వస్తున్నారు.

మాదన్నపేట మార్కెట్‌వరకు రాగానే మార్కెట్‌గేటు ప్రక్కనే ఉన్న 4, 5 గురు వ్యక్తులు వీరిద్దరిని అటకాయించారు. భయపడినట్టుగా పారిపోవడానికి ప్రయత్నించగా, పట్టుకొని కొడుతూ భూషణ్ చేతికున్న గడియారాన్ని లాగేసుకున్నారు. దీని బరువు సుమారు 600 లపై చిలుకు ఉంటుంది.

ఇంట్లోకూడా చెప్పడానికి భయపడిన వారు ఇరుగుపొరుగు స్నేహితుల ప్రోత్సాహంతో బుధవారంనాడు మాదన్నపేట పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును పోలీసులు ఖాతరు చేయలేదు, పైగా ఈ దోపిడికి పాల్పడినవాడు పైదాదాపు ప్రాంతంలోని ఒక హోటల్ యజమాని అనుచరుడట. తనుకే కాబోలు ఫిర్యాదు చేసిన వారితో పలనాహోటల్ వెళ్ళి కాంప్రమైజ్ కమ్మని కబురుపంపాడట స్టేషన్ ఇన్‌స్పెక్టర్.

హోటల్ వెళ్ళడానికి వాడు భయపడుతున్నాడు, అయినా మేము ఫిర్యాదు చేసింది. పోలీసు స్టేషనులో కాని హోటల్‌లో కాదుకదా అని వారిద్దరు ప్రశ్నిస్తున్నారు.

స్థానికుల సంచలనం

మాదన్నపేట మార్కెట్ ప్రక్కనే గం పాన్ షాపు దగ్గర ఉండే యువకులు గతంలో తూడా రెండు మూడు సార్లు దారిదోపిడికు ప్రయత్నించగా తాము తప్పించుకోగలిగామని స్థానిక నివాసులు పలువురు అన్నారు.

మాదన్నపేట పోలీసుస్టేషన్‌కు మంచి పోలీసు అధికారి రావడంలేదని గతంలో ఒకఫారి ఎస్సైలు,తరువాత ఎస్. ఐ సస్పెండ్ కావడం జరిగిందని స్థానికులు తెలిపారు. (కం)

అంటరానితనం పాటించిన నేరానికి ఇద్దరి అరెస్ట్

ఆలూడు, మే 23 : కర్నూలు జిల్లాలో మండం కేంద్రమైన హొళగుందకు చెందిన ఇద్దరు వ్యక్తులను అంటరానితనం పాటించిన నేరానికి అరెస్టుచేసి జిల్లా సెషన్స్ కోర్టులో హాజరుపరచామని హొళగుంద ఎస్.ఐ. శ్రీ ఆంజనేయులు తెలిపాడు. హరిజనులకు క్షవరంచేయడానికిపిర్యాదు నిరాకరించినందున అరెస్టుచేశామని తెలిపాడు.

నెరవికి గ్రామానికి చెందిన మాజీ మున్సిఫ్ శ్రీముదేగాడ్.1982-83లో లాండ్ రెవెన్యూకు చెందిన సొమ్మును దుర్వినియోగం చేసినందుకు అరెస్టు చేశామని ఎస్.ఐ. తెలిపాడు. కైదులు నుండి వసూలుచేసిన రు. 923లాండ్ రెవెన్యూ సొమ్మును ఆయన దుర్వినియోగంచేశారనిఎం.ఆర్.వో శ్రీఅప్పారావు తెలిపాడు. (ఇ)

లూధియానా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలి ముగ్గురి మృతి

లూధియానా, మే 23 : లూధియానా రైల్వేస్టేషన్‌లో బాంబు పేలటంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు; 20మందిగాయపడ్డారు.

రెండవ తరగతి ప్రయాణీకులు వేచి ఉండే గదిలో ఒక బ్లాక్‌బాంబు పేలింది. యీ బాంబు పేలటంతో 6 అడుగుల రైల్వే స్థంభంకూడా గాయపడ్డాడు.

ఈ ప్రేలుడు కారణంగా రెండవ తరగతి బుకింగ్ కార్యాలయం చెలువం అంతా ధ్వంసమై పొగ క్రమ్ముకొంది. డి.సి.పి. శ్రీ ద్రాల్, ఎస్.పి. శ్రీ పాండే, యితర సీనియర్ పోలీసు అధికారులు, ఉత్తర రైల్వే అధికారులు హుటాహుటిన యీ స్థలానికి వెళ్ళారు. ఈ ప్రాంతంలోకి ఎవరూ రాకుండా దిగ్బంధంచేశారు.

గాయపడి అస్పత్రిలో చేరిన 17 మందిలో అదుగురికి ప్రథమ చికిత్స చేసి పంపివేశారు. ప్రమాద స్థితిలో వున్న యిద్దరిలో ఒకరు బాంబుపున్న బల్లపై కూచున్న ప్రయాణికుడు.

బస్సు దగ్ధం

ఖమ్మంజిల్లాలో పెద్దపోడు రవాణా సంస్థ బస్సును తీవ్రవాదులు దగ్ధం చేశారు. బస్సులోని ప్రయాణికులను దిలవంతంగా దింపివేసి పీట బస్సుకు నిప్పుపెట్టారు.

నాటకరంగంపై సినిమాల ప్రభావం

కడప, మే 23 : ప్రేక్షకులపై సినిమాల ప్రభావం చాల ఎక్కువగా వుంటున్నదని తమ్మాలంగా నాటకరంగంపై ప్రజలలో ఆసక్తి సన్నగిల్లిపోతోందని, కలుషితమైన నేటి సమాజాన్ని సినిమా, నాటకరంగాల సహాయంతో శుభ్రపరచటం చేయాల్సిన అవసరం ఎంతో ఏర్పడిందని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ పి. శివారెడ్డి ప్రొద్దుటూరు పట్టణంలో జరిగిన కార్డర్ అట్స్ ఫ్రంట్స్ అనే సాంస్కృతిక సంస్థ 13వ వార్షికోత్సవం జరుపుకొంటున్నసందర్భంగా ఆ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహిస్తూ పైవిధంగా అన్నాడు. కార్డర్ సంస్థ తరపున ప్రముఖ వీణ నటుడు శ్రీ సూతన్ ప్రసాద్‌ను మంత్రి సన్మానించాడు.

చలనచిత్ర జయాపజయాలు ప్రముఖంగా మహిళలపైనే ఆధారపడివున్నాయని, రాజకీయ రంగాల్లో పంపవించే మార్పుల్లోకూడ స్త్రీలదే ప్రముఖపాత్ర అని ప్రముఖవీణనటుడు శ్రీ సూతన్ ప్రసాద్ పేర్కొన్నాడు. ప్రొద్దుటూరుపట్టణంలోఅన్నిహంగులతో రంగస్థలాన్ని నిర్మించేందుకు శ్రీ సూతన్ ప్రసాద్ అయిదువేల రూపాయల విరాళాన్ని ప్రకటించాడు.

ప్రొద్దుటూరు శాసనసభ్యుడు శ్రీ ఎస్. వరదరాజులరెడ్డి, రంగస్థల నటుడు శ్రీ ఆర్. శివరామశాస్త్రి తదితరులు ప్రసంగించారు.

తల్లి, తోబుట్టువులను హతమార్చిన ఘనుడు

రాజమండ్రి, మే 23 : దురలవాట్లకు లోనై డబ్బుకోసం కన్న తల్లిని, ఇద్దరు అక్కలను, అనారోగ్యంతో ఉన్న తమ్ముడ్ని హతమార్చి కడకు కన్న తండ్రిని కూడా దువబోయి పోలీసులకు పట్టుబడ్డ దురంతం తెలియవచ్చింది.

"టైమ్స్ ఆఫ్ ఇండియా" విలేఖరి శ్రీ వడ్డి వెంకట సేషాద్రిరావు రెండవ కుమారుడు కృష్ణ జవహర్ దురలవాట్లకు దాసుడై, రాంగింపబడిన పోలీసుకానిస్టేబుల్ చిన్నకోట సుధామోహన్, భూత వైద్యుడు వాసారపు స్వామి రెడ్డి అనే కవప్రసాద్‌లతో కలసి నాయనహత్యలు చేసినట్లు పోలీసుల ద్వారా తెలిసింది, వారు ముగ్గురు స్నేహితులు.

శ్రీ సేషాద్రిరావు ఇన్నీసుపేటలోని సొంత ఇంటిని రు. 2.35 లక్షలకు 1986లో అమ్మి కరూర్‌నగర్‌లో రు 95 వేలకు ఒక ఇల్లును కొన్నాడు. వివాహం కావలసిన ఇద్దరు కుమార్తెలపేర 2లో రు 15వేలు ఇద్దరు కొడుకుల పేర 2లో రు 10 వేలు బ్యాంకులో వేశాడు.

అనారోగ్యంతో నున్న సోదరుడు వెంకటలక్ష్మి వరిశాంహారావు (32) కు వైద్యం చేయిస్తానని చెప్పి సోదరి రాజ్యలక్ష్మి (42) రోడు తీసుకువెళ్ళి నిడదవోలు కాలవలో గొంటి హతమార్చారు.

తల్లి శేషగిరమ్మ, మరో సోదరి పద్మావతి (40)లను పూజ నిమిత్తం రవణేశ్వరం దగ్గర గోదావరి ఒడ్డుకు తీసుకువెళ్ళి పూజ ప్రారంభించారు. పూజ జరుగుతుండగా తల్లీకూతుళ్ళను నదిలో నెట్టి వేశారు.

కుటుంబవర్గం గురించి శ్రీ సేషాద్రిరావు అడిగినప్పుడల్లా అబ్బాయి కి వెళ్ళాడు త్వరలోనే వచ్చేస్తారని కృష్ణ జవహర్ చెప్పేవాడట, చివరకి వాళ్ళని చూడాలని పట్టుబట్టిన తండ్రిని సోమవారంగ్రామం వద్ద దంచడానికి ప్రయత్నించిన సమయంలో నిందితులను స్థానికులు పట్టుకున్నారు.

జగ్గంపేట పోలీసుస్టేషన్‌లో శ్రీ రావు ఫిర్యాదుచేయగా జవహర్, మోహన్, ప్రసాద్‌లను అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

నలుగుర్ని హతమార్చిన తర్వాత బ్యాంకులో రు. 45 వేలు జమా చేసి రు. 10వేలు చొప్పున ముగ్గురు తీసుకొని రు, 15 వేలతో మోటారు సైకిల్ కొని ఉపయోగించుకుంటున్నారు. కేసును ఎస్.పి. డా.డి.టి.నాయక్ పర్యవేక్షణలో పెద్దాపురం ఎస్. పి. శ్రీ గోపాలరావు జగ్గంపేట ఎస్. ఐ. శ్రీ సీతారాములు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

మహానాడు ఓ సర్కస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 23 : ఇక్కడ తెలుగుదేశం జరుపుతున్న మహానాడు ఒక సర్కస్‌గా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వాసిన సూర్యప్రకాశరావు వ్యాఖ్యానించాడు.

ప్రజలలో పట్టునదలిపోయిన దృష్ట్యా పార్టీని విడిచిపోతున్నవారికి ఆశలు కల్పించేందుకు జరుగుతున్న ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.

తెలుగుదేశం పాలనలో అన్నంపెట్టే రైతన్నలు ఆత్మహత్యలు చేసుకొన్నారని, అర్థికంగా రాష్ట్రం వందలకోట్లు దివాళా తీసిందని. అక్షరమంటి విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నారని, ఆకలి చావులు అధికం అయ్యాయని, ఆడపడుచుల మానభంగాలు, వరకట్నం వేధింపులు అధికం అయ్యాయని, విద్యుత్‌కోత దృష్ట్యా ఎన్నో పరిశ్రమలు మూతబడ్డాయని, శ్రీ రామారావు కుటుంబసభ్యులు మాత్రం ఆరేళ్ళలో అస్తులు బాగా పెంచుకొన్నారని మహానాడులో వీటన్నింటికీ సంజాయిషీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు.

ప్రాంతీయపార్టీలే దేశానికి శరణ్యమని శ్రీ రామారావు చేస్తున్న ప్రకటనలకు విజయవాడ తరలివస్తున్న జాతీయ ప్రతిపక్షనాయకులు సమాధానం చెప్పాల్సి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

మహానాడు ఎందుకో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఆత్మవిమర్శ చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి శ్రీ ఎం. వటరాజ్, యువజన నాయకుడు శ్రీ వి. దంటిదాబు ఒక ప్రకటనలో కోరారు.

ఆరేళ్ళ పాలనలో రాష్ట్రప్రయోజనాలకు శ్రీ రామారావు సంజాయిషీ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

రామాపురం హాల్ — కుమార్, వెంకటాద్రి, రామ్, రామచంద్ర
పట్టాంలో చదరంగం — వెంకటేశ్, మీరాడిల్స్, షా టియేటర్, మేనక
కిషోర్, సురేష్, రాజధాని, నవరంగ్, ద్వారకామాయి, గీత (రామచంద్రాపురం)
మల్లణ — దేవి 70, కోదండ, అంజలి, కోణార్క్, అమరావతి, శ్రీరమణ
ఉద్యోగం — టాయిస్, మీరా, శ్రీదేవి, సత్యం, సంపూర్ణ, జ్యోతి (రామచంద్రాపురం)
తిరగబడ్డ రెలుగుబిడ్డ — తారకరామ, రాజేశ్వర్, రాజ్యలక్ష్మి
శ్రీపతి ఒక బహుపతి — కమల్
ప్రేమకిరీటం — సంధ్య 35.
అంతస్తులు — దీపక్, రాధిక
స్టేషన్‌మాస్టర్ — రాఘవేంద్ర
ఆపద్బాంధవుడు — సుదర్శన్ 35
చిరదాబు — శాంతి
ప్రేమలోకం — శ్రీనివాస
వివాహభోజనంబు — సంధ్య 70
అలినందన — సప్తగిరి, కృష్ణ చిత్రమందిర్.
యముడికిమొగుడు — సుదర్శన్70 మనోహర్, ఆరాధన
అహనాపెళ్ళంట — కాదు
దొరకనిదొంగ — బాలాజి

హిందీ

మెహబూబా కే దుష్మన్ — సంతోష్, ప్రశాంత్, విమల్,సూరజ్, మిలన్
రామ, శామ్, రాడాడిల్స్
కజ్జ — రామకృష్ణ 70. మంజు, మహ
అక్కే అంగారే — నటరాజ్, గోపాల్, లత, తిరుమల
పెర్ని — జమ్మూద్, సర్జన్ సంగీతా సిల్కర్/ప్యాలెస్ (రామచంద్రాపురం)
జల్ జలా — వెంకటరమణ అల్కా, అజంతా
కయామత్ సే కయామత్ తక్ — సప్న,
చరణోంకిసాగంధ్ — రాయల్,
స్వార్‌కాపుండిర్ — రామకృష్ణ35
ఉపర్ వైడ్ — అశోక్
కర్మ — అనంద్
పాప్‌కి దునియా — మహేశ్వరి
బిల్‌నే సిర్ యాద్‌కియా — పాలెస్
అగేకిసోచ్ — పద్మావతి,
డాన్స్ డాన్స్ — జయా,మహేష్,
జీతేహైషాదీనే — పరమేశ్వరి,
మెహర్‌షా — వల్లభిడిల్క్స్
మర్డర్ — ప్రభాత్
చీక్ — వైట్‌హౌస్

ఇంగ్లీషు

బ్లాక్‌మెయిల్ — సంగీత 70, సూర్య70
హస్బెండ్ — వైట్‌హైస్, లాండ్
హౌసఫుల్ — పాలిమార్

దిడీప్ — స్టైర్లింగ్
కేట్ పీపుల్ — సూర్య35
బ్రేక్ డాన్స్ — కుమార్ 70
విన్ గర్ల్ — డ్రీంలాండ్

ఉదయం ఆటలు

తెలుగు

పలేదొంగలు — మీరా
యముడికిమొగుడు — సత్యం
తిరగబడ్డరెలుగుబిడ్డ — కడీకుమ్
రామాపురంపాలాల్ — వెంకటేశ
అంతిమతీర్పు — మంజు
స్టేషన్‌మాస్టర్ — సురేష్
దొంగేదొంగ — విమల్
ప్రేమకిరీటం — అంజలి
చిన్నోడుపెద్దోడు — దేవి70
చట్టంతో చదరంగం - సంధ్య 70, మనోహర్, కుమార్ 70. (10-30, 1-30)
మల్లణ - తారకరామ
ప్రేమలోకం — సప్తగిరి, అమరావతి
చినదాబు — సంధ్య 35
చట్టాలు మారాలి — సుదర్శన్ 35
అందరిపోరాటం — మహేశ్వరి
వివాహభోజనంబు - శాంతి, అజంతా
అలినందన — షాలిమార్, ప్రశాంత్
కలెక్టర్ విజయ - శ్రీనివాస, రాజేశ్వర్, మీరా డిల్క్స్
కాంచనసీత - దీపక్
ఏజంట్‌గోపి — గోపాల్
సింహాసనం — వెంకటాద్రి
అహుతి — తిరుమల

హిందీ

వీరానా — సంతోష్
చరణోంకిసాగంధ్ — నటరాజ్
అపినాష్ — అనంత్
జీయామత్ సేరయామత్ తక్ - మిలన్
పహాడ్‌షా — రామకృష్ణ70
హవాలాత్ — గోదావ
నికాహ్ — రాడాడిల్స్
కర్జ్ — రామ్
అక్కేఅంగారే — పరమేశ్వర్
వాపిస్ — రాయల్
డాన్స్ డాన్స్ — వెంకటరమణ
భాందాన్ — జమ్మూద్
షీషా — పద్మావతి,
సగీనా — రామకృష్ణ35
దరియాదిల్ — సప్న
మేరేహుజూర్ — శ్రీరమణ

ఇంగ్లీషు

టెర్మినల్ ఎక్స్‌పోజర్ - వైట్‌హైస్
బ్రేక్‌డాన్స్ - సంగీత 70. (1-45)
ఎండ్‌లెస్ లవ్ — స్టైర్లింగ్ (1-45)

మలయాళం

అనియర — స్టైర్లింగ్ (11-45)

శ్యామ్ మింట్స్



అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారి
Amrutanjan Limited

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092 68037